ఆశించి జీవించే వ్యక్తిలో
నటన ఉంటుంది
ఆశించకుండ జీవించే
వ్యక్తిలో ఆత్మీయత ఉంటుంది.
ఇది జీవిత సత్యం

నిజాల నిగ్గు తేల్చే
# చర్చ
తెలుగు దిన పత్రిక

**విలేకరులు కావలెను**

ప్రజా సమస్యలపై స్పందించే తత్వం మీకుందా..? సమాజంలో జరుగుతున్న అన్యాయాలకు, అక్రమాలకు అక్షర రూపమిచ్చి బాధితులకు అండగా నిలబడే ధైర్యం మీకుందా..? మీకోసమే చర్చ ఎదురుచూస్తోంది. కలం బలంతో ముందుకు సాగుదాం. తెలంగాణ వ్యాప్తంగా చర్చ దినపత్రికలో రాష్ట్రం, జిల్లాలు, నియోజకవర్గ, మండలాల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఉత్సాహవంతులైన యువతి, యువకులు కావలెను, కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 99666 41155

తెలంగాణ , సంపుటి : 28 సంచిక : 76 గురువారం, డిసెంబర్ 11, 2025 , పేజీలు - 12 వెల : 2/-



## 'మీ డబ్బు.. మీ హక్కు'

### అన్‌క్లెయిమ్డ్ మనీ సొంతం చేసుకోండి

### ప్రధాని మోడీ మరోమారు పిలుపు

**న్యూఢిల్లీ, 10 :** అన్ క్లెయిమ్డ్ ఆస్తు విషయంలో ఆర్‌బిఐ ఇటీవలే మార్గదర్శకాలను జారీ చేసింది. దీంతో ప్రజల్లో కొంత చైతన్యం వచ్చింది. ఇప్పుడు ప్రధాని మోడీ కూడా తనవంతుగా ప్రచారం మొదలు పెట్టారు. ఇది ప్రజలకు మేలు చేస్తుందన్న భావనలో ఆయన ప్రకటన చేశారు. క్లెయిమ్ చేయని ఆస్తుల గురించి ప్రధాని నరేంద్ర మోదీ బుధవారం 'లింక్డిన్' ఖాతాలో ఓ పోస్టు పెట్టారు. మరిచిపోయిన, క్లెయిమ్ చేయని నగదును దక్కించుకునేందుకు ఇది మంచి అవకాశమని పేర్కొన్నారు అందుకోసం 'మీ డబ్బు.. మీ హక్కు' మూమెంట్‌లో మిగతా2లో...

## ఉస్మానియా వర్సిటీకి
# మహర్దశ

- వెయ్యికోట్లు విడుదలకు సిఎం రేవంత్ అంగీకారం
- వెంటనే విడుదలకు విద్యాశాఖ ఉత్తర్వులు
- అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధికి కంకణం
- తెలంగాణ ఉద్యమంలో ఉస్మానియాదే కీలకం
- ధైర్యంతో కాదు...గుండెనిండా ప్రేమతో ఇక్కడికి వచ్చా...
- ఉస్మానియా సభలో సిఎం రేవంత్ భావోద్వేగ ప్రసంగం



**హైదరాబాద్,డిసెంబర్ 10 :** ఉస్మానియా విశ్వవిద్యాలయాన్ని అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్దాలనే సంకల్పంతో వచ్చానని సిఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. తెలంగాణ తొలి,మలి దశ ఉద్యమాలకు ఉస్మానియానే కేంద్రమని అన్నారు. ఎన్నో ఉద్యమాలకు ఇది వేదికగా నిలిచిందన్నారు. ఆధిపత్యానికి వ్యతిరేకంగా తెలంగాణలో అనేక పోరాటాలు వచ్చాయి. నిజాం, రజాకార్ల అరాచకాలకు వ్యతిరేకంగా సాయుధ పోరాటం జరిగింది. సామాన్యులైన చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య.. దొరలపై పోరాడారు. ఉమ్మడి రాష్ట్రంలో న్యాయం జరగలేదని మిగతా2లో...



## కేంద్ర సమచార , కేంద్ర విజిలెన్స్ కమిషన్ నియామకం

### ప్రభుత్వ ప్రతిపాదనలను విభేదించిన రాహుల్

**న్యూఢిల్లీ,10 :** కేంద్ర సమచార కమిషన్, కేంద్ర విజిలెన్స్ కమిషన్ వంటి పారదర్శక సంస్థలకు కీలక నియామకాలు ఖరారు చేయడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సారథ్యంలోని ప్యానల్ బుధవారంనాడు నిర్వహి ంచిన ఉన్నత స్థాయి సమావేశం ముగిసింది. ప్రధాన మంత్రి మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షాతో పాటు లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ కూడా పాల్గొన్నారు. సుమారు 88 నిమిషాల పాటు సమావేశం జరిగింది. రాహుల్ గాంధీ పీఎంఓ కార్యాలయానికి ఒంటిగంట సమయానికి చేరుకున్నా రు. 1.07 నిమిషాలకు సమావేశం మిగతా2లో...

## అమెరికాలో బిజీగా
# లోకేశ్ పర్యటన

### గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్
### అడోబ్ సీఈవో శంతను నారాయణన్‌లతో భేటీ



**శాన్ ఫ్రాన్సిస్కో,డిసెంబర్ 10 :** రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో అమెరికాలో పర్యటిస్తున్న ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ టెక్ దిగ్గజ సంస్థల సీఈవోలతో సమావేశమయ్యారు. శాన్ ఫ్రాన్సిస్కోలో గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్, అడోబ్ సీఈవో శంతను నారాయణన్‌లతో ఆయన వేర్వేరుగా భేటీ అయ్యారు. రాష్ట్రంలో పెట్టుబడుల అవకాశాలపై చర్చించారు. మిగతా2లో...


## గ్లోబల్ సమ్మిట్‌తో ఊహించని విధంగా
# పెట్టుబడులు

- పేరెన్నిక గన్న కంపెనీలతో పలు ఒప్పందాలు
- ముందస్తు కార్యక్రమాలతోనే రాహుల్, ఖర్గేలు రాలేదు
- త్వరలోనే పార్టీ పదవుల భర్తీని పూర్తి చేస్తాం
- మీడియా సమావేశంలో పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్



**హైదరాబాద్, 10 :** గ్లోబల్ సమ్మిట్‌తో ఊహించని స్థాయిలో తెలంగాణ కు పెట్టుబడులు వచ్చాయని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ చెప్పుకొచ్చారు. పేరుగాంచిన కంపెనీలతోనే తమ ప్రభుత్వానికి ఒప్పందాలు జరిగాయని వివరించారు. ముందు కొన్ని కార్యక్రమాలు ఫిక్స్ కావడంతో ఏఐసీసీ అగ్రనేతలు మల్లికార్జున ఖర్గే ,రాహుల్ గాంధీ తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు రాలేకపోయారని తెలిపారు. బుధవారం గాంధీభవన్‌లో మీడియాతో మహేశ్ కుమార్ గౌడ్ చిట్‌చాట్ చేశారు.తమ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలపై శ్వేతపత్రం విడుదల చేసే దమ్ము తమకు మాత్రమే మిగతా2లో...



- ఎన్నికల నిర్వహణకు సర్వసిద్ధం
- తొలి విడతలో మొత్తం 189 మండలాలు
- 4,236 గ్రామపంచాయతీలు, 37,440 వార్డులు
- రాష్ట్రవ్యాప్తంగా 37,562 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు
- తొలి విడతలో ఓటేయనున్న 56,19,430 మంది ఓటర్లు
- గ్రామాల్లో భారీగా బందోబస్తు ఏర్పాటు
- ఉదయం 7 నుంచి 1 గంటవరకు పోలింగ్
- మధ్యాహ్నమే ఓట్ల లెక్కింపు...ఫలితం ప్రకటన
- వివరాలు వెల్లడించిన రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని

## నేడే తొలివిడత
# పంచాయితీ పోరు

**హైదరాబాద్,డిసెంబర్ 10** తెలంగాణ రాష్ట్రంలో తొలి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలకు రంగం సిద్ధం అయ్యింది. ఇప్పటికే జోరుగా ప్రచారం నిర్వహించిన అభ్యర్థులు నేటి ఎన్నికల్లో తమ అదృష్టాన్ని పరీక్షించుకోబో తున్నారు. గతంలో ఎప్పుడూ లేనంతగా పంచాయితీ ఎన్నికల్లో పోటీ పెరిగింది. తెలంగాణలో తొలి దశ గ్రామ పంచా యతీ ఎన్నికల పోలింగ్ గురువారం జరగను న్నాయి. హైదరాబాద్‌లో మిగతా2లో...

## తొలివిడత పంచాయితీకి భారీ బందోబస్తు

### - రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి వెల్లడి





## అగ్రస్థాయి స్టార్టప్స్‌లో
# గూగుల్ ఒకటి

- గూగుల్‌ది.. నేడు ప్రపంచస్థాయిలో అగ్రస్థానం
- సమిష్టి కృషికి ఇదో పెద్ద నిదర్శనం
- స్టార్టప్‌లను ప్రోత్సహించేందుకు వేల కోట్లు
- గూగుల్ ఫర్ స్టార్టప్ కేంద్రాన్ని ప్రారంభించిన సిఎం రేవంత్



**హైదరాబాద్,డిసెంబర్ 10 :** హైదరాబాద్: తెలంగాణలో స్టార్టప్ కంపెనీను ప్రోత్సహించడానికి ప్రభుత్వం వెయ్యి కోట్ల రూ పాయలతో స్టార్టప్ ఫండ్‌ను ఏర్పాటు చేస్తున్నట్టు ముఖ్యమంత్రి ఎ. రే వంత్ రెడ్డి ప్రకటించారు. ఈ నిధుల ను సద్వినియోగం చేసుకుని స్టార్టప్ కంపెనీలను ప్రారంభించడమే కా కుండా కనీసం 1బిలియన్ డాలర్ల కంపెనీలుగా ఎదగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. హైదరాబాద్ టీ-హబ్‌లో ఏర్పాటు చేసిన గూగుల్ ఫర్ స్టార్ట ప్స్ హబ్‌ను ము ఖ్యమంత్రి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో కలిసి ప్రారంభించారు. మిగతా2లో...



## ఫోన్ ట్యాపింగ్ కేసు నేటికి
# వాయిదా

**న్యూఢిల్లీ,డిసెంబర్ 10 :** తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణ సుప్రీంకోర్టులో గురువారానికి వాయిదా పడింది. ఈ సందర్భంగా, కేసు దర్యాప్తునకు సంబంధించి కీలక పరిణామం చోటు చేసుకుంది. తెలంగాణ ప్రభుత్వం తరఫు న్యాయవాది ధర్మాసనానికి ఒక ముఖ్య విషయాన్ని తెలియజేశారు. ఈ కేసులో నిందితుడిగా ఉన్న ప్రభాకర్ రావు దర్యాప్తు సంస్థతో ఏమాత్రం సహకరించడం లేదని, దర్యాప్తు సంస్థతో ఆయన ఆటలాడుతున్నారని ఆరోపించారు. అంతేకాకుండా, మిగతా2లో...

## గ్లోబల్ సమ్మిట్ పేరుతో
# రియల్ దోపిడీ ప్లాన్

### - రైజింగ్ సమ్మిట్ అట్టర్ ఫ్లాప్ అయ్యిందన్న హరీష్



# 'మీ డబ్బు.. మీ హక్కు'

(మొదటి పేజీ తరువాయి)

పాల్గొనాలని సూచించారు. భారతీయ బ్యాంకుల్లో రూ.78 వేల కోట్లు, ఇన్సూరెన్స్ కంపెనీల్లో రూ.14 వేల కోట్లు, మ్యూచువల్ ఫండ్ కంపెనీల్లో రూ.3వేల కోట్లు, డివిడెండ్లు రూ.9వేల కోట్లు క్లెయిమ్ చేయకుండా ఉన్నాయని చెప్పారు. ఇటువంటి ఆస్తుల గురించి తెలుసుకునేందుకు సంబంధిత వెబ్‌సైట్లను ఆయన పంచుకున్నారు. ప్రతి పౌరుడు తనకు చెందిన సొమ్మును తిరిగి పొందేందుకే ఈ మూమెంట్‌ను ప్రారంభించినట్లు చెప్పారు. మర్చిపోయిన ఆస్తులను కొత్త అవకాశంగా మార్చుకోండి. ఈ మూమెంట్‌లో భాగం కండి. ఈ ఆస్తుల వివరాలు ప్రజలను ఆశ్చర్యపరుస్తున్నాయి. ఏదిఏమైనప్పటికీ.. ఇవన్నీ ఎన్నో కుటుంబాలు కష్టపడి కూడబెట్టిన పొదుపు, పెట్టుబడులను సూచిస్తున్నాయని ప్రధాని తన పోస్టులో రాసుకొచ్చారు. ఇప్పటికే రూ.2వేల కోట్ల విలువైన ఆర్థిక ఆస్తులను ఈ ఏడాది అక్టోబరు, నవంబరుల్లో అర్హులైన హక్కుదార్లకు అందించామని చెప్పారు. అనేక కారణాల వల్ల క్లెయిమ్ చేసుకోకుండా ఉన్న బ్యాంకు డిపాజిట్లు, బీమా, డివిడెండ్లు, షేర్లు, మ్యూచువల్ ఫండ్లు, పింఛన్ లాంటి ఆర్థిక ఆస్తులను సంబంధిత హక్కుదారులకు, చట్టబద్ధ వారసులకు అందించాలన్న లక్ష్యంతో 'యువర్ మనీ, యువర్ రైట్' కార్యక్రమాన్ని అక్టోబరు 4న దేశవ్యాప్తంగా ప్రభుత్వం ప్రారంభించింది. ఇందులోభాగంగా ప్రజాప్రతినిధులు, జిల్లా పాలనా అధికారులు, ఆర్థిక సేవల అధికారులతో అక్టోబరు నుంచి డిసెంబరు 5 వరకు 477 జిల్లాల్లో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటుచేసి.. ప్రజలకు అవగాహన కల్పించినట్లు రాజ్యసభలో కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరీ ఇప్పటికే వెల్లడించారు. ఆర్థిక సంస్థల్లో ఉండిపోయిన తమ ఆర్థిక ఆస్తులను పొందేందుకు అనుసరించాల్సిన విధివిధానాలను తెలిపి, సందేహాలను పరిష్కరించడంతో పాటు పలు అంశాలపై అవగాహన కల్పించే విషయాలను ప్రధాన ప్రాంతీయభాషల్లోనే అందించామని వెల్లడించారు. తక్కువ సమయం నిడివితో వీడియో సందేశాల ద్వారా విస్తృతంగా ప్రచారం కల్పించామని మంత్రి తెలిపారు. ఆర్‌బీఐ, సెబీ, ఐఆర్‌డీఏఐ, పీఎఫ్‌ఆర్‌డీఏ, ఐఈపీఎఫ్‌ఏ లాంటి ఆర్థిక రంగ నియంత్రణ సంస్థలు ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నాయని వివరించారు. ప్రజలు తమ అన్÷-లకెయిమ్డ్ ఆర్థిక ఆస్తులను కనుగొనడంలో ఆర్‌బీఐ 'ఉద్గమ్', ఐఆర్‌డీఏఐ 'బీమా భరోసా', సెబీ 'మిత్రా' సమర్థంగా ఉపయోగపడుతున్నాయని మంత్రి తెలిపారు.

# నేడే తొలివిడత పంచాయితీ పోరు

(మొదటి పేజీ తరువాయి)

ఎస్ఈసీ రాణి కుముదిని విలేకర్లతో మాట్లాడుతూ.. తొలి దశ పల్లె పోరుకు సర్వం సిద్ధం చేసినట్లు తెలిపారు. గురువారం ఉదయం 7.00 గంటల నుంచి ఈ పోలింగ్ ప్రారంభమవుతుందన్నారు. ఈ తొలి దశలో 56,19,430 మంది ఓటర్లు.. తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారని చెప్పారు. ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని వెల్లడించారు. గురువారం జరగనున్న తొలి విడత సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా విస్తృత చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. తొలి విడతలో మొత్తం 189 మండలాలు, 4,236 గ్రామపంచాయతీలు, 37,440 వార్డులు ఎన్నికల పక్రియలో భాగంగా ఉన్నాయి. ఇందుకోసం రాష్ట్రవ్యాప్తంగా 37,562 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయగా, తొలి విడతలో 56,19,430 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించు కోనున్నారు. వీరిలో 27,41,070 మంది పురుషులు, 28,78,159 మంది మహిళలు, 201 మంది ఇతరులు ఉన్నారు. తొలి విడతలో 395, రెండో విడతలో 495 గ్రామాల్లో ఎన్నికలు ఏకగ్రీవమయ్యాయని చెప్పారు. ఇప్పటి వరకు తనిఖీల్లో రూ.8.2 కోట్లు సీజ్ చేశామని వివరించారు. 50వేల మంది సివిల్ పోలీసులు విధుల్లో ఉంటారని, 60 ప్లటూన్స్ బృందాలు బయటి నుంచి వచ్చాయని ఎస్ఈసీ తెలిపారు.ఎన్నికల నిర్వహణ కోసం సుమారు లక్ష మంది ఎన్నికల సిబ్బందిని నియమించామని కమిషనర్ తెలిపారు. ఇందులో 3,591 మంది రిటర్నింగ్ అధికారులు, 93,905 మంది పోలింగ్ సిబ్బంది ఉన్నారు. అలాగే ఎన్నికల పక్రియను పర్యవేక్షించేందుకు 2,489 మైక్రో ఆబ్జర్వర్లను నియమించారు. పారదర్శకత కోసం 3,461 పోలింగ్ స్టేషన్లలో వెబ్‌కాస్టింగ్ నిర్వహించను న్నట్లు తెలిపారు. మొత్తం 45,086 బ్యాలెట్ బాక్సులు వినియోగించనున్నారు. ఓటర్ సౌలభ్యం దృష్ట్యా 99 శాతం ఓటర్ స్లిప్పుల పంపిణీ పూర్తయ్యిందని కమిషనర్ వెల్లడించారు. మిగతా ఓటర్లు 'టీఎస్ ఈ-పోల్ మొబైల్ యాప్' ద్వారా కూడా తమ ఓటర్ స్లిప్‌ను డౌన్‌లోడ్ చేసుకునే అవకాశం ఉందన్నారు. అలాగే ఓటింగ్ కేంద్రం తెలుసుకునేందుకు అదే యాప్ ఉపయోగపడుతుందని తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులో భాగంగా ఇప్పటివరకు 3,214 ఎఫ్ఐఆర్లు నమోదు చేసినట్లు తెలిపారు. అంతేకాకుండా.. 31,428 మందిని బైండోవర్ చేసినట్లు, 902 లైసెన్స్ ఆయుధాల డిపాజిట్, రూ.7.54 కోట్ల విలువైన నగదు, మద్యం, డ్రగ్స్, విలువైన లోహాల స్వాధీనం చేసినట్లు రాణి కుముదిని వెల్లడించారు. నిన్న సాయంత్రం నుంచే మద్యం దుకాణాలు మూసివేశా మని ఆమె తెలిపారు. భద్రతా చర్యలలో భాగంగా 31 జిల్లాల అధికారులకు మేజిస్ట్రేట్ పవర్స్ ఇచ్చామని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీస్, రెవెన్యూ యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తోంద న్నారు. ఎన్నికల ప్రచారం కూడా మంగళవారం సాయంత్రం 5 గంటలతో ముగిసింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని ఓటర్లకు విజ్ఞప్తి చేస్తూ, భయభ్రాం తులు లేకుండా ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియో గించుకోవాలని కోరారు. ప్రజాస్వామ్య బలోపేతంలో ఓటు కీలకమని పేర్కొంటూ, గ్రామాల భవిష్యత్తు నిర్ణయంలో ఓటు శక్తిని గుర్తించాలని ఆమె అన్నారు. అబ్జర్వర్లు, మైక్రో అబ్జర్వర్లతో ఈ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్ వద్ద సీసీ కెమెరా ఏర్పాటు చేశామని పేర్కొన్నారు.

# ఉస్మానియా వర్సిటీకి మహర్దశ

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ ఉద్యమం వచ్చింది. ఉద్యమాన్ని ఉస్మానియా నుంచే విద్యార్థులు ప్రారంభించారు. గతంలో ఈ వేదిక నుంచే స్వరాష్ట్ర ఆకాంక్షను విద్యార్థులు బలంగా వినిపించారు. పోరాడి సాధించిన రాష్ట్రంలో ప్రజల ఆకాంక్షలు నెరవేరాయా.. లేదా.. అని ఇక్కడే తెలుసుకోవాలని అనుకున్నానని అన్నారు. బుధవారం ఉస్మానియా వర్సిటీని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఓయూకు రూ.1000 కోట్ల నిధులను సీఎం విడుదల చేశారు. ఈ నిధులను విద్యార్థులకు అంకితం చేశారు. అలాగే, ఓయూ అభివృద్ధికి రూ.45 లక్షల చెక్కు పూర్వ విద్యార్థులు అందజేశారు. అనంతరం ఆర్ట్స్ కాలేజీ భవనం దగ్గర 'సర్వం సిద్ధం' పేరుతో నిర్వహించిన సభలో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొని ప్రసంగించారు. స్వరాష్ట్ర ఆకాంక్షను బలంగా ఉస్మానియా యూనివర్సిటీ వినిపించిందని తెలిపారు. భవిష్యత్తు ప్రణాళికలపై చర్చించడానికి ఓయూకు వచ్చానని వివరించారు. గతంలో ముఖ్యమంత్రులను అడ్డుకున్న చరిత్ర ఉందని ప్రస్తావించారు. మీరు ఎందుకు ఓయూకు వెళ్లే ధైర్యం చేస్తున్నారని కొంతమంది తనతో అన్నారని గుర్తుచేశారు. మీరిచ్చే సూచనలు, మేధావులు ఇచ్చే సలహాలతో ఓయూను అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్దుతానని స్పష్టం చేశారు. విద్యార్థులకు తమ ప్రభుత్వం అండగా ఉండాలనే ఓ ఆలోచనతో ఇక్కడకు వచ్చానని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. గుంటూరు, పుణె, అమెరికాలో చదువుకున్నాం అని ఉపన్యాసాలు ఇవ్వడం ద్వారా ఏం చెప్పాలని అనుకుంటున్నారు? నాకు భాష సరిగా రాకపోవచ్చు.. కానీ పేదవాడిని అర్థం చేసుకునే భాష వచ్చు. పేదవాడి బిడ్డ చదువుకుంటే ఎలాంటి ప్రయోజనం ఉంటుందో నాకు తెలుసు. పేదలు, నిస్సహాయులకు అండగా ఉండేలా చర్యలు చేపడుతున్నాం. నేను ఫాంహౌస్‌లు కట్టించుకోలేదు.. సాధారణంగానే ఉన్నా. రాష్ట్ర ముఖ్యమంత్రిగా, మీ సోదరుడిగా ఈ ఆర్ట్స్ కాలేజీ ముందు నిలుచున్నా. చరిత్రలో సజీవంగా నిలబడే కార్యక్రమాలు చేయాలని అనుకుంటున్నా. జయజయహే తెలంగాణ గీతం, తెలంగాణ తల్లిని ఆవిష్కరించుకున్నాం. వర్గీకరణ ద్వారా దళితుల సమస్యను శాశ్వతంగా పరిష్కరించాం. జనగణనలో కులగణన చేపట్టి వందేళ్ల సమస్యను పరిష్కరించాం. ప్రభుత్వం దగ్గర పంచేందుకు డబ్బు లేదు. దళితులకు మూడెకరాల భూమి ఇస్తామన్నారు.. గత పదేళ్లలో ఎవరికైనా ఇచ్చారా? భూములు ఉన్న ఆసాములు కూడా వెనుకబాటుతనంతో బాధపడు తున్నారు. దాన్ని నిర్మూలించాలంటే ప్రతి గ్రామంలో విద్యావకాశాలు పెంచాలి. నాణ్యమైన విద్య, స్కిల్స్‌ను అందించేందుకు కృషి చేస్తున్నాం. విద్య ఒక్కటే మన ఆత్మగౌరవాన్ని పెంచుతుందన్నారు. విద్యాలయాల్లో కుల వివక్ష ఉండకూడదనే యంగ్ ఇండియా స్కూల్స్‌లో అందరూ కలిసి చదువుకునేలా చర్యలు చేపట్టాం. డబ్బు ఉన్నవాళ్లు ఎక్కడికి వెళ్లి అయినా చదువుకోగలరు. పేదింటి విద్యార్థులకు ఉస్మానియా యూనివర్సిటీ నాణ్యమైన విద్యను అందించాలి. మంజూరు చేసిన రూ.1000 కోట్లు డబ్బుగా కాదు.. భవిష్యత్తు తరాలకు పెట్టుబడిగా చూస్తున్నాం. ఉత్తుత్తి మాటలు చెప్పను.. మన చేనుకి చీడ పడితే ఏ మందు కొట్టాలో నాకు తెలుసు. నాకు ఇంగ్లీష్ రాదని వాళ్లు అనుకుంటున్నారు. చైనాకు కూడా ఆ భాష రాదు.. కానీ ఆ దేశం ప్రొడక్షన్ నిలిపివేస్తే అమెరికా కూడా విలవిలలాడుతుంది. భాష కేవలం కమ్యూనికేషన్ కోసం మాత్రమే.. అది నాలెడ్జ్ కాదు. రాష్ట్రానికి ఓయూ గుండెకాయ లాంటిది. సమస్యల మీద కొట్లాడతానంటే నేను వద్దు అనను. రాజకీయ పార్టీల మోచేతినీళ్లు తాగాలని.. వాళ్ల జెండాలు మోయాలని అనుకోవద్దు. మీ స్వతంత్రతను నిలబెట్టుకోండని రేవంత్ అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీకి ప్రభుత్వం భారీగా నిధులు కేటాయించింది. రూ.వెయ్యి కోట్లు మంజూరు చేసింది. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. రూ.వెయ్యికోట్ల నిధుల విడుదల జీవోను విద్యార్థులకు అంకితం చేస్తున్నట్లు సీఎం పేర్కొన్నారు.

# గ్లోబల్ సమ్మిట్‌తో ఊహించని విధంగా పెట్టుబడులు

(మొదటి పేజీ తరువాయి)

ఉందని పేర్కొన్నారు. శ్వేతపత్రం అంటే బీఆర్ఎస్‌కు భయమని ఎద్దేవా చేశారు మహేశ్ కుమార్ గౌడ్. ఫ్యూచర్ సిటీ భవిష్యత్‌లో గొప్పగా ఉంటుందని తెలిపారు. త్వరలో వర్కింగ్ ప్రెసిడెంట్ పోస్ట్‌లు భర్తీ చేస్తామని మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. టీపీసీసీ నియామకం జరిగిన రోజే డీసీసీలతో మినహా అన్ని పోస్టులు రద్దు అవుతాయని తెలిపారు. ఈనెల చివరి నాటికి కార్పొరేషన్ చైర్మన్‌లు, డైరెక్టర్ పోస్టులు భర్తీ చేస్తామని చెప్పుకొచ్చారు. లంబాడాలకు నాలుగు జిల్లాలకు అధ్యక్షులను నియమించామని తెలిపారు. ఎస్టీలకు కాంగ్రెస్ పార్టీలో తగిన ప్రాధాన్యం ఉంటుందని వివరించారు. గ్లోబల్ సమ్మిట్ సక్సెస్ చూడలేక మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. లావాదేవీలలో భాగంగానే కవిత - బీఆర్ఎస్ నేతల మధ్య విమర్శలు చేసుకుంటున్నారని ఎద్దేవా చేశారు. కవిత కారణంగా బీఆర్ఎస్ కబ్జాలు అన్ని బయటకు వస్తున్నాయని విమర్శించారు. కవిత ఆరోపణలపై విచారణ చేయాలని సీఎం రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. తాను టీపీసీసీగా చాలా సంతృప్తిగా ఉన్నానని స్పష్టం చేశారు. ఆర్గనైజేషన్ అంటే తనకు ఇష్టమని చెప్పుకొచ్చారు. మీడియాలోనే తనకు డిప్యూటీ సీఎం పదవి ఇస్తున్నారని చెబుతున్నారని.. అప్పుడే మంత్రి పదవి ఇస్తున్నారంటూ కూడా ఊహాగానాలు వస్తున్నాయని తెలిపారు. లోక్‌సభలో ప్రియాంక గాంధీ చాలా బాగా మాట్లాడారని ప్రశంసించారు మహేశ్ కుమార్ గౌడ్. పశ్చిమ బెంగాల్ ఎలక్షన్ కోసం వందేమాతరాన్ని బీజేపీ తెరపైకి తెచ్చిందని విమర్శించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జవాహర్ లాల్ నెహ్రూను విమర్శిస్తూ జీవితంలో అతిపెద్ద పొరపాటు చేశారని మండిపడ్డారు.

# తొలివిడత పంచాయితీకి భారీ బందోబస్తు

**● రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి వెల్లడి**

**హైదరాబాద్,డిసెంబర్ 10 :** తెలంగాణలో గురువారం జరిగే మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలకు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేసినట్టు డీజీపీ శివధర్‌రెడ్డి తెలిపారు. జిల్లాల పోలీస్ యంత్రాంగం పకడ్బందీగా ఏర్పాట్లుచేసిందన్నారు. మొత్తం 3,800కు పైగా పంచాయతీల్లో ఎన్నికలు జరగనుండగా.. 3వేల పంచాయతీల్లో పోలింగ్‌ను నేరుగా వెబ్ కాస్టింగ్ ద్వారా పర్యవేక్షించనున్నట్టు చెప్పారు. బందోబస్తులో సివిల్, ఆర్మ్‌డ్ రిజర్వు, ఇతర స్పెషల్ పోలీస్ సిబ్బంది కూడా పాల్గొంటారని తెలిపారు.సాధారణ పోలింగ్ కేంద్రాలతో పాటు సమస్యాత్మక కేంద్రాల్లో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశామని, కౌంటింగ్ పూర్తయ్యే వరకు సిబ్బంది పూర్తి స్థాయి విధుల్లో ఉంటారన్నారు. ఇప్పటి వరకు రూ.8.20 కోట్ల విలువ చేసే మద్యం, డ్రగ్స్, ఇతర వస్తువుల స్వాధీనం చేసుకున్నట్టు డీజీపీ తెలిపారు. 54 అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి పర్యవేక్షిస్తున్నట్టు చెప్పారు. మహారాష్ట్ర, కర్ణాటక, ఏపీ, ఛత్తీస్‌గఢ్ సరిహద్దులో ఉన్న చెక్‌పోస్టులు 24 గంటలూ పనిచేస్తున్నాయన్నారు.

# కేంద్ర సమచార , కేంద్ర విజిలెన్స్ కమిషన్ నియామకం

(మొదటి పేజీ తరువాయి)

ప్రారంభమైంది. సమావేశానంతరం అత్యున్నత పదవులకు మోదీ ప్రతిపాదించిన పేర్లతో విభేదిస్తున్నట్టు రాహుల్ పేర్కొంటూ లిఖితపూర్వకంగా తన అసమ్మతి నోట్‌ను అందజేశారు. కాగా, ప్రస్తుతం సీఐసీలో ప్రధాన సమాచార కమిషనర్‌తో పాటు 8 కమిషనర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. 30,838 కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. దీనికి ముందు సీఐసీగా ఉన్న హీరాలాల్ సామరియా 65 ఏళ్లు పూర్తికావడంతో గత సెప్టెంబర్ 13న పదవీ విరమణ చేశారు. 2023 నవంబర్ 6న ఆయన సీఐసీగా నియమితులయ్యారు. కాగా, మే 21న సీఐసీ పోస్టుకోసం అడ్వర్‌టైజ్‌మెంట్ ఇవ్వడంతో 83 అప్లికేషన్లు వచ్చినట్టు డిపార్ట్‌మెంట్ ఆఫ్ పెర్సనల్ అండ్ ట్రైనింగ్ అధికారులు తెలిపారు. సీఐసీలోని సమాచార కమిషనర్ ఖాళీలకు 161 అప్లికేషన్లు అందినట్టు ప్రభుత్వం తెలిపింది. నిబంధనల ప్రకారం, సమాచార హక్కు చట్టంలోని సెక్షన్ 12(3) కింద చీఫ్ ఇన్ఫర్మేషన్ కమిషనర్ నియామకాలకు పేర్లను ప్రధాని సారథ్యంలోని కమిటీ ఎంపిక చేసి తమ సిఫార్సులను రాష్ట్రపతికి పంపుతుంది. రాష్ట్రపతి ఆమోదం పొందిన తర్వాత నియామక ఉత్తర్వులు జారీ అవుతాయి.

# అమెరికాలో బిజీగా లోకేశ్ పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్‌తో జరిగిన సమావేశంలో విశాఖపట్నంలో ఏర్పాటు చేయనున్న 15 బిలియన్ డాలర్ల ఏఐ డేటా సెంటర్ పనుల పురోగతిపై ప్రధానంగా చర్చించారు. ఈ భారీ పెట్టుబడికి ముందుకు వచ్చినందుకు గూగుల్ బృందానికి లోకేశ్ కృతజ్ఞతలు తెలిపారు. ఏపీలో రాబోతున్న డ్రోన్ సిటీలో గూగుల్ డ్రోన్ అసెంబ్లీ యూనిట్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. దీనిపై స్పందించిన సుందర్ పిచాయ్, ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలను సంస్థలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. అమెరికా వెలుపల గూగుల్ పెడుతున్న అతిపెద్ద ఎఫ్‌డీఐ విశాఖ డేటా సెంటర్ అని ఆయన పేర్కొన్నారు. ఈ భేటీలో గూగుల్ క్లౌడ్ సీఈవో థామస్ కురియన్ కూడా పాల్గొన్నారు. అనంతరం అడోబ్ సీఈవో శంతను నారాయణన్‌తో మంత్రి లోకేశ్ సమావేశమయ్యారు. విశాఖలో అడోబ్ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ (జీసీసీ) లేదా డెవలప్‌మెంట్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా, శంతను నారాయణన్ డైరెక్టర్‌గా ఉన్న్గ÷జైర్, కేకేఆర్ వంటి సంస్థల పెట్టుబడులను కూడా ఏపీకి తీసుకురావాలని కోరారు. విశాఖలోని ఫార్మా జోన్‌లో ఏర్పాటు, ఆరోగ్య సంరక్షణ రంగంలో కేకేఆర్ పెట్టుబడులు పెట్టేలా సహకరించాలని విన్నవించారు. మంత్రి లోకేష్ చేసిన విజ్ఞప్తులపై సానుకూలంగా స్పందించిన శంతను నారాయణన్, తన సహచరులతో చర్చించి తగిన నిర్ణయం ప్రకటిస్తామని హామీ ఇచ్చారు.

# అగ్రస్థాయి స్టార్టప్స్‌లో గూగుల్ ఒకటి

(మొదటి పేజీ తరువాయి)

హైద రాబాద్‌లో ఏర్పాటవుతున్న స్టార్టప్ కంపెనీలు యూనికార్న్ కంపెనీలుగా ఎదగాలన్న లక్ష్యంతో పని చేయాల న్న ఆకాంక్షను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్య క్రమంలో ముఖ్యమంత్రి చేసిన వ్యా ఖ్యలు ఆయన మాటల్లోనే..హైదరాబాద్ నుంచి కనీసం 100 స్టార్టప్ లు యూనికార్న్ కంపెనీలు గా ఎదగాలని ఆశిస్తున్నా. అంటే క నీసం 1 బిలియన్ డాలర్ల విలువ క లిగిన కంపెనీలు ఎదగాలి. వీటిల్లో 2034 నాటికి కనీసం 10 స్టార్టప్‌లు సూపర్ యూనికార్న్ కంపెనీలుగా ఎదగాలి.1998 లో స్టాన్‌ఫోర్డ్ యూ నివర్సిటీలో ఇద్దరు మిత్రులు కలిసి కారిఫోర్ని యాలో స్టార్టప్‌గా ప్రారం భించిన ఒక గ్యారేజీయే ఇప్పుడు గూగుల్‌గా అవతరించింది. ఇదెంతో స్ఫూర్తి దాయకమైన అంశం.రాష్ట్ర భవిష్యత్తు కోసం ఒక విజన్ తో ముందుకు సాగుతూ, ప్రపంచా నికి తెలంగాణ బ్రాండ్‌ను పరిచ యం చేయాలన్న లక్ష్యంతో రెండు రోజుల పాటు తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌పైన గ్లోబల్ సమ్మిట్‌ను నిర్వ హించాం. జాతీయ అంతర్జాతీయ కార్పోరేట్ ప్రతినిధుల సమక్షంలో తె లంగాణ రైజింగ్ విజన్‌ను ఆ విష్క రించాం. 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్లు, అలాగే 2047 నాటికి 3 ట్రి లియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా తెలంగాణ రాష్ట్రం ఎదగాలని లక్ష్యంగా నిర్ధే శించుకున్నాం.పదిహేను ఇరవై ఏళ్ల కిందట ప్రారం భించబడిన అనేక స్టార్టప్‌లు ఇప్పు డు బిలియన్స్ డాలర్ల కంపెనీలుగా ఎదిగాయి. స్టార్టప్‌లు కూడా అదే విధంగా పనిచే యాలి. హైదరాబాద్ ప్రస్తుతం వస్తు ఉత్ప త్తి ఆధారిత స్టార్టప్‌లు, ఇన్నొవేటివ్ స్టార్టప్‌లు, ఐపీ ఇంటెన్సివ్ స్టార్టప్ లపై దృష్టి కేంద్రీకరించాల్సిన అవస రం ఉంది. హైదరాబాద్ కేవలం స్టా ర్టప్స్ మాత్రమే కాకుండా యునికా ర్న్ కంపెనీల హబ్‌గా ఎదగాలన్నది నా ఆకాంక్ష. హైదరాబాద్ నుంచి కనీసం 100 స్టార్టప్‌లు యూని కా ర్న్ కంపెనీలుగా ఎదగాలని ఆశిస్తు న్నా. అంటే కనీసం 1 బిలి యన్ డాలర్ల విలువ కలిగిన కంపెనీలు ఎదగాలి. అలాగే 2034 నాటికి వాటి ల్లో కనీసం 10 సూపర్ యూనికార్న్ కంపెనీలుగా ఎదగాలి. రాష్ట్రంలో అందుకోసం అవసరమైన ఒక మం చి వాతావరణం ఏర్పాటు చేస్తాం.స్టార్టప్‌లకు అవసరమైన సహకారం అందించడానికి తెలంగాణ ప్ర భుత్వం, గూగుల్ కలిసి పనిచేయ బోతున్నాయి.

# గ్లోబల్ సమ్మిట్ పేరుతో రియల్ దోపిడీ ప్లాన్

**హైదరాబాద్,డిసెంబర్ 10 :** కాంగ్రెస్ సర్కార్ ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌పై మాజీ మంత్రి హరీష్ రావు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందించిన ఆయన.. ఇది గ్లోబల్ సమ్మిట్ కాదని.. భూములు అమ్ముకునేందుకు ఏర్పాటు చేసిన రియల్ ఎస్టేట్ సమ్మిట్ అంటూ వ్యాఖ్యలు చేశారు. పెట్టుబడుల కట్టు కథలు చెప్పి, కోట్లు ఖర్చు చేసి గ్లోబల్ సమ్మిట్‌ను అట్టర్ ఫ్లాప్ చేశారంటూ ఫైర్ అయ్యారు. 'విజన్ డాక్యుమెంట్‌లో విజన్ లేదు, దాన్ని చేరుకునే మిషన్ లేదు, విజన్ డాక్యుమెంట్ కాదు.. 'విజన్ లెస్' డాక్యుమెంట్. క్యూర్, ప్యూర్, రేర్ అంటూ అంటున్న రేవంత్ రెడ్డి.. తెలంగాణను కొల్లగొడుతున్న చోర్. గ్లోబల్ సమ్మిట్‌లో ఎంవో యూల వెనుక చీకటి ఒప్పందాలు, అంకెల గారడీ తప్ప ప్రజలకు పనికొచ్చే పనులు ఏవీ లేవు.

# ఫోన్ ట్యాపింగ్ కేసు నేటికి వాయిదా

(మొదటి పేజీ తరువాయి)

చేశారని కూడా న్యాయస్థానానికి వెల్లడించారు. అయితే, ప్రభాకర్ రావు తరఫు సీనియర్ న్యాయవాది ఆ రోజు అందుబాటులో లేకపోవడంతో, ధర్మాసనం ఈ కేసు తదుపరి విచారణను రేపటికి వాయిదా వేసింది. ఈ కీలక కేసులో విచారణ రేపు కూడా కొనసాగనుంది.

# ఆదిలాబాద్ రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి

**ఆదిలాబాద్,డిసెంబర్ 10 :** ఆదిలాబాద్ జిల్లాలో రోడ్డు ప్రమాదం జరిగింది. జైనథ్ మండలం తరోడ సమీపంలో బుధవారం తెల్లవారుజామున కారు బోల్తా పడింది. ఈ ఘటనలో ముగ్గురు మృతిచెందగా.. మరొకరికి గాయాలయ్యాయి. మృతులను ఆదిలాబాద్‌లోని జైజవాన్ నగర్, లక్ష్మీనగర్ వాసులుగా గుర్తించారు. మహారాష్ట్రకు మేస్త్రీ పనికి వెళ్లి తిరిగి కారులో వస్తుండగా ప్రమాదం జరిగింది. మృతదేహాలను జిల్లా కేంద్రంలోని రిమ్స్ మార్చురీకి తరలించారు.

## ప్రజాభిప్రాయ సేకరణ పనులను పరిశీలించిన: ఆర్జీ-3, జిఎం. సుధాకర్ రావు



చర్చ , రామగిరి:సింగరేణి రామగుండం-3 ఆధ్వర్యంలో నిర్వహించనున్న ప్రజాభిప్రాయ సేకరణ సంబంధించి తగిన ఏర్పాట్లను చేయాలని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు అన్నారు.బుధవారం ఆయన స్థానిక జెఎన్టియుహెచ్ (మంథని) కళాశాల క్రీడా ప్రాంగణంలో ఏర్పాట్లను పరిశీలించి తగు సలహాలు, సూచనలు ఇచ్చారు.వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి హాజరయ్యే వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లను చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.వారితోపాటు ఎస్వోటు జిఎం యం. రామ్మోహన్, పర్యావరణ అధికారి పి.రాజారెడ్డి, క్వాలిటీ డిజియం బి.వి.సత్య నారాయణ, సివిల్ డిజియం రాజేంద్ర కుమార్, ఏరియా సర్వే అధికారి జనార్ధనరెడ్డి, ఎస్టేట్స్ అధికారి కె.ఐలయ్య, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షబ్బిరుద్దీన్, డివైపిఎం వి.సునీల్ ప్రసాద్, ఫారెస్ట్రీ అధికారి మేఘన, ఇతర అధికారులు, తదితరులు ఉన్నారు.

## అదుతే ప్రతిభ కలిగిన బాలుడిని అభినందించిన మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల



చర్చ :- కరీంనగర్ :కరీంనగర్ నగరానికి చెందిన శ్రీ రుద్రాంశ్ విశ్వ అను రెండు సంవత్సరాల బాలుడు 386 వస్తువుల పేర్లు, వివిధ రాష్ట్రాల పేర్లు, దేశాల పేర్లు, శ్లోకాలు గుర్తించడం వల్ల బాలుడి ప్రతిభ గుర్తించి బాలుడికి వారు అనే అవార్డ్ ఇటీవల ప్రకటించారు.ఐతే బాలుని తల్లితండ్రులు ఎమ్మెల్యే గంగులను వారి నివాసంలో నేడు కలిశారు. బాలుడు ఎమ్మెల్యే ను చూడగానే ఎమ్మెల్యే గంగుల అంటూ గుర్తు పట్టారు. సంతోషంతో ఎమ్మెల్యే గంగుల పిల్లాడిని ఎత్తుకున్నారు. ప్రపంచ పటంలోని దేశాలను అలవోకగా గుర్తించి వాటి పేర్లను ఎమ్మెల్యే కు బాలుడు తెలియచేశారు.అనంతరం ఎమ్మెల్యే చేతులమీదుగా కలాం వరల్డ్ రికార్డు అవార్డుని బాలునికి అందజేసి అభినందించారు. అబ్బాయి భవిష్యత్తులో మంచి విద్యను అభ్యసించి గొప్ప స్థాయిలో ఉండాలనివారు ఆకాక్షించారు. పిల్లాడిని తీర్చిదిద్దిన తల్లి తండ్రులను కూడా గంగుల అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గంగుల తో పాటు పిల్లాడి తల్లి తండ్రులు మాధురి శ్రవణ్ కుమార్, మాజీ అర్బన్ బ్యాంకు డైరెక్టర్ కర్ర సూర్యశేఖర్, మాజీ సుడా డైరెక్టర్ నేతి రవివర్మ, బిఆర్ ఎస్ నాయకులు మిడిదొడ్డి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి
- కొతపల్లి, కరీంనగర్ రూరల్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల పరిశీలన





చర్చ :-బ్యూరో కరీంనగర్ : మొదటి విడతలో గురువారం నిర్వహించునున్న గ్రామపంచాయతీ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పమేలా సప్పతి ఎన్నికల సిబ్బందిని ఆదేశించారు.గ్రామపంచాయతీ సాధాం ˇణ ఎన్నికలు-2025లో భాగంగా కరీంన గర్ జిల్లాలో మొదటి విడత పోలింగ్ జరగ ˇనున్న కరీంనగర్ రూరల్ మండలం డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను కరీంనగర్ ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేశారు. అదేవిధంగా కొత్తపల్లి మండలానికి సంబంధించిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను ఎలగందల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేశారు.ఈ కేంద్రాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి బుధవారం సందర్శించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లోని ప్రతి కౌంటర్ ను, ఏర్పాట్లను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలకు వెళ్లనున్న ఎన్నికల సిబ్బందితో మాట్లాడారు. ఎన్నికల సామాగ్రిని చెక్ లిస్ట్ ప్రకారం క్షుణ?ంగా తనిఖీ చేసుకోవాలని తెలిపారు. ఏవైనా సమస్యలు ఉంటే జోనల్, రూట్ అధికారులకు తెలియజేయాలని సూచించారు. ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలను పాటిస్తూ ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు.పోలింగ్ సిబ్బందికి ఏర్పాటు చేసిన భోజనాన్ని కలెక్టర్ పరిశీలించారు. రూట్, జోనల్, నోడల్ అధికారులు అప్రమత్తంగా ఉంటూ ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే పరిష్కరించాలని అన్నారు.కలెక్టర్ వెంట జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్, జడ్పీ సీఈవో శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## చొప్పదండి డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని పరిశీలించిన అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే





చర్చ :- కరీంనగర్ :గ్రామపంచాయతీ సాధారణ ఎన్నికలు-2025లో భాగంగా కరీంనగర్ జిల్లాలో మొదటి విడత పోలింగ్ జరగనున్న చొప్పదండి మండలం డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను చొప్పదండి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేశారు.ఈ కేంద్రాన్ని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే బుధవారం సందర్శించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో ఏర్పాట్లను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలకు వెళ్లనున్న ఎన్నికల సిబ్బందితో మాట్లాడి ఎన్నికల సామాగ్రిని చెక్ లిస్ట్ ప్రకారం క్షుణ?ంగా తనిఖీ చేసుకోవాలని తెలిపారు. ఏవైనా సమస్యలు ఉంటే జోనల్, రూట్ అధికారులకు తెలియజేయాలని సూచించారు. ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలను పాటిస్తూ ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు.

## అభివృద్ధికై కాంగ్రెస్ బలపరుస్తున్న అభ్యర్థిని గెలిపించండి న్యాయవాది మారపాక రమేష్ కుమార్



చర్చ, కొత్తగూడెం :చుంచుపల్లి బాబు క్యాంప్ గ్రామాలు అభివృద్ధి చెందాలంటే రాష్ట్రంలో అధికారంలో ఉన్నా కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ప్రముఖ న్యాయవాది కాంగ్రెస్ లీగల్ సెల్ రాష్ట్ర సభ్యులు మారపాక రమేష్ కుమార్ అన్నారు. బుధవారం పార్టీ శ్రేణులతో కలిసి బాబుక్యాంపు ఎనిమిదవ వార్డు నుంచి కాంగ్రెస్ బలపరుస్తున్న అభ్యర్థి ముక్కెర శ్రీనివాస్ గెలుపు కొరకు వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా రమేష్ కుమార్ మాట్లాడుతూ బాబుక్యాంపు తొ పాటు ప్రతీ గ్రామపంచాయతీలో అభివృద్ధిని వేగవంతం చేయడానికి కాంగ్రెస్ పార్టీ బలపరుస్తున్న అభ్యర్థులను గెలిపించాలన్నారు.8వ వార్డ్ నుంచి ముక్కెర శ్రీనివాస్ ఏ గొల్ల శ్రీనివాస్ నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహించడమే కాకుండా, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడంలో కృషి చేస్తున్నారని గ్రామాభివృద్ధిపై కట్టుబాటు,గ్రామ ప్రజలకు మరింత సేవా చేసేందుకుసీరియల్ నంబర్ 2 గ్యాస్ స్టౌవ్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అభ్యర్థి గొల్ల శ్రీను, శివ జ్యోతి, ప్రకాశ్, బాబ్జీ, జెల్లీ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# మొదటి విడత సర్పంచ్ ఎన్నికలకు భద్రత ఏర్పాట్లు పూర్తి

- ఎన్నికలు నిర్వహణకు 843 మంది పోలీస్ లతో పటిష్ట బందోబస్తు
- జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్



చర్చ, జగిత్యాల :జగిత్యాల జిల్లాలో జరుగుతున్న మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలను శాంతియుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు జిల్లా పోలీసు శాఖ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. బుధవారం బీమారం, కోరుట్ల, మెట్ పల్లిలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లను అదనపు ఎస్పీ తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుండి ఆయా ప్రాంతాలకు ఎన్నికల సామగ్రి ని పటిష్ట పోలీస్ బందోబస్త్ మధ్య తరలించడం జరిగిందని ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా రూటు మొబైల్స్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.గతంలో జరిగిన ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికలు నిర్వహించడం జరిగిందని అదే స్పూర్తితో సర్పంచ్ ఎన్నికల నిర్వహణ పకడ్బందీగా నిర్వహిస్తామని అన్నారు. మొదటి విడతకి సంబంధించి 1172 పోలింగ్ కేంద్రాల లో పోలింగ్ జరుగుతుంది అని దీనికి సంబంధించి (843) మంది పోలీసు సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్నారన్నారు. పటిష్ట ఎస్కార్ట్ తో పోలింగ్ సామాగ్రిని పోలింగ్ కేంద్రాలకు తరలించడం జరుగుతుంది 46 రూట్లలో సిబ్బంది అప్రమత్తంగా ఉంటారని, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ , స్ట్రైకింగ్ ఫోర్స్ టీమ్స్, ఎస్.ఐ లతో పెట్రోలింగ్ టీమ్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.
ఎన్నికలలో పోలీసుల విధి విధానాలపై పోలీస్ అదికారులకు, సిబ్బందికి దిశానిర్దేశం చేశామని, పౌరుల స్వేఛకు భంగం కలగకుండా ప్రలోభాలకు తావు లేకుండా ప్రతి ఓటరు తమ ఓటు ను స్వేఛగా వినియోగించుకునే ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ఓటర్లు ఎవ్వరూ కూడా సెల్ ఫోన్ లు, మందుగుండు సామాగ్రి, ఇంక్ బాటిల్స్, వాటర్ బాటిల్స్, పోలింగ్ బూతు లోనికి తీసుకువెళ్లారాదని, సెల్ఫీలు దిగడం నిషేదం అన్నారు. ఎవరైనా చట్ట వ్యతిరేఖ కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరంగా కఠినంగా వ్యవహరిస్తామన్నారు. ఎన్నికల సంఘంచే జారీ చేయబడిన నియమాలను పక్కగా అమలు చేస్తామని ఎస్పీ అన్నారు. ఎస్పీ వెంట అడిషనల్ ఎస్పీ శేషాద్రిని రెడ్డి , డిఎస్పీలు వెంకటరమణ, రాములు, సి.ఐలు ,ఆర్.ఐ లు, ఎస్.ఐ లు పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## చర్ల మండలంలో విస్తృత పర్యటన చేపట్టిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

- ఆసుపత్రి సేవలుఎన్నికల ఏర్పాట్లు మహిళా యూనిట్ల పనితీరును పరిశీలించిన కలెక్టర్



చర్చ, భద్రాద్రి కొత్తగూడెం :జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష'తో కలిసి బుధవారం చర్ల మండలంలో విస్తృత పర్యటన నిర్వహించారు. ప్రజలకు అందిస్తున్న ఆరోగ్య సేవలు, పంచాయతీ ఎన్నికల ఏర్పాట్లు మరియు గ్రామీణ మహిళా ఉత్పాదక యూనిట్ల పనితీరుపై సమగ్ర సమీక్ష చేస్తూ పలు కీలక సూచనలు జారీ చేశారు. పర్యటనలో భాగంగా ముందుగా చర్ల ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ ఆసుపత్రిలోని ప్రతి వార్డు, ఎమర్జెన్సీ, గైనకాలజీ, పీడియాట్రిక్, లేబర్ రూమ్, ల్యాబ్, ఫార్మసీ, మొత్తం మౌలిక సదుపాయాలను సవివరంగా పరిశీలించారు. రోగులకు అందుతున్న వైద్య సేవలు, ఔషధాల లభ్యత, పరికరాల పనితీరు, పరిశుభ్రత, వైద్య సిబ్బంది హాజరు, రికార్డు లు పరిశీలించారు. ఇన్ పేషంట్ వార్డ్ లో ఉన్న రోగులతో మాట్లాడుతూ వారికి అందుతున్న వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో కొన్ని చోట్ల ఉన్న చిన్నచిన్న లీకేజీలు, మరమ్మత్తులు, గుర్తించిన కలెక్టర్ తక్షణమే సరిచే యాలని ఆదేశించారు. ఆసుపత్రికి అవసరమైన పరికరాలు, అభివృద్ధి పనులపై పూర్తి వివరాలతో నివేదిక సమర్పించాలని వైద్య అధికారిని ఆదేశించారు. గర్భిణీలకు, చిన్నారులకు అందిస్తున్న వైద్య సేవల నాణ్యతను పరిశీలించి సిబ్బందిని అభినందించారు. తరువాత కలెక్టర్ చర్ల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పంచాయతీ ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని పరిశీలించారు. కేంద్రంలోని ప్రతి కౌంటర్‌ను, పోలింగ్ సిబ్బందికి అందజేస్తున్న సామాగ్రి పంపిణీ విధానాన్ని, చెక్‌లిస్ట్ ప్రకారం జరుగుతున్న ప్రక్రియలను సవివరంగా పరిశీలించారు. బ్యాలెట్ పేపర్లు, బ్యాలెట్ బాక్సులు, సీల్‌లు, స్టాంపులు, ఫారమ్‌లు తదితర ఎన్నికల సామాగ్రి పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉన్నాయా అని తనిఖీ చేశారు. స్ట్రాంగ్ రూమ్‌లో ఏర్పాటు చేసిన భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరాల పనితీరు, భద్రతా సిబ్బంది హాజరు, డబుల్-లాక్ సిస్టమ్‌ను పరిశీలించి ఎటువంటి భద్రతా లోపాలకు తావు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియలో పాల్గొంటున్న సిబ్బందితో మాట్లాడిన కలెక్టర్, ఎన్నికలను పూర్తిగా పారదర్శకంగా, తప్పులు లేకుండా నిర్వహించడానికి ప్రతి అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, పోలింగ్ సిబ్బందికి అవసరమైన సహకారం తక్షణమే అందించాలన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో ఏర్పాటు చేసిన త్రాగునీరు, విశ్రాంతి గదులు, భోజన సదుపాయాలను కూడా పరిశీలించి, ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న సిబ్బందితో కలిసి భోజనం చేశారు.
తరువాత కలెక్టర్ సుబ్బంపేట గ్రామంలోని పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ కేంద్రాల్లో కల్పించిన మౌలిక వసతులు, వికలాంగులకు ఏర్పాటు చేసిన ర్యాంపులు, త్రాగునీరు, విద్యుత్, టాయిలెట్ సదుపాయాలు, వెబ్‌కాస్టింగ్ కోసం అమర్చిన వీడియో కెమెరాల పనితీరును సమీక్షించారు. పోలింగ్ రోజున ఎటువంటి లోపాలు తలెత్తకుండా ముందస్తు చర్యలు పూర్తి స్థాయిలో అమలులో ఉండాలని అధికారులను ఆదేశించారు.అనంతరం కలెక్టర్ ఆర్.కొత్తగూడెంలోని శ్రీ ముత్యాలమ్మ జాయింట్ లయబిలిటీ యూనిట్‌ను సందర్శించి మహిళలు తయారు చేస్తున్న ఇప్పపువ్వు లడ్డు, బరీఫ్ చాక్లెట్, టీ పొడి, నల్లేరు పచ్చడి తదితర ఉత్పత్తులను పరిశీలించారు. ఇప్పపువ్వు సేకరణ విధానం, నాణ్యత, నిల్వ విధానాలు, మార్కెటింగ్ అవకాశాలపై సభ్యులతో చర్చించారు. ఇప్ప చెట్ల లెక్కింపు చేపట్టాలని సూచిస్తూ, పండ్లు నేలపై పడకుండా నెమ్మదిగా సేకరించేందుకు అవసరమైన నెట్లను అందిస్తామని హామీ ఇచ్చారు. ఇప్పపువ్వు ఎండబెట్టేందుకు సోలార్ డ్రైయర్లు అవసరం ఉందని సభ్యులు కోరగా, వాటి ఏర్పాటు కోసం చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట ప్రభుత్వ ఆసుపత్రి సూపరెండెంట్ సాయి వర్ధన్, డాక్టర్ కాంత్, డాక్టర్ రవికుమార్, డాక్టర్ శ్రావణి, చర్ల ఎంపీడీవో, శ్రీ ముత్యాలమ్మ జాయింట్ లైబిలిటీ యూనిట్ సభ్యులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బొజ్జి గుప్ప మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్







చర్చ, భద్రాద్రి కొత్తగూడెం :దుమ్ముగూడెం మండలంలోని బొజ్జి గుప్ప గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను మంగళవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సందర్శించి పాఠశాల నిర్వహణ, బోధన ప్రమాణాలు, విద్యార్థుల నేర్పును సమగ్రంగా పరిశీలించారు. పర్యటనలో కలెక్టర్ తరగతి గదులు సందర్శించి విద్యార్థులతో మాట్లాడి వారి విద్యా స్థాయి, హాజరు, పాఠశాలలో అమలు చేస్తున్న విద్యా కార్యక్రమాలపై వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన కిషన్ షెడ్ ఆవరణలో పెంచుతున్న వివిధ రకాల మొక్కలను పరిశీలించి వాటి పరిరక్షణ మరియు సంరక్షణ పట్ల సంతోషం వ్యక్తం చేశారు. విద్యార్థులు స్వయంగా నిర్వహిస్తున్న ఈ చర్య పర్యావరణ పరిరక్షణలో భాగంగా చిన్నారుల్లో మంచి అలవాట్లను పెంపొందిస్తుందన్నారు. పాఠశాల ప్రాంగణంలోని పచ్చదనం, పర్యావరణ శుభ్రత పట్ల ఉపాధ్యాయులు చూపుతున్న శ్రద్ధను ఆయన అభినందించారు.అలాగే కలెక్టర్ విద్యార్థుల రీడింగ్ మరియు రైటింగ్ స్కిల్స్‌ను ప్రత్యేకంగా పరీక్షించి, వారు చదివే స్థాయి, అక్షరాల గుర్తింపు, వాక్య నిర్మాణం వంటి అంశాల్లో వారి సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థులు పఠనంలో మరింత నైపుణ్యం సాధించేలా తరగతి గదుల్లో రోజువారీ రీడింగ్ యాక్టివిటీలను నిర్వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులు రాయడంచదవడం నైపుణ్యాలతో పాటు క్రీడలపై ఆసక్తి పెంచుకునేలా పాఠశాలలో సమగ్ర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. క్రీడలు మరియు ఆటలు విద్యార్థుల శారీరక, మానసిక వికాసానికి అత్యంత కీలకం అన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులను ప్రోత్సహించే భాగంగా వారికి నోట్‌బుక్స్, పెన్నులను అందజేసి, క్రమం తప్పకుండా చదువులో ముందుకు సాగాలని ప్రోత్సాహించారు. విద్యార్థులతో ఆప్యాయంగా మాట్లాడిన ఆయన, ప్రతిరోజూ పాఠశాలకు హాజరై పాఠాలు నేర్చుకునే అలవాటు పెంపొందించుకోవాలని సూచించారు. అనంతరం కలెక్టర్ బుజ్జి గొప్ప గ్రామంలో గత సంవత్సరం ఏరు ఫెస్టివల్ లో భాగంగా చేపట్టిన విధంగానే గిరిజన సాంప్రదాయాలు ఆదివాసీల ఆవాసాలు, ఆహార అలవాట్లను బాహ్య ప్రపంచానికి తెలిసే విధంగా ఈ సంవత్సరం కూడా ఏర్పాట్లు చేయాలని దానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు.
ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట ఉపాధ్యాయులు వసంతరావు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలే ప్రజలకు శ్రీరామరక్ష

- రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల



చర్చ, పాల్వంచ :రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలే తెలంగాణ ప్రజలకు శ్రీరామరక్ష అని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం కొత్వాల పాల్వంచ మండలం పరిధిలోని పలు పంచాయతీల్లో నాగారం కాలనీ, దంతలబోరా ఎస్సీ కాలనీ, నాగారం,తోగ్గుడెం లలో పర్యటించి ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్లు,మహిళలకు ఉచిత రవాణా, 200 యూనిట్ల లోపు కరెంటు ఉచితం, సన్నబియ్యం, సబ్సిడీపై గ్యాస్ పంపిణీ,రైతుల రుణాల మాఫీ, ఎకరానికి రూ//12,000 రైతు భరోసా, సన్నధాన్యానికి క్వింటాకు రూ// 500 బోనస్,తెల్ల రేషన్ కార్డుల పంపిణీ, ఆరోగ్యశ్రీ 2 లక్షల నుంచి 10 లక్షలకు పెంపు వంటి పథకాలను ప్రజలకు అందిస్తున్నది అన్నారు. సర్పంచ్ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కొత్వాల కోరారు.నాగారం కాలనీలో కాంగ్రెస్ లోకి చేరికలు
కొత్వాల పర్యటన సందర్భంగా నాగారం కాలనీలో పలు పార్టీలకు చెందిన కార్యకర్తలు కొత్వాల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. బిఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ వార్డ్ మెంబర్ బోడ మాలి, బోడ వీరన్న, బోడ దుర్గా,
బోడ ప్రసాద్, గుగులోతు వీరన్న, తాపర్ల సమ్మయ్య, కాంగ్రెస్ లో చేరారు. ఈ కార్యక్రమాల్లో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జాలే జానకిరెడ్డి, జెడ్పీ మాజీ చైర్మన్ బరపటి వాసుదేవరావు, మాజీ జడ్పిటిసి ఎర్రం శెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న గౌడ్,పెద్దమ్మ గుడి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ఎల్డీఎం కోఆర్డినేటర్ బద్దికిషోర్,పాల్వంచ టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్,కాంగ్రెస్ నాయకులు భూక్య ప్రసాద్, చౌగాని పాపారావు,తెల్లం మల్లేష్,బానోతు మంచ, భూక్య మంగు, గుగులోతు శంకర్, భూక్య బద్రు, సమ్మయ్య, పోలేబోయిన వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# లోకానికి నిజమైన వెలుగు క్రీస్తే

- జీవితాలను మార్చే మార్గమే క్రైస్తవ మార్గం..
- అంతర్జాతీయ సువార్తికులు డాక్టర్ జాన్ వెస్లీ...








**చర్చ, సత్తుపల్లి:**లోకానికి నిజమైన వెలుగు యేసుక్రీస్తేనని ఐక్య క్రిస్మస్ సంబరాలలో అంతర్జాతీయ సువార్తికులు డాక్టర్ జాన్ వెస్లీ అన్నారు. మంగళవారం రాత్రి పట్టణములో చంద్రుపట్ల రోడ్డు నందు లక్కినేని గ్రౌండ్ నందు ఇండిపెండెంట్ అసోసియేషన్ క్రిస్టియన్ కమిటీ మండల శాఖ ఆధ్వర్యంలో ఐక్య క్రిస్మస్ సంబరాలు అంబరాన్ని అంటాయి. ఐక్య క్రిస్మస్ వేడుకలు రెవ తేళ్ల ఎబినేజర్ అధ్యక్షతన నిర్వహించగా ఈ క్రిస్మస్ సంబరాలకు వాక్య ఉపదేశకులుగా డాక్టర్ జాన్ వెస్లీ, విశిష్ట అతిథిగా తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ చైర్మన్ మువ్వ విజయ్ బాబు, ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు రెవరెండ్ ఎనోష్ కుమార్ హాజరయ్యారు. ఈ సంబరాలను ఉద్దేశించి డాక్టర్ జాన్ వెస్లీ మాట్లాడుతూ క్రిస్మస్ అంటే క్రీస్తు ప్రభువుని ఆరాధించుటని క్రిస్మస్ కు చారిత్రాత్మక ఆధారం ఉందని అన్నారు. క్రీస్తు ప్రభువు పశువుల పాకలో జన్మించిన సమయంలో పరలోకము నుండి దేవదూతల సమూహము భూమి మీదకు ఏతెంచి క్రీస్తు ప్రభువుని మహిమ పరిచిన సమయంనే మొట్టమొదట క్రిస్మస్ జరిగిందని తెలిపారు. క్రిస్మస్ అనేది సాంప్రదాయంగా చేసే పండుగ కాదని తెలిపారు. క్రీస్తు ప్రభువు నిజమైన లోకరక్షకుడని విశ్వసించి హ ృదయాలలో చేర్చుకున్న వారి జీవితంలో జరిగించిన ఆరాధనే క్రిస్మస్ అన్నారు. చీకటిలో ఉన్న వారిని వెలుగులోకి తీసుకువచ్చి వారి జీవితాలు మార్చే మార్గమే క్రైస్తవ మార్గము అన్నారు. ప్రతి ఒక్కరూ ఆ మార్గాన్ని అనుసరించాలని అప్పుడు వారి జీవితాల్లో వెలుగు నింపబడుతుందని అన్నారు. క్రిస్మస్ ప్రపంచవ్యాప్తంగా జరిగే పండుగని, చారిత్రాత్మకంగా చేసే పండుగని, ఇది ఆధ్యాత్మికమైన పండుగని, క్రిస్మస్ అంటే క్రీస్తు ప్రభువుని ఆరాధించే పండుగని ఆయన కొనియాడారు. ఈ సందరరేగా చలిని సైతం లెక్కచేయకుండా దైవ వర్తమానాన్ని వినడానికి వివిధ గ్రామాల నుంచి వేలాదిగా తరలివచ్చిన వారందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.

**ప్రేమతత్వముతో మార్పు సిద్ధిస్తుంది:**

ప్రతి ఒక్కరూ ప్రేమ తత్వముతో జీవించే జీవితాలలో ఖచ్చితమైన మార్పు సిద్ధిస్తుందని తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ చైర్మన్ మువ్వ విజయబాబు అన్నారు. క్రిస్మస్ సంబరాల్లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఎదుటివారిని ప్రేమించాలని ప్రేమిస్తే మోక్షం కలుగుతుందని తెలిపారు. ఈనాడు సమాజంలో చిన్న పిల్లలను హింసించే పరిస్థితి సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎవరైనా ప్రేమతో మనుషుల మనసులను గెలుచుకోవాలి అన్నారు. ప్రేమే మనుషుల జీవితాల్లో మార్పు తీసుకొస్తుందని తెలియజేశారు. మతాలు వేరైనా, గ్రంథాలు వేరైనా ప్రేమతో ప్రజలలో మార్పు తీసుకురావాలని యేసు క్రీస్తు ప్రభువు ప్రేమ సమాధానము,శాంతిని కలుగజేస్తుందని అన్నారు. సత్తుపల్లి నియోజకవర్గంలో ఉన్న ప్రజలకు ఆయన ప్రేమ తోడుగా ఉండాలని ఆకాంక్షిస్తూ క్రిస్మస్ సంబరాలలో ప్రతి ఒక్కరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.

**క్రీస్తు ప్రేమ దయను విడిచి పెట్టొద్దు:**

సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరు క్రీస్తు ప్రేమను, దయను, శాంతి, సమాధానమును విడిచిపెట్టొద్దని అసోసియేషన్ ఇండిపెండెంట్ క్రిస్టియన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు రెవరెండ్ ఎనోష్ కుమార్ అన్నారు. ఐక్య క్రిస్మస్ సంబరాలలో సహకరించిన ప్రతి ఒక్కరికి ఎఐసిసి మండల కమిటీ, క్రైస్తవ సేవకులు, గ్రామ పెద్దలు, అధి కారులకు, అనాధికారులకు, క్రైస్తవులకు, క్రైస్తవేతరులకు ప్రత్యే క కృతజ్ఞతలు తెలిపారు. పట్టణంలో ప్రతి సంవత్సరం ఐక్య క్రిస్మస్ వేడుకలు జరుపుకోవడానికి స్థలాన్ని ఇస్తున్న మాజీ జెడ్పిటిసి డాక్టర్ లక్కినేని రఘు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

**క్రైస్తవులకు ఎల్లవేళలా అండగా ఉంటాం:**

క్రైస్తవ సమాజానికి ఎల్లవేళలా అండగా ఉంటామని ఎఐసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి బ్రదర్ బాలరాజు అన్నారు. 2025 సంవత్సరములో ఎఐసిసి ద్వారా జరిగిన కార్యక్రమాల నివేదికను చదివి నివేదించారు. ఏఐసిసి ద్వారా జరుగుతున్న నిరవధిక కార్యక్రమాల కోసం అందరూ ప్రార్థన సహాయం అందించాలని కోరారు. అన్ని విషయాల్లో ప్రోత్సాహం అందిస్తున్న ప్రియతమ నాయకులు రాష్ట్ర అధ్యక్షులు ఏనోష్ కుమార్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. క్రైస్తవ సమాజం నిర్వహిస్తున్న ప్రతి కార్యక్రమాన్ని సమాజానికి,ప్రజలకు, ప్రభుత్వానికి చేరవేసే విధంగా ప్రముఖ పాత్ర పోషిస్తున్న మీడియా సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి డేవిడ్ రాజు కు అభినందనలు తెలిపారు. ఐక్య క్రిస్మస్ సంబరాలలో చిన్నారులతో ఆధ్యాత్మిక, సంస్క ృతిక కార్యక్రమాలు నిర్వహించారు. చూపరులకు వారి ప్రదర్శన పలువురిని ఆకట్టుకుంది. ఈ సందరరేగా క్రిస్మస్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రేయర్ సెల్ జిల్లా అధ్యక్షులు రెవరెండ్ టీ నిర్మల్ కుమార్, మీడియా సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి డేవిడ్ రాజు, రాష్ట్ర కమిటీ సభ్యులు జల్దీ జైపాల్, ఐక్య క్రిస్మస్ నిర్వాహక కమిటీ సభ్యులు జాన్ పరం జ్యోతి, దయాకర్, సుందర్ రాజు, తిమోతి, రాజశేఖర్, జీవన్ కుమార్, మహేష్, థామస్, సమర్పన్ పాల్, దాసన్న, కెనడి రాజు, డాక్టర్ అచ్యుత రెడ్డి, జాక్ జిల్లా కమిటీ, సత్తుపల్లి, మధిర, వైరా నియోజకవర్గాల సేవకులు వేలాదిగా ప్రజలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్ లోకి 20 కుటుంబాలు చేరిక

- కండువ కప్పి ఆహ్వానించిన మాజీ ఏఎంసీ చైర్మన్ చెక్కిలాల లక్ష్మ ణ్ రావు





**చర్చ, సత్తుపల్లి:**పెనుబల్లి మండల పరిధిలో వీఎం బంజార్ పంచాయితీ లో కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్ లోకి 20 కుటుంబాలు బుధవారం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.
బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ ఏఎంసీ చైర్మన్ చెక్కిలాల లక్ష్మణరావు, మాజీ ఎంమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆదేశాలు మేరకు పార్టీ కండువా కప్పి సాధారంగా ఆహ్వానించారు.
వీఎం బంజార్ కి చెందిన భుక్యా రాజబాబు కు పార్టీ కండువా కప్పి స్వాగతం పలికారు. ఆయనతో పాటు తేజవత్ భద్రు, భానోత్ భద్రు, ఇస్లావత్ హరి, శంకర్, తేజవత్ నాగేశ్వరావు, భుక్యా రాణి, ఇస్లావత్ సునీత, మేకతోట్టి క ృష?వేణి, తేజవత్ సోని, సక్రి, భద్రమ్మ, పద్మ, భూలి, చంద్రమ్మ, వీరితో పాటు మరి కొందరు బిఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.
ఇ సందర్భంగా చెక్కిలాల లక్ష్మణరావు మాట్లాడుతూ కెసిఆర్ చేసిన అభివృద్ధిని సండ్ర చేసిన పనులను చూసి రాష్ట్ర వ్యాప్తంగా ఎంతో మంది ఎన్నో పార్టీల నుండి తెరాసలోకి చేరుతున్నారని అన్నారు. అదేవిధంగా ఇక్కడ కూడా రాజబాబు తో పాటు పలు కుటుంబాలు పార్టీ లోకి చేరటం చాలా సంతోషం అన్నారు. రాబోయే కాలం అంత మనదే అని ఎవ్వరు కూడా అధైర్య పడవద్దు, బయపడాల్సినంత అవసరం ఎవ్వరికి లేదని అభయం ఇచ్చారు. ఈ ప్రాంత ప్రజలకు 108 వాహనం కంటే ముందు వచ్చే సమర్ధవంతమైన నాయకుడు మన సండ్ర ఉన్నారని ఆయనతో పాటు మండల తెరాస పార్టీ ఉందని అన్నారు. ధైర్యముగా ముందుకు సాగి పార్టీ బలపర్చిన అభ్యర్థి టీడీపీ, బీజేపీ నాయకుల సహకారం తో ముందుకు సాగటం జరుగుతుందని రాజబాబు ను ఆకాండ మీజారిటీ తో గెలిపించాలని అన్నారు. ఏఏ పార్టీ నుండి గెలిచినా కూడా గ్రామానికి సర్పంచ్ ప్రధమ పౌరుడు అని అది రాజ్యాంగం ఇచ్చిన హాక్కు అని ఎవ్వరి బెదిరింపులకు భయపడొద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తేజవత్ తవునాయక్, మాజీ కో ఆప్షన్ సభ్యుడు షేక్ గౌస్, మండల యసి సెల్ నాయకులు కోట ప్రభాకర్, సినియర్ నాయకులు వేముల సురేష్ గౌడ్, మరకాల చంటి, మరకాల వెంకీ, బజ్జురి వంశీ, తదితరులు పాల్గొన్నారు.

# కవులు రైతులను ఆదుకోవాలి

- తాసిల్దార్ కార్యాలయంఎదుట సిపిఐ నిరసన..




**చర్చ : ప్రతినిధి కుకునూరు డివిజన్/వేలేరుపాడు :**ధాన్యం, పత్తి మొక్కజొన్న తదితర పంటలకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలతో పాటు రాష్ట్ర ప్రభుత్వం బోనస్ ప్రకటించి కొనుగోలు చేయాలని,భూమిలేని కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ పథకాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట సిపిఐ నాయకులు బుధవారం నిరసన వ్యక్తం చేసి వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. అనేక ఒడిదుడుకులకు తట్టుకొని పంటలు పండిస్తున్న రైతులకు సరైన గిట్టుబాటు ధర లేక తీవ్రంగా నష్టపోతున్నారని వాపోయారు. నిబంధనలు సడలించి ధాన్యం, మొక్కజొన్న, పత్తి పంటలను మద్దతు ధరలకు అదనంగా రాష్ట్ర ప్రభుత్వం బోనస్ కలిపి కొనుగోలు చేయాలని, భూమిలేని కౌలు రైతులందరికి అన్నదాత సుఖీభవ పథకంతోపాటు బ్యాంకు రుణాలు, వ్యవసాయ, ఉద్యాన తదితర అన్నిరకాల పథకాలు అమలు చేయాలని, మొంథా తుఫాను, ఆధిక వర్షాలు, వరదలు, కరువు వలన పంటలు దెబ్బతిని నష్టపోయిన రైతులకు, కౌలు రైతులకు వెంటనే ఇన్పుట్ సబ్సిడీని చెల్లించాలని, రబీ పంట కాలంలో సాగు చేసిన పంటలన్నింటికి ఉచిత పంటల భీమా పథకం అమలు చేయాలని, కేంద్ర ప్రభుత్వం ఒక పర్యాయము వ్యవసాయ రుణాలన్నింటిని మాఫీచేసి రైతులను, కౌలురైతులను ఆదుకోవాలని, వ్యవసాయ అప్పుల బాధలతో ఆత్మహత్య చేసుకున్న ప్రతి రైతు, కౌలు రైతు కుటుంబాలకు రూ. 10 లక్షలు ఎక్స్రేషియా చెల్లించాలని, రైతు వ్యతిరేక విద్యుత్ బిల్లు, సీడ్ బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎండి మునీర్, రాష్ట్ర సమితి సభ్యులు కారం దారయ్య, మండల కార్యదర్శి బాడిశ రాము, స్థానిక నాయకులు బంధం అర్జున్ మడివి కామయ్య బుడిబుట్టి జానుబాబు మేడ శ్రీనివాసరావు మడకం దుర్గారావు కరక ముత్యాలు కంగాల గంగరాజు సోయం చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అప్రమత్తతతోనే క్యాన్సర్ అదుపు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి






**చర్చ:-మానకొండూర్ :**క్యాన్సర్ కు భయపడాల్సిన అవసరం లేదని, ముందస్తు పరీక్షల ద్వారా దీన్ని అధిగమించవచ్చని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. బుధవారం శంకరపట్నం మండల కేంద్రంలోని కేంద్రంలోని ఆల్ఫ్రాడ్ నోబెల్ పాఠశాలలో తెలంగాణ అమెరికా తెలుగు సంఘం ఆధ్వర్యంలో మహిళ ఆరోగ్యం- క్యాన్సర్ స్క్రీనింగ్ పేరిట నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ సత్తు మల్లేశంతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందరరేగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ చాపకింద నీరులా క్యాన్సర్ విస్తరించడం ఆందోళన కలిగించే విషయమే అయినప్పటికీ దీని అదుపు చేయడం కష్టమేమీకాదన్నారు. ప్రజల జీవితాలకు ముప్పుగా పరిణమిస్తున్న క్యాన్సర్ వ్యాధిపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. వ్యాధి లక్షణాలను గుర్తించి ముందస్తు చర్యలపై ద ృష్టి సారించాలన్నారు. వ్యాధి ముదిరిన తర్వాత గుర్తించడం వల్ల చికిత్స కష్టమవుతుందని ఆయన చెప్పారు. ఆహారపు అలవాట్లు, జీవనశైలిలో మార్పులు చేసుకోవడం ద్వారా ఈ వ్యాధిని ఎదుర్కోవచ్చన్నారు. ముఖ్యంగా గరాశేయ ముఖద్వార క్యాన్సర్ విషయంలో మహిళలు నిర్లక్ష్యం చేయకూడదని అన్నారు. మహిళల ఆరోగ్య పరిరక్షణ, క్యాన్సర్ నివారణ, ఆధునిక చికిత్సలపై మహిళలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. అందులో భాగంగానే ప్రత్యేక క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాలను విరివిగా నిర్వహించాల్సిన అవసరం ఉందంటూ ఈ వైద్య శిబిర నిర్వాహకులను ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి అభినందించారు.

## గోల్ పోస్టులో ఫుట్ బాల్ నంద తండా గ్రామస్తుల ఇళ్లకు తాళాల్



**చర్చ నందా తండా :** చుంచుపల్లి మండలం నందతండా గ్రామ పంచాయితీ లో రెండు బిఆర్ఎస్ వర్గాలు సర్పంచ్ అభ్యర్థులుగా పోటీ చేయడం అందరికీ తెలిసిన విషయమే. ఒకరు బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు బలపరిచిన అభ్యర్థి మూడ్ జయరాం కాగా, మరొకరు మాజీ బిఆర్ఎస్ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి మాలోత్ బలరాం. ఇప్పటికే బిఆర్ఎస్ ఓటర్లు ఎవరికి ఓటు చేయాలి అన్న అయోమయంలో ఉండగా, మూడ్ జయరాం ప్రచారంలో భాగంగా నందాతండా గ్రామంలో ప్రచారానికి వెళ్లగా గ్రామస్తులు ఇళ్లకు తాళాలు వేసుకోవడం చూసి కంగు తిన్నారు రేగా శ్రేణులు. ఫూట్ బాల్ దెబ్బకు భయపడి ఇళ్లకు తాళాలు వేసుకున్నారని బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి మూడ్ జయరాం అన్నారు. మందు, మాంసం, డబ్బులు, బెదిరింపులు వంటి ప్రలోభాలకి ఓటర్లు లొంగకూడదని, చదువుకుంటే ఉంటే డిగ్రీ మాత్రమే వస్తుందని, సంస్కారం ఉంటేనే సేవ చేయగలమనే విషయాన్ని ఓటర్లు గమనించి ఫూట్ బాల్ గుర్తుపై ఓటు వేసి సర్పంచ్ గా నన్ను గెలిపించండి అని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్ పర్సన్ దుండిగల్ రాజేందర్, రేగ శ్రేణులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అసిస్టెంట్ కలెక్టర్ పట్టణంలో విస్తృత పర్యటన





**చర్చ:- అశ్వారావుపేట :**మూడు వారాలపాటు అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలో అసిస్టెంట్ కలెక్టర్ సౌరబ్ శర్మ విధులు నిర్వహించనున్నారు. ముందుగా మున్సిపల్ కార్యాలయంలో రికార్డులను పరిశీలించి కార్యనిర్వణపై అశ్వారావుపేట మున్సిపల్ కమిషనర్ నాగరాజుతో సంభాషించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. బుధవారం పట్టణంలో పర్యటించి దొంతికుంట చెరువు, మినీ క్రీడా ప్రాంగణం పలు ప్రదేశాలను పరిశీలించారు.
అనంతరం పట్టణంలోని పలు వార్డులలో పర్యటించి శానిటేషన్ పనుల నిర్వహణపై గ ృహ యజమానులతో మాట్లాడారు. ఇంటి పన్నుల చెల్లింపులు విషయమై అడిగి తెలుసుకున్నారు. అసిస్టెంట్ కలెక్టర్ సౌరబ్ శర్మ అశ్వారావుపేట మున్సిపాలిటీలో స్థానిక పరిపాలనపై మూడు రోజుల పాటు క్షుణ?ంగా పరిశీలించనున్నారు. అసిస్టెంట్ కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ నాగరాజు మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పండుగ సాయన్న ముదిరాజ్ వర్ధంతి వేడుకలు



**చర్చ, హుజురాబాద్,కరీంనగర్ :**హుజురాబాద్ పట్టణంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద బహుజన వీరుడు పండుగ సాయన్న ముదిరాజ్ గారి వర్ధంతి వేడుకలను బీసీ ఎస్సీ మైనార్టీ వర్గాల నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు నిర్వహించారు ఈ సందరరేగా ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ పండగ సాయన్న ముదిరాజ్ గారు 1860 ప్రాంతం నుండి 1900 కాలంలో అప్పటి నిజాం ప్రభుత్వ పాలనలో బడుగు బలహీన వర్గాల హక్కులను కాలరాస్తున్న నిరంకుశ పాలనను వ్యతిరేకించి జమిందారి దేశ్ముఖలకు వ్యతిరేకంగా పోరాడిన దీశాలి పండుగ సాయన్న ముదిరాజ్ గారని సంపన్న వర్గాలను కొల్లగొట్టి పేద వర్గాలకు పంచిన తెలంగాణ రాబిన్ హుడ్. సాయన్న ముదిరాజ్ అని వారు కొనియాడారు అంతేకాకుండా ప్రత్యేక బీసీ సామ్రాజ్యం కోసం సామాజిక న్యాయం దిశగా పోరాటాలు చేస్తూ బీసీలసామ్రాజ నిర్మాణానికి క ృషి చేశారు అని వారన్నారు ఈ కార్యక్రమంలో బిసి ఆజాది ఫెడరేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు చిలుకమారి శ్రీనివాస్ ముదిరాజ్ మహాసభ జిల్లా ఉపాధ్యక్షుడు కొలిపాక సమ్మయ్య ముదిరాజ్ హనుమాన్ టెంపుల్ చైర్మన్ కొలిపాక శంకరయ సొల్లు బాబు వేల్పుల రత్నం రిటైర్డ్ హెచ్ఎం జిల్లా దాసరి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు తులసి లక్ష్మణమూర్తి మైనార్టీ నాయకులు ఖలీద్ హుస్సేన్ మాజీ కౌన్సిలర్ ముక్కా రమేష్ ఇప్పకాయల సాగర్ ఉప్పు శ్రీనివాస్ కేఆర్ బిక్షపతి మంద 25వ వార్డు సభ్యులు న్యాయవాది కామణి సమ్మయ్య మమునూరు ప్రవీణ్ నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు ఎర్రబోజు నారాయణ అనగోని శ్రీనివాస్ బత్తుల మనోజ్ పివి జిల్లా సమితి సభ్యులు కుమారు గోపి కొ లిపాక శ్రీనివాస్ మ టేడ ప్రకాష్ తూం వెంకట్రెడ్డి జిల్లా సాధన కమిటీ అధ్యక్షుడు మరియు తదితరులు పాల్గొన్నారు

## డాక్టర్ ప్రభుదయాల్ సేవలకు రాష్ట్ర స్థాయి ప్రశంస



**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:**రామవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల గెజిటెడ్ హెచ్ఎం, నోడల్ అధికారి, కొత్తగూడెం మండల విద్యాశాఖ అధికారిగా నిజాయితీ, నిబద్ధతతో సేవలు అందించిన డాక్టర్ ప్రభుదయాల్కు రాష్ట్రస్థాయి గుర్తింపు లభించింది. గత ఆగస్టులో పదవీ విరమణ చేసిన ఆయన విద్యారంగానికి చేసిన సేవలను ప్రశంసిస్తూ తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి డా. యోగిత రానా (ఐఏఎస్) ప్రత్యేక లేఖ పంపించారు.సర్కారు పాఠశాల ఉద్ధరణ, మండల విద్యాశాఖ పనితీరును అగ్రస్థానంలో నిలుపడంలో దయాల్ చూపిన అంకితభావం అభినందనీయమని లేఖలో పేర్కొన్నారు. ఆయన రాస్తున్న విద్యా వ్యాసాలు, సూచనలు ఎంతో ఉపయుక్తంగా ఉన్నాయని, ముఖ్యాంశాలను స్వయంగా పరిశీలిస్తున్నట్లు రానా పేర్కొన్నారు.విద్యారంగానికై దయాల్ చేసిన నిస్వార్థ సేవలు అందరికీ స్ఫూర్తిదాయకమని ఆమె ప్రశంసించారు. ఇదిలా ఉండగా, దయాల్ కార్యాచరణపై పలువురు ఐఏఎస్ అధికారులు ఆయన సర్వీస్ రిజిస్టర్లో స్వహస్తాలతో ప్రశంసలు రాయడం అరుదైన ఘనతగా నిలిచింది. ఇది ఒక రికార్డు అని అధికారులు అన్నారు.

# రచ్చబండ కోటి సంతకాలు పురస్కరించుకున్న వైసిపి పార్టీ ముగింపు ర్యాలీ




చర్చ : కుకునూరు :ప్రతినిధి వైసీపీ పార్టీ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కోటి సంతకాలు పిలుపులో భాగంగా నేడు కొయ్యలగూడెం లో కోటి సంతకాల ర్యాలీలో భాగంగా కుక్కునూరు మండలం నుంచి మండల కన్వీనర్ తాండ్ర రాజేష్ ఆధ్వర్యంలో మండలంలోని వైసీపీ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో వాహనాలు లోబయలుదేరి కొయ్యలగూడెం చేరుకొని కోటి అంతకాల రచ్చబండ కార్యక్రమం పురస్కరించుకున్న నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు, జెట్టి గురునాథం, ర్యాలీ నిర్వహించారు. కోటి సంతకాల రచ్చబండ ర్యాలీ కార్యక్రమంలో కుక్కునూరు నుంచి మండల కన్వీనర్ తాండ రాజేష్, పోలవరం నియోజకవర్గం సోషల్ మీడియా కన్వీనర్ మల్లెల చంటి నాయుడు, కుకునూరు మండలం ఎస్సి సెల్ అధ్యక్షుడుచిలకా భాను ప్రసాద్, నాయకులు లాడే కుమారస్వామి, శ్రీను , వేల్పుల శ్రీను, నాయకులు కార్యకర్తలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# స్వతంత్ర అభ్యర్థి జోరుగా ప్రచారం



చర్చ:- హుస్నాబాద్ : మండలం లోనిమా లపల్లి గ్రామ లో హెూరు అందుకుంది ప్రచార జోరు మాలపల్లి గ్రామ స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిగా చిత్తారి గౌతమి పోటీ చేస్తున్న నన్ను ఆశీర్వదించండి అంటూ వాడవాడలా ఉంగరం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపిం చాలని మాల పల్లె గ్రామ ప్రజలను కోరారు. అలాగే నన్ను గెలిపిస్తే మాలపల్లి గ్రామం ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని తెలిపారు. అభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు. సర్పంచికి పోటీ చేస్తున్న నన్ను ఆశీర్వదించండి అంటూ వాడవాడలా ఉంగరం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో మాలపల్లి గ్రామ సర్పంచ్ గా గెలిపించంలి అని చిత్తారి గౌతమి మురళి తెలిపారు.నేను మన మాలపల్లి గ్రామంలోని సర్పంచ్ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న నన్ను ఆశీర్వదించండి అంటూ ఊరు బాగు కోసం అన్ని విధాలుగా కృషి చేస్తా నన్నారు. వీరి వెంట మాలపల్లె గ్రామ ప్రజలు ప్రతి ఇంటికి తిరుగుతూ ఉంగరం గుర్తుకు ఓటు వేసి చిత్తారి గౌతమిని అత్యధిక మెజారిటీతో గెలిపించండి అంటూ ప్రతి ఇంటికి తిరి గారు.సమస్యాత్మక వ్యక్తుల కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకోవాలి : ఎస్పీ రోహిత్ రాజు

## కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసు అధికారులతో పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసిన ఎస్పీ




చర్చ, భద్రాద్రి కొత్తగూడెం :జిల్లా ఎస్పీ రోహిత్ రాజు బుధవారం నాడు ఎస్పీ కార్యాలయంలో కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీస్ అధికారులతో సమావేశమయ్యారు. పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో సమస్య ఆత్మక వ్యక్తులను గుర్తించి వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా సబ్ డివిజన్లోని పోలీస్ స్టేషన్ల పరిధిలోని పంచాయతీల వారీగా ప్రస్తుత పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు.ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకునే విధంగా ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద బందోబస్తు విధులను నిర్వర్తించే అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.ఎన్నికల నియమాలని కచ్చితంగా పాటించాలని సూచించారు.ఏవైనా సమస్యలు తలెత్తితే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఓటర్లను ప్రోలోపు పెట్టే విధంగా ప్రవర్తించే వ్యక్తులపై ఎన్నికల నియమావళి ప్రకారం కేసులు నమోదు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పి రెహమాన్,2టౌన్ సీఐ ప్రతాప్,జూలూరుపాడు సీఐ శ్రీలక్ష్మి,చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సైలు రమణా రెడ్డి,రవి,రమాదేవి,జయసింహారెడ్డి, శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# సమస్యల పరిస్కారమే సిపిఐ ప్రధాన ఎజెండా

- సిపిఐని గెలిపించి అభివృద్ధికి అండగా నిలవండి
- పారదర్శక పాలన సిపిఐతోనే సాధ్యం
-సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని





చర్చ,చుంచుపల్లి/లక్ష్మీదేవిపల్లి : ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటిపరిస్కారంకోసం కృషిచేయడమే సిపిఐ ప్రధాన ఎజెండా అని, సిపిఐ ప్రజాప్రతినిధుల లక్ష్యమని కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. గ్రామపంచాయతి ఎన్నికలను పురస్కరించుకొని బుధవారం చుంచుపల్లి మండల పరిధిలోని పెనుబల్లి, పెనగడప, అంబెద్కర్ నగర్ గ్రామపంచాయతీల్లో, లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని శేషగిరినగర్, తెలగారమవరం, హేమచంద్రాపురం, గడ్డిగుట్ట గ్రామపంచాయతీల్లో విస్తృతంగా పర్యటించి అభ్యర్థులకు, పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్బంగా జరిగిన సమావేశాల్లో కూనంనేని మాట్లాడుతూ గ్రామాల్లో పారదర్శక పాలనా సిపిఐ ప్రజాప్రతినిధులతోనే సాధ్యమని, ప్రజలకు వెన్నంటి ఉండేది సిపిఐ ప్రజా ప్రతినిధులేనన్నారు. ప్రజల్లో మమేకమై గ్రామస్వపరిపాలన కోసం సిపిఐ బలపర్చిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. గడిచిన రెండేళ్లలో ప్రభుత్వంతో కొట్లాడి వివిధ పథకాల్లో నిధులు రాబట్టి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేశామని, ప్రజాసమస్యలు పరిష్కరించగలిగామన్నారు. ప్రతి పథకాన్ని గ్రామీణ పేదలగడప చేర్చే బాధ్యతాయుత పాలనకు కమ్యూనిస్టు పార్టీ బలపర్చిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

# జడ్పీ సీఈవోకు గాయాలు..



చర్చ,వేములవాడ: మొదటి విడత పంచాయతి ఎన్నికల సందర్భంగా వేములవాడలో పోలింగ్ డిస్ట్రిబ్యూషన్ ఏర్పాట్ల పర్యవేక్షణకు వచ్చిన రాజన్న సిరిసిల్ల జిల్లా జెడ్పీ సిఇఓ వినోద్ కుమార్ డిస్ట్రిబూషన్ కేంద్రం వద్ద అదుపు తప్పి కిందపడ్డారు.దీంతో అతని తలకు గాయాలయ్యాయి.అక్కడున్న సిబ్బంది అయనను స్థానిక ఆసుపత్రికి తరలించారు.

# కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో గ్రామ పంచాయతీ ఎన్నికలకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు: సీపీ గౌష్ ఆలం




చర్చ :- కరీంనగర్ :?కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో డిసెంబర్ 11, 2025న జరగనున్న మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో, నిష్పక్షపాతంగా నిర్వహించడానికి పటిష్ట భద్రతా చర్యలు చేపట్టినట్లు పోలీస్ కమిషనర్ (సీపీ) శ్రీ గౌస్ ఆలం తెలిపారు. ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం అనంతరం, ఆయన ఎన్నికల బందోబస్తు ప్రణాళిక వివరాలను వెల్లడించారు.

■ **ఎన్నికల వివరాలు:**

మొదటి విడత మండలాలు (5): గంగాధర, చొప్పదండి, రామడుగు, కొత్తపల్లి, కరీంనగర్ రూరల్.
గ్రామ పంచాయతీలు: 92
మొత్తం పోలింగ్ కేంద్రాలు: 866

■ **ముఖ్య భద్రతాంశాలు:**

**సున్నిత/సమస్యాత్మక కేంద్రాలు:** గత సంఘటనల ఆధారంగా గుర్తించిన సున్నితమైన పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు బలగాలను మోహరించడంతో పాటు, వెబ్ కాస్టింగ్ లేదా మైక్రో అబ్జర్వర్లను ఏర్పాటు చేస్తున్నారు.

**బలగాల మోహరింపు:** ప్రతి పోలింగ్ స్టేషన్‌లో స్టాటిక్ పోలీసు పార్టీ, మరియు ప్రతి మార్గంలో (రూట్) రూట్ మొబైల్ పార్టీ ఉండేలా ప్రణాళిక రూపొందించారు.

**స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్:** ఎన్నికలు జరిగే ప్రతి మండలానికి ఒక ఏసీపీ స్థాయి అధికారిని ఇన్‌చార్జిగా నియమించి, వారి అధీనంలో స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్‌ను కేటాయించారు. ఈ ఫోర్స్‌లో స్పెషల్ యాక్షన్ టీమ్ పోలీసులు పూర్తి స్థాయి రైట్ గేర్‌తో సిద్ధంగా ఉంటారు.

**నిషేధాజ్ఞలు:** శాంతిభద్రతల పరిరక్షణ కోసం భారతీయ నాగరిక్ సురక్ష సంహిత లోని సెక్షన్ 163 కింద నిషేధాజ్ఞలను విధిస్తూ సీపీ ఉత్తర్వులు జారీ చేశారు.

**పోలింగ్ కేంద్రం నిబంధనలు:** పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో 100 మీటర్ల వరకు ప్రచారం, పార్టీ చిహ్నాలు, గుంపుల గుమికూడింపులు పూర్తిగా నిషేధం. పోలింగ్ స్టేషన్‌లో మొబైల్ ఫోన్లు మరియు ప్రచార సామగ్రి అనుమతించబడవని పేర్కొన్నారు.

■ **పోలీస్ సిబ్బంది కేటాయింపు:**

మొదటి విడత ఎన్నికల బందోబస్తు కోసం దాదాపు 782 మంది పోలీసు సిబ్బందిని వినియోగిస్తున్నట్లు సీపీ తెలిపారు. ఇందులో 06 ఏసీపీలు, 19 ఇన్స్పెక్టర్లు, 40 ఎస్సైలు, 34 హెడ్ కానిస్టేబుల్స్, 392 కానిస్టేబుళ్ళు, 47 స్పెషల్ యాక్షన్ టీమ్ పోలీసులు, 144 హోంగార్డ్స్ మరియు 100 మంది బెటాలియన్ స్పెషల్ పోలీసులు ఉన్నారు.

■ **కమ్యూనికేషన్ నిఘా:**



సమాచారం వేగంగా చేరవేసేందుకు 5 మండలాల్లో అదనంగా రిపీటర్, బేస్ సెట్లను ఏర్పాటు చేసి, వైర్ లెస్ కమ్యూనికేషన్‌ను పూర్తి సంసిద్ధంగా ఉంచారు. పోలింగ్ పూర్తయిన తర్వాత బ్యాలెట్ బాక్స్‌లను రిసీవింగ్ సెంటర్లకు తరలించే ప్రక్రియ కట్టుదిట్టమైన భద్రతల మధ్య, పోలీసుల నిరంతర నిఘాలో జరుగుతుందని సీపీ వివరించారు.

■ **విజయోత్సవ ర్యాలీలపై నిషేధం:**

ఎన్నికల అనంతరం అదేరోజు ఎలాంటి విజయోత్సవ ర్యాలీలు నిర్వహించడం పూర్తిగా నిషేధం అని సీపీ స్పష్టం చేశారు.
సీపీ గౌస్ ఆలం ఎన్నికలు ప్రశాంతంగా, విజయవంతంగా ముగిసేందుకు ప్రజలు మరియు రాజకీయ పార్టీల ప్రతినిధులు పోలీసు అధికారులకు పూర్తిగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# గ్రామ పంచాయితీ ఎన్నికలకు పోలీస్ శాఖ పకడ్బందీ ఏర్పాట్లు..

- శాంతియుత వాతావరణంలో ఎన్నికల నిర్వహణ..
- రామగుండం సిపి అంబర్ కిషోర్ ఝా వెల్లడి.



చర్చ,గోదావరిఖని:మొదటి విడత పంచాయితీ ఎన్నికల సందర్భంగా శాంతి యుత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు పోలీసు శాఖ సిద్దంగా ఉన్నట్లు సిపి అంబర్ కిషోర్ ఝా పేర్కొన్నారు.రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి పెద్దపల్లి జోన్‌లో మొదటి విడతగా కాల్వ శ్రీరాంపూర్, కమాన్ పూర్, రామగిరి, మంథని, ముత్తారం ఐదు మండలాలలో 95 గ్రామపంచాయతీలు 685 పోలింగ్ కేంద్రాలలో, 135 పోలింగ్ లొకేషన్స్ ఉన్నట్లు తెలిపారు. మంచిర్యాల జోన్ పరిధిలో దండేపల్లి, జన్నారం, లక్షెట్టిపేట నాలుగు మండలాలలో 81 గ్రామపంచాయతీలు, 514 పోలింగ్ కేంద్రాలలో,143 పోలింగ్ లొకేషన్స్ ఉన్నాయన్నారు.మొత్తం రామగుండము పోలీస్ కమిషనరేట్ పరిధి లో 1712 పోలింగ్ కేంద్రాలలో సాధారణ పోలింగ్ కేంద్రాలు- 1174, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు- 538 ఉన్నట్లు తెలిపారు.పోలింగ్ సందర్భంగా ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, అల్లర్లు, గొడవలు జరగకుండా బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. పెద్దపల్లి జోన్ పరిధిలో గోదావరి బ్రిడ్జి , ఎక్లాస్ పూర్, దుబ్బపల్లి ,గుంపుల వద్ద, మంచిర్యాల జోన్ పరిదిలో పారుపల్లి ఎక్స్ రోడ్,తాండూర్ ఐబి,ఇందన్నపల్లి ,గూడెం ,ఇందారం వద్ద చెక్ పోస్టులు ఏర్పాటు చేసి నిఘా వ్యవస్థ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఎన్నికల కోడ్ అమలైన రోజు నుండి మూడు కేసులలో 6,84,910 లక్షలు సిజ్ చేసినట్లు తెలిపారు.8,57,553 విలువ 1323 లీటర్ల లిక్కర్ సీజ్ చేసి 200 కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.
87,000 విలువగల 1750 గ్రాముల గంజాయిని సీజ్ చేసి మూడు కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. 30 వేల విలువగల 17 క్వింటాళ్ల పిడిఎస్ రైస్ సిజ్ చేసి ఒక కేసు నమోదు చేసినట్లు తెలిపారు. కమిషనరేట్ పరిధిలో 357 కేసులలో 781 మందిని బైండోవర్ చేసినట్లు తెలిపారు.
ఇద్దరిపై పై ఎన్నికల నియమావళి ఉల్లంఘున నేపథ్యంలో కేసు నమోదు చేసినట్లు తెలిపారు. కమీషనరేట్ పరిధిలో 35 గన్నులకు లైసెన్సులు ఉండగా 34 గన్స్ డిపాజిట్ చేసినట్లు తెలిపారు.ఎన్నికల బందోబస్తు నేపథ్యంలో ఇద్దరు డీసీపీలు, ఆరుగురు ఏసీపీ లు, ముప్పైమంది సిఐలు,ఎస్ ఐ లు 95, ఏఎస్ ఐ ,హెడ్ కానిస్టేబుల్ 270, కానిస్టేబుల్ 520, హెూం గార్డ్స్ 240, ఏర్ సిబ్బంది 170, %ు౼% టీమ్స్ 72, మిగతా సిబ్బంది 200, సుమారు 1600 మంది సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.ఎన్నికల ప్రక్రియ సజావుగా కొనసాగేందుకు అవసరమైన అన్ని భద్రతా చర్యలు తీసుకుంన్నామని తెలిపారు. కంట్రోల్ రూమ్, క్విక్ రెస్పాన్స్ టీమ్స్, సమస్యత్మక పోలింగ్ కేంద్రాల వద్ద స్ట్రైకింగ్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్‌లు సిద్ధంగా ఉన్నాయని, పోలీస్ పికెట్‌లు, మొబైల్ పెట్రోలింగ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గుంపులుగా తిరగడం, గొడవలకు, బెదిరింపులకు, దాడులకు పాల్పడటం, డబ్బు, మద్యం, బహుమతుల పంపిణీ, ఓటర్లను ప్రభావితం చేసే చర్యలకి పాల్పడటం ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు శాంతియుతంగా, ధైర్యంగా స్వేచ్ఛయుత వాతావరణం లో తమ ఓటు హక్కు వినియోగించుకునేందు పకడ్బందీగా ఏర్పాట్లు చేసినట్లు సిపి తెలిపారు.

# మొదటి విడత పంచాయతీ ఎన్నికల జరిగే మండలాల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



చర్చ: మంథని:పంచాయతీ ఎన్నికల్లో నిబంధనల ప్రకారం ఎన్నికల సిబ్బంది తమ విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.బుధవారం మొదటి విడత పోలింగ్ జరిగే మంథని, ముత్తారం, రామగిరి, కమాన్ పూర్, కాల్వశ్రీరాంపూర్,మండలాల లోని డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,మొదటి విడత పంచాయతీ ఎన్నికలు నేపథ్యంలో సిబ్బంది శిక్షణ కార్యక్రమాల్లో చెప్పిన విధంగా నిబంధనలు పాటిస్తూ తమ విధులను నిర్వహించాలని తెలిపారు. విదుల పట్ల ఎలాంటి అలసత్వం ఉండకూడదని స్పష్టం చేశారు. నిబంధనలు అతిక్రమిస్తూ విధులు నిర్వహిస్తే చర్యలు తప్పవన్నారు.ఎక్కడ ఎటువంటి వివాదాలు లేకుండా సజావుగా ఎన్నికలు జరిగేలా చూడాలని,ఎలాంటి లోటుపాట్లు, గందరగోళానికి తావులేకుండా సిబ్బందికి పోలింగ్ సామాగ్రిని పక్కాగా అందించాలని, చెక్ లిస్టు ఆధారంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి అందినదా, లేదా అన్నది జాగ్రత్తగా పరిశీలించుకోవాలని అన్నారు.
పోలింగ్ సిబ్బందితో పాటు ఓటింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు నిర్వహించే పోలీసు సిబ్బందిని తరలించేందుకు సిద్ధంగా ఉంచిన వాహనాలను పరిశీలించి, సకాలంలో నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది చేరుకునేలా పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ సామాగ్రి, ప్రత్యేకించి బ్యాలెట్ పేపర్లు తరలించే సమయంలో తప్పనిసరిగా సాయుధ పోలీసులతో కూడిన బందోబస్తు ఉండాలని తెలిపారు.
ఎన్నికల విధిని నిర్వహించే సిబ్బందికి గ్రామ పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శు లు, ఎంపిడిఓ లు అవసరమైన తాగునీటి వసతి, వైద్య శిబిరం, అల్పాహారం, భోజన వసతి, ఎలక్ట్రిసిటీ, వాహనాలు ఇతర అన్ని వసతులు కల్పించాలని ఆదేశించారు.అనంతరం మంథని పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించారు.
కలెక్టర్ వెంట ఏసిపి రమేష్, జడ్పీ సీఈవో నరేందర్, ఆర్డీవోలు గంగయ్య,సురేష్ ,ఎంపీడీవో లు, ఎం.పి.ఓ.లు,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సంఘం వెంకట పుల్లయ్య పుట్టినరోజు సందర్భంగా రామవరం హైస్కూల్‌లో మొక్కలు నాటి ప్రకృతి ప్రేమికులు



చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:రవాణా శాఖ మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్‌గా, ప్రకృతి హరిత దీక్ష గౌరవ అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా, టీజీవోస్ జిల్లా అధ్యక్షుడిగా సేవలందిస్తున్న సంఘం వెంకట పుల్లయ్య పుట్టినరోజు సందర్భంగా రామవరం హైస్కూల్ ఆవరణలో మొక్కలు నాటారు.
ఈ కార్యక్రమంలో ప్రకృతి హరిత దీక్ష కుడు మొక్కల రాజశేఖర్, ప్రకృతి హరిత దీక్ష కురాలు నైనిక రజువా, కాంగ్రెస్ నాయకుడు బత్తిని రాజశేఖర్, విద్యార్థులు పాల్గొన్నారు.తనూజ పుట్టిన రోజు1989వ రోజు మొక్క నాటిన కె.ఎన్. రాజశేఖర్‌హైదరాబాద్ సీనియర్ జర్నలిస్టు రవికుమార్ ,ప్రసన్నల కుమార్తె తనూజ పుట్టిన రోజును పురస్కరించుకొని రామవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ప్రతిరోజూ మొక్కలు నాటే 1989వ రోజుగా ప్రకృతి హరిత దీక్ష కుడు కె.ఎన్. రాజశేఖర్ సపోటా మొక్కను నాటారు.నిరంతర హరిత సేవలకు గుర్తింపుగా ప్రధాని నరేంద్ర మోడీ నిర్వహించిన 114వ మన్ కీ బాత్ కార్యక్రమంలో రాజశేఖర్‌కు ప్రత్యేక ప్రశంసలు లభించిన విషయం తెలిసిందే.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యువ నాయకుడు బత్తిని రాజశేఖర్, నైనిక రజువా, విద్యార్థులు పాల్గొన్నారు."ఏక్ పెడ్ మా కే నామ్" రాజశేఖర్ పిలుపు
ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ:
"ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభించిన 'ఏక్ పెడ్ మా కే నామ్' కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ అమ్మ పేరు మీద ఒక మొక్క నాటాలి. పుట్టినరోజులు,
పెళ్లివార్షికోత్సవాలు, శుభకార్యాలలో తప్పనిసరిగా మొక్కలు నాటాలి" అని పిలుపునిచ్చారు.
తనూజ పుట్టిన రోజున తాతయ్య సుబ్బరాయుడు,
నానమ్మ లలిత,నాన్న రవికుమార్,
అమ్మ ప్రసన్న,అన్నయ్య నికిల్
శుభాకాంక్షలు తెలిపారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రంలోప్రభుత్వ నిర్లక్ష్యం



**చర్చ:- అక్కన్నపేట్: బుధవారం రోజున :** అక్కన్నపేట్ మండలం మల్లం పల్లి గ్రామం లో కొనుగోలు కేంద్రం లో ఉన్న ధాన్యాన్ని భి ఆర్ యస్ పార్టీ ఆధ్వర్యంలో పరిశీలించడం జరిగింది

దాన్యం కొనుగోళ్ల లో ప్రభుత్వ నిర్లక్ష్యం వలన రైతులు ఇబ్బందులు పడుతున్నారు తరుగు పేరిట రైతు లను దోపిడీ చేస్తున్న మిలర్స్ యాజమానులు.రైతులను మిలర్స్ యాజమానులు దోపిడీ చేస్తున్న ప్రభుత్వనికి పట్టింపు లేదు

దాన్యం కొనుగోలు జరిగిన రోజుల కొద్దీ కొనుగోలు కేంద్రం లోనే ధాన్యం బ్యాగులు బి ఆర్ యస్ పార్టీ హుస్నాబాద్ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున రెడ్డి రైతులు అనేక పెట్టుబడులు పెట్టి కష్ట నష్టాల తో కొద్దీ పాటి ధాన్యం పంట పండించుకొని అమ్ముకుందాం అని కొనుగోలు కేంద్రానికి పోతే కొనుగోలు కేంద్రం లో రైతులు అనేక అవస్తాలు పడుతున్నారు కొనుగోలు కేంద్రం లో అధికారులు తేమ శాతం మరియు తాలు పేరిట అనేక కొరివిలు పెట్టడం తో రోజుల తరబడి కొనుగోలు కేంద్రం లోనే రైతులు గడుపాల్సి వస్తుంది ధాన్యానికీ తాలు మరియు తేమ శాతం వచ్చిన తరువాత ధాన్యాన్ని సంచులు నిప్పి కంటాలు పెట్టిన తరువాత రైస్ మిలర్స్ ధాన్యాన్నితీసుకోకపోవడం తో దాదావు పది పది హేను రోజులు కొనుగోలు కేంద్రం లోనే నిలిచి పోతున్నాయి దీనివలన మార్కెట్ కొనుగోలు కేంద్రం లోనే రైతులు కాలం గడుపాల్సి వస్తుంది మరోపక్క కోద్ధి పాటి ధాన్యాన్ని మిలర్స్ యజమానులు తీసుకున్న తరుగు పేరిట ఇష్ట రాజ్యాంగ రైతులను దోపిడీ చేస్తున్నారు కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకొని తిరుగడం తప్ప రైతులకు మేలు చేసింది ఏమి లేదు ధాన్యం కొనుగోళ్ల లో రైతులు ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వం ఏమి చేస్తుంది అని ప్రశ్నినిస్తున్నాం రైతులను దోపిడీ చేసిన మిలర్స్ పై చర్యలు తీసుకొనే దమ్ము ప్రభుత్వనికి లేదు కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం ప్రచారం కోసమే ఆరాటపడుతుంది తప్ప రైతులను పట్టించుకునే పరిస్థితి లేదు కనీసం ఇప్పటికై ప్రభుత్వం పట్టించుకోని రైతుల బాధలు పట్టించుకోని న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నాం లేకుంటే రైతుల పక్షాన నిలబడి బి ఆర్ యస్ పార్టీ పోరాడుతుంది అని తెలుపుతున్నాం ఈ కార్యక్రమం లో బి ఆర్ యస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున రెడ్డి పార్టీ నాయకులు శ్యామ్ పాల్గొన్నారు.

# టూత్‌బ్రష్‌ల గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాల్సిన విషయాలివే

అందమైన దంతాల వరుస కావాలన్నా.. దంతాలు మిల మిలలాడుతూ మెరవాలన్నా.. ఎవరైనా ఏం చేయాలి? దంతాలను సరిగ్గా తోమాలి. శుభ్రం చేసుకోవాలి. అంతే..! కానీ ప్రపంచ వ్యాప్తంగా దాదాపు అధిక శాతం మంది దంతాలను సరిగ్గా తోమడం లేదట. నిత్యం రెండు సార్లు దంతధావనం చేయాలని డెంటిస్టులు చెబుతున్నా, కనీసం ఒక్కసారి తోమినప్పుడు కూడా దంతాలను ఎవరూ సరిగ్గా శుభ్రం చేసుకోవడం లేదట. దీని వల్ల అనేక దంత సమస్యల బారిన పడాల్సి వస్తుందని వారు అంటున్నారు. ఈ క్రమంలో దంత సంరక్షణ కోసం ఉపయోగించే టూత్‌బ్రష్ పట్ల కూడా కొన్ని విషయాలు తప్పనిసరిగా తెలుసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.సాఫ్ట్ బ్రిజిల్స్ ఉంటేనే..సాఫ్ట్ బ్రిజిల్స్ ఉన్న టూత్ బ్రష్‌లను మాత్రమే వాడాలి. ఎందుకంటే హార్డ్ బ్రిజిల్స్ దంతాలకు, చిగుళ్లకు హాని కలిగిస్తాయి. కాబట్టి సాఫ్ట్, అల్ట్రా సాఫ్ట్ అని రాసి ఉన్న టూత్‌బ్రష్‌లను మాత్రమే వాడాలి. కనీసం 3, 4 నెలలకోసారి అయినా టూత్ బ్రష్‌లను మార్చాలి. లేదంటే వాటిలో బాక్టీరియా పెరిగిపోయి అవి నేరుగా మన జీర్ణాశయంలోకి వెళ్లి ఇతర అనారోగ్య సమస్యలను కలిగిస్తాయి. అయితే ఫ్లూ జ్వరం, దగ్గు, జలుబు వంటివి వచ్చినప్పుడు కూడా టూత్‌బ్రష్‌లను మార్చాలి. ఎందుకంటే అవి తగ్గాక కూడా బాక్టీరియా ఆ బ్రష్‌లలో అలాగే ఉంటుంది. దీంతో మళ్లీ మనకు ఆ అనారోగ్యాలు కలిగేందుకు అవకాశం ఉంటుంది. చాలా మందికి టూత్‌బ్రష్‌లను బాత్‌రూంలలో పెట్టడం అలవాటు. అయితే ఆ అలవాటును ఇప్పుడైనా మానండి. ఎందుకంటే



బాత్‌రూంలలో ఉండే హానికరమైన బాక్టీరియా మన టూత్‌బ్రష్‌ల పైకి సులభంగా చేరుతుంది. దీని వల్ల కూడా మన ఆరోగ్యం చెడిపోయేందుకు అవకాశం ఉంటుంది. కాబట్టి వాష్‌రూంలలో టూత్‌బ్రష్‌లను ఉంచకూడదు.

ఇతరుల టూత్ బ్రష్‌లతో కలిపి..ఒకే బాక్స్‌లో అన్ని టూత్‌బ్రష్‌లను కూడా ఉంచకూడదు. లేదంటే ఇతరుల బ్రష్‌లలో ఉండే బాక్టీరియా మన బ్రష్‌లపై కూడా చేరేందుకు అవకాశం ఉంటుంది. మన నోట్లో ఎల్లప్పుడూ 200 నుంచి 500 రకాల బాక్టీరియా నివాసం ఉంటుందట. దీన్ని నివారించాలంటే రోజుకి కనీసం 2 సార్లు, ప్రతి సారి 2 నిమిషాల పాటు దంతాలను తోముకోవాలట. అలా తోముకోకపోతే బాక్టీరియా మొత్తం అలాగే ఉండి నోటి దుర్వాసన, దంత క్షయం వంటి సమస్యలు వస్తాయి. టూత్‌బ్రష్‌పై ఎలాంటి క్యాప్ ఉంచకూడదు. దీని వల్ల బ్రిజిల్స్‌పై బాక్టీరియా వృద్ధి చెందుతుంది. ఇది మన దంతాలకు సమస్యలను కలగజేస్తుంది. ఇక ఓ సంస్థ చేపట్టిన సర్వే ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రజల్లో అధిక శాతం మంది నిత్యం 45 నుంచి 70 సెకండ్లలోపే దంతాలను తోమడం ముగించేస్తారని తేలింది. కానీ తప్పనిసరిగా 2 నిమిషాల పాటు దంతాలను తోమాల్సిందేనని దంత వైద్యులు చెబుతున్నారు.ఆ రంగుల్లో ఉండే వాటినే..ఇక పురుషుల కంటే మహిళలే ఎక్కువ సేపు దంతాలను శుభ్రం చేసుకుంటారని కూడా సర్వేలు చెబుతున్నాయి. అలాగే 1959లో అమెరికాలో మొదటిసారిగా ఎలక్ట్రిక్ టూత్‌బ్రష్‌ను తయారు చేశారు. 1850వ సంవత్సరం వరకు టూత్‌పౌడర్‌నే ఎక్కువగా ఉపయోగించేవారు. టూత్‌పేస్ట్‌లు అప్పుడు లేవు. కాగా కోల్గేట్ సంస్థ 1873లో తొలిసారిగా టూత్‌పేస్ట్‌ను తయారు చేసింది. అప్పుడు ఆ సంస్థ దాన్ని జార్‌లలో అందించేది. అనంతరం 1890లో ఇప్పుడున్న మాదిరిగా అప్పుడు ట్యూబ్‌లు వచ్చాయి. అప్పటి నుంచి ట్యూబ్‌లలోనే టూత్‌పేస్ట్‌ను అందిస్తున్నారు. ఇక 1945 వరకు టూత్‌పేస్ట్‌లలో సబ్బు ప్రధాన పదార్థంగా ఉండేది. సోడియం లారైల్ సల్ఫేట్ అనే రసాయనాన్ని అప్పుడు సబ్బుకు బదులుగా టూత్‌పేస్ట్‌లలో వాడడం మొదలుపెట్టారు. 1956లో ఫ్లోరైడ్‌తో కూడిన మొదటి టూత్‌పేస్ట్‌ను తయారు చేశారు. ఇక బ్లూ, రెడ్ రంగుల్లో ఉండే టూత్‌బ్రష్‌లను ప్రజలు ఎక్కువగా కొనుగోలు చేస్తున్నారని సర్వేలు చెబుతున్నాయి.

# విటమిన్ ఇ మనకు ఎందుకు అవసరం రోజుకు ఎంత కావాలి

విటమిన్లు అనగానే చాలా మంది ఎ, బి, సి, డి విటమిన్లను గుర్తుకు తెచ్చుకుంటారు. కానీ ఇవే కాదు, ఇంకా అనేక విటమిన్లు మనకు కావల్సి ఉంటాయి. వాటిల్లో విటమిన్ ఇ కూడా ఒకటి. ఎ, డి విటమినల్లాగే విటమిన్ ఇ కూడా కొవ్వుల్లో కరుగుతుంది. కనుక విటమిన్ ఇ మన శరీరానికి లభించాలంటే శరీరంలో తగినంత కొవ్వు ఉండాలి. లేదా కొవ్వు పదార్థాలతో కలిపి దీన్ని తీసుకోవాల్సి ఉంటుంది. దీని వల్ల విటమిన్ ఇ ని శరీరం సులభంగా శోషించుకుంటుంది. ఇక విటమిన్ ఇ వాస్తవానికి విటమినే అయినప్పటికీ ఇది యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలను కలిగి ఉంటుంది. కనుక మనకు ఇది రెండు విధాలుగా లాభాలను అందిస్తుంది. ఓ వైపు విటమిన్ ఇ గా పనిచేస్తూనే మరోవైపు యాంటీ ఆక్సిడెంట్ ప్రయోజనాలను అందిస్తుంది. ఇక విటమిన్ ఇ వల్ల మన శరీరం అనేక జీవక్రియలను సక్రమంగా నిర్వహిస్తుంది. అలాగే ఇది లోపిస్తే పలు లక్షణాలు, సంకేతాలను మన శరీరం తెలియజేస్తుంది.విటమిన్ ఇ మనకు చాలా స్వల్ప మోతాదులో అవసరం అవుతుంది. కానీ ఇది అనేక రకాల పనులను నిర్వర్తిస్తుంది. విటమిన్ ఇ వల్ల వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు. ముఖ్యంగా వృద్ధాప్యంలో వచ్చే మతిమరుపు లేదా అల్జీమర్స్ రాకుండా ఉండాలంటే విటమిన్ ఇ ఉండే ఆహారాలను రోజూ తినాలి. విటమిన్ ఇ వల్ల మూత్ర పిండాల పనితీరు మెరుగు పడుతుంది. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. రక్త నాళాల్లో కొవ్వు గడ్డ కట్టకుండా ఉంటుంది. దీంతో హార్ట్



ఎటాక్‌లు రాకుండా నివారించవచ్చు. అలాగే మెదడు పనితీరుకు, మెదడు యాక్టివ్‌గా ఉండేందుకు, ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరిగేందుకు, చర్మాన్ని సంరక్షించేందుకు, పురుషుల్లో ఉండే నపుంసకత్వ సమస్యను తగ్గించేందుకు, శిరోజాలను ఆరోగ్యంగా ఉంచేందుకు కూడా విటమిన్ ఇ మనకు సహాయం చేస్తుంది.విటమిన్ ఇ లోపిస్తే..విటమిన్ ఇ లోపిస్తే మెదడు పనితీరు మందగిస్తుంది. మతిమరుపు పెరుగుతుంది. ఏకాగ్రత, జ్ఞాపకశక్తి తగ్గుతాయి. యాక్టివ్‌గా ఉండలేరు. చురుకుదనం పోతుంది. ఆలోచనా శక్తి సన్నగిల్లుతుంది. చర్మం పొడిగా మారుతుంది. ఇన్‌ఫెక్షన్లు, దురదలు వస్తాయి. శిరోజాలు చిట్లిపోయి అందవిహీనంగా మారుతాయి. నాడీ మండల వ్యవస్థ పనితీరు తగ్గిపోతుంది. నాడులు లేదా కండరాల నొప్పులు తరచూ వస్తుంటాయి. కొందరికి నీరసంగా ఉండి బలహీనంగా మారుతారు. చిన్న పని చేసినా అలసిపోతారు. కొందరికి గుండె కండరాలపై భారం పడి హార్ట్ ఎటాక్ వచ్చే చాన్స్ ఉంటుంది. కండరాలు క్షీణిస్తాయి. చిన్నారులు అయితే చదువుల్లో వెనుకబడతారు. కొందరికి కంటి చూపు మందగిస్తుంది. రాత్రి పూట రేచీకటి వచ్చే అవకాశాలు ఉంటాయి.ఎంత అవసరం, ఏమేం తినాలి..?విటమిన్ ఇ వయస్సును బట్టి రోజుకు అవసరం అయ్యే పరిమాణం మారుతుంది. అప్పుడే పుట్టిన శిశువుల నుంచి 6 నెలల వయస్సు ఉన్నవారికి రోజుకు 3 మిల్లీగ్రాముల విటమిన్ ఇ అవసరం అవుతుంది. అలాగే 6 నుంచి 12 నెలల వయస్సు ఉంటే. 4 మిల్లీగ్రాములు, 1 నుంచి 3 ఏళ్ల లోపు వారికి 6 మిల్లీగ్రాములు, 4 నుంచి 10 ఏళ్ల వయస్సు వారికి 7 మిల్లీగ్రాములు, ఆ పైన వయస్సు ఉండే వారికి రోజుకు 10 మిల్లీగ్రాముల మేర విటమిన్ ఇ అవసరం అవుతుంది. ఇక విటమిన్ ఇ లోపం ఉన్నవారు డాక్టర్ సూచన మేరకు మందులను వాడుకోవచ్చు. అలాగే పలు ఆహారాలను తింటున్నా కూడా ఉపయోగం ఉంటుంది. పొద్దుతిరుగుడు విత్తనాలు, గుమ్మడి విత్తనాలు, బాదంపప్పు, జీడిపప్పు, పిస్తా, వాల్ నట్స్, పల్లీలు, సోయాబీన్స్, లభిస్తుంది.

# ఏ సీజన్‌లో అయినా సరే రోజూ తీసుకోవాల్సిన ఔషధం..



సాబుదానా లేదా సగ్గుబియ్యం గురించి అందరికీ తెలిసిందే. సాధారణంగా దీన్ని చాలా మంది తీపి వంటకాల తయారీలో ఉపయోగిస్తారు. దీంతో పాయసం లేదా పరమాన్నం వంటివి చేస్తారు. అయితే సగ్గు బియ్యం వాస్తవానికి ఒక ప్రాసెస్ చేయబడిన ఆహారం. అయినప్పటికీ ఇది ఆరోగ్యకరమైనదే అని చెప్పవచ్చు. దీన్ని కర్ర పెండలం చెట్టుకు చెందిన దుంపల నుంచి తయారు చేస్తారు. అందువల్ల ఇది పూర్తిగా ఆరోగ్యకరమైనదే. ఆయుర్వేదంలోనూ సగ్గుబియ్యానికి ఎంతో ప్రాధాన్యత కల్పించారు. దీంతో పలు ఔషధాలను కూడా తయారు చేస్తారు. సగ్గు బియ్యాన్ని తీసుకోవడం వల్ల అనేక లాభాలు కలుగుతాయి. దీన్ని పాయసం లేదా జావగా తయారు చేసి తీసుకుంటారు. ఇది మనకు అనేక ప్రయోజనాలను అందిస్తుంది. పలు వ్యాధులను నయం చేసేందుకు సహాయం చేస్తుంది.సగ్గుబియ్యంలో పిండి పదార్థాలు అధికంగా ఉంటాయి. కనుక దీంతో జావ తయారు చేసి తాగితే శరీరానికి తక్షణ శక్తి లభిస్తుంది. ఉత్సాహంగా ఉంటారు. చురుగ్గా పనిచేస్తారు. నీరసం, అలసట తగ్గిపోతాయి. బద్దకం తగ్గుతుంది. సగ్గుబియ్యాన్ని ఉదయం తీసుకుంటే రోజంతా శరీరంలో శక్తి స్థాయిలు అధికంగా ఉంటాయి. సగ్గు బియ్యం మన శరీరానికి చలువ చేస్తుంది. కనుక దీన్ని ఎక్కువగా వేసవిలో తీసుకుంటారు. అయితే కొందరికి ఎల్లప్పుడూ వేడి శరీరం ఉంటుంది. లేదా కొందరికి కారం, మసాలా ఉండే ఆహారాలను తింటే పడదు. అలాంటి సందర్భాల్లో సగ్గు బియ్యాన్ని తీసుకుంటే ఎంతో ఉపశమనం లభిస్తుంది. ఇది పొట్టలో ఉండే అసౌకర్యాన్ని, విరేచనాలను, శరీరంలోని వేడిని తగ్గిస్తుంది. సగ్గుబియ్యాన్ని పాలు లేదా నీటిలో ఉడికించి అందులో కాస్త చక్కెర కలిపి తింటుండాలి. దీని వల్ల పొట్టలో ఉండే అసౌకర్యం, శరీరంలోని వేడి తగ్గిపోతాయి.జీర్ణ సమస్యలకు..సగ్గుబియ్యాన్ని తినడం వల్ల జీర్ణ సమస్యలు అన్నింటినీ తగ్గించుకోవచ్చు. ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. అజీర్తి తగ్గుతుంది. గ్యాస్, అసిడిటీ నుంచి ఉపశమనం లభిస్తుంది. మలబద్దకం తగ్గుతుంది. విరేచనాల నుంచి బయట పడవచ్చు. సగ్గు బియ్యం తేలిగ్గా జీర్ణమవుతాయి. కనుక వృద్ధులు, పిల్లలు కూడా సులభంగా తినవచ్చు. సగ్గు బియ్యాన్ని రోజూ ఒక కప్పు మోతాదులో తింటుంటే జీర్ణ వ్యవస్థలో ఉండే అల్సర్లు తగ్గిపోతాయి. ముఖ్యంగా జీర్ణాశయం, పేగుల్లో ఉండే పుండ్లు మానుతాయి. పేగుల వాపుల నుంచి కూడా బయట పడవచ్చు.

సగ్గు బియ్యంలో పిండి పదార్థాలతోపాటు ప్రోటీన్లు, విటమిన్ సి, క్యాల్షియం అధికంగా ఉంటాయి. అందువల్ల శరీరానికి పోషకాలు, శక్తి రెండూ లభిస్తాయి.

## "పైసా వాలా" సినిమా పోస్టర్ ఆవిష్కరణ..



**చర్చ,గోదావరిఖని:** ఈనెల 12న రాష్ట్రవ్యాప్తంగా విడుదల కాబోతున్న పైసా వాలా సినిమా పోస్టర్ ను గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో హీరో ఆద్విక్ ఆద్వర్యంలో ఆవిష్కరించారు.
సినిమాలో హీరో పాత్ర పోషించిన ఆద్విక్ సింగరేణి కార్మికుడి కుమారుడు కాగా ఆతని తండ్రి ఉపేంద్ర చారి రామగుండం ఏరియా వన్ వర్క్ షాప్ లో కార్మికునిగా పని చేస్తున్నారు.మొదటిసారిగా నటిస్తున్న సినిమాను సింగరేణి కార్మికులతో పాటు పారిశ్రామిక ప్రాంత ప్రజలు ఆదరించాలని హీరో అద్విక్ పేర్కొన్నారు.
స్నేహితుల సహకారంతో తక్కువ బడ్జెట్లో ఈ సినిమాను రూపొందించినట్లు తెలిపారు.
పెద్ద సినిమాలకు తీసిపోకుండా పైసా వాలా సినిమాను చిత్రీకరించామని,పది రూపాయల నోటు పైన జరిగే కథ తో తెరకెక్కిన ఈ సినిమాను ప్రేక్షకులు వీక్షించి ఆశీర్వదించాలని కోరారు.
ఈ సినిమాకు నవీన్ తేజస్ దర్శకత్వం వహించినట్లు తెలిపారు.

## నకిరే కొమ్ముల గ్రామపంచాయతీ సర్పంచ్ ఏకగ్రీవం



**చర్చ: కోహెడ :** మండలం నకిరకొమ్ముల గ్రామ పంచాయతీ సర్పంచ్ తో సహా వార్డు మెంబర్ లు ఏకగ్రీవం కావడంతో మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు హైదరాబాదులోని మంత్రి క్యాంపు కార్యాలయంలో కలిశారు .ఏకగ్రీవంగా ఎన్నికైన నకిరకొమ్ముల గ్రామ సర్పంచ్ బుర్ర కళ్యాణి మహేష్ ,ఉప సర్పంచ్ శ్రీగిరి సూర్యకళ వెంకటేష్, వార్డు మెంబర్లు బొల్లి సంపత్,గుడ్ల ఉమ అశోక్ ,బుర్ర శ్రీలత శ్రీనివాస్ , దక్షిణమూర్తి ,సుమలత , గట్టు రమేష్ ,జాగిడి పర్శరాముల లను అభినందించి సత్కరించిన మంత్రి పొన్నం ప్రభాకర్.
ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ సర్పంచ్ తో సహా వార్డు మెంబర్ లను ఏకగ్రీవం చేసుకున్న గ్రామ ప్రజలకు అభినందనలు,ఏకగ్రీవమైన సర్పంచ్ ,ఉప సర్పంచ్ ,వార్డు మెంబర్ లకు శుభాకాంక్షలు తెలిపారు.మీ గ్రామ అభివృద్ధికి అండగా ఉంటా.. ఆ గ్రామ సమస్యలు అన్ని పరిష్కారం చేస్తామని,మీ గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని, గ్రామాల్లో ప్రజలందరు ఇలాగే ఐక్యంగా ఉండి మార్పు చూపెట్టడానికి ఆదర్శంగా ఉండాలన్నారు.

## నిజాయితీ చాటుకున్న ఆర్టీసీ కండక్టర్ కరుణ



**చర్చ:- హుస్నాబాద్ : వర్కుల్ కోడ రూట్ లో :** బస్సు నెంబర్ 2426 తో కండక్టర్ కరుణ మరియు డ్రైవర్ యూసీ మౌళి డ్యూటీ చేయుచుండగా ఒక ప్యాసింజర్ కోహెడ నుండి కరీంనగర్ ప్రయాణిస్తూ తన యొక్క పుస్తెలతాడును హుస్నాబాద్ డిపోకు చెందిన బస్సులో పోగొట్టుకుంది ఇది గమనించిన కండక్టర్ మరి డ్రైవర్లు అట్టి పుస్తెలతాన్ని తీసుకొని వచ్చి డిపో అధికారుల సమక్షంలో ప్యాసింజర్ కి అప్పగించడం జరిగింది దీనికిగాను సదరు ప్రయాణికులు సిబ్బంది మరియు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఇరుములతో శబరి కి తరలి వెళ్ళిన అయ్యప్ప మాలధారులు



**చర్చ, ములుగు జిల్లా బ్యూరో డిసెంబర్ 10:( మంగపేట :** ములుగు జిల్లా మంగపేట మండలం మల్లూరు గ్రామంలో బుధవారం రోజున శ్రీ శంభులింగేశ్వర ఆలయంలో అయ్యప్ప స్వాములు41 రోజులు పూర్తి చేసుకొని గురు స్వామి సాయిని నరసింహయ్య ఆధ్వర్యంలో ఇరుముడి కట్టుకొని శబరి యాత్రకు బయలుదేరారు. మండలం రోజులు భక్తిశ్రద్ధలతో అయ్యప్ప స్వామిని భక్తితో పూజించారు. భజన కీర్తనలతో, దాదాపుగా 40 మంది అయ్యప్ప అయ్యప్పస్వాములు భక్త శ్రద్ధలతో పూజలు నిర్వహించి ఇరుముళ్ళు తలపై ధరించారు. కొబ్బరికాయలు, నెయ్యి పోసి ఇరుముడి బియ్యంలో, పసుపు కుంకుమ, పువ్వులు స్వామివారికి సమర్పించారు.గ్రామంలో మహిళలకు ప్రసాదాలు అందజేసి శబరికి తరలి వెళ్లారు.

# కేసీఆర్ దీక్షతోనే తెలంగాణ కల సాకారం

**హైదరాబాద్:** మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 11 రోజులు చేసిన నిరాహార దీక్షతోనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కల సాకారమయిందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే పి.సబితారెడ్డి అన్నారు. విజయ్ దీక్షా దివస్ సందర్భంగా మీర్‌పేట్ సర్కిల్ జల్లెలగూడలోని చందచెరువు కట్ట వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇక్కడి అంబేద్కర్ విగ్రహానికి, తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పింక్ బెలూన్లు గాల్లోకి వదిలారు. ఈ సందర్భంగా సబితారెడ్డి మాట్లాడుతూ 2009 డిసెంబరు 9న నాటి కేంద్ర హెూమంత్రి చిదంబరం స్వయంగా కేసీఆర్‌కు ఫోన్ చేసి ప్రత్యేక రాష్ట్ర ప్రకటన గురించి తెలియజేశారని, ఆయన హామీతోనే కేసీఆర్ దీక్ష విరమించారని అన్నారు. కాగా, ప్రస్తుత



అధికార పార్టీలోని నేతలు కేసీఆర్ దీక్షపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని, ఇది ఎంత మాత్రం సహేతుకం కాదని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరు ఔనన్నా కాదన్నా కేసీఆర్ వల్లనే రాష్ట్రం సిద్ధించిందన్నది జగమెరిగిన సత్యమని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ బడంగ్‌పేట్, మీర్‌పేట్ సర్కిళ్ల అధ్యక్షులు, నాయకులు, మాజీ కార్పొరేటర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.చంపాపేట డివిజన్‌లో.చంపాపేట: చంపాపేట డివిజన్ రెడ్డికాల నీలోని దివ్యాంగుల వసతిగృహంలో మంగళవారం బీఆర్ఎస్ యువ నాయకుడు గండికోట శ్రీనాథ్ ఆధ్వర్యంలో విజయ్ దివాస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన దివ్యాంగులకు పండ్లు, దుప్పట్లను పంపిణీ చేశారు.కార్యక్రమంలో మనీష్, యశ్వంత్, కోమల్, భాను, సాయి, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మాధవరం వ్యాఖ్యలపై కవిత రియాక్షన్


**హైదరాబాద్, డిసెంబర్ 10:** కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తనను వ్యక్తిగతంగా టార్గెట్ చేయటం ఆయన ఫ్రస్ట్రేషన్‌ను బయట పెడుతోందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. ఆయన చేసిన అన్ని ఆరోపణలకు ఆధారాలతో సహా వివరణ ఇస్తానన్నారు. కూకట్‌పల్లిలో 15 ఏళ్లుగా ఉన్న సమస్యలనే తాను చెప్పానని తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడిన మాటాలకు ఫీలయ్యేది లేదని... ప్రజలు అన్నీ గమనిస్తున్నారని అన్నారు. జాగృతి జనం బాటలో భాగంగా ఐదు రోజుల పాటు హైదరాబాద్ జిల్లాలో పర్యటిస్తామని తెలిపారు. నేడు కంటోన్మెంట్‌లోని బోయినపల్లి గవర్నమెంట్ స్కూల్‌ను సందర్శించినట్లు చెప్పారు. మన ఊరు- మన బడి కార్యక్రమంలో భాగంగా ఈ స్కూల్‌ను బాగు చేశారని.. కానీ కాంపౌండ్ వాల్, సీసీ కెమెరాలు లేవన్నారు. వాటిని తాము ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఈ స్కూల్లోనే అంగన్ వాడీని కూడా కలిపారని... కానీ అంగన్‌వాడీలో హెల్పర్లు లేరన్నారు. జనం బాటలో భాగంగా విద్య, వైద్యం మీద ఫోకస్ పెట్టామని వెల్లడించారు. స్కూల్స్, హాస్పిటల్స్‌లో మౌలిక



వసతులు ఎలా ఉన్నాయన్నది పరిశీలిస్తున్నామన్నారు. ఇండ్లు, ఇళ్ల పట్టాలను లేని వారి సమస్యలు కూడా తెలుసుకుంటున్నామన్నారు. తమ వరకు చేయగలిగేది ఒక సంస్థగా చేస్తామని స్పష్టం చేశారు. టాప్ టెన్ విద్యార్థులకు జాగృతి తరఫున స్కాలర్ షిప్‌లు ఇస్తామని ప్రకటించారు.ఏ జిల్లాకు వెళ్లినా ప్రజల నుంచి ఆదరణ, సమస్యలు పరిష్కరించే అవకాశం ఉంటోందన్నారు. ప్రజల సమస్యలను వీలైనంతగా పరిష్కరి స్తామని ప్రకటించారు. గత ప్రభుత్వంలో తనను నిజామాబాద్‌కే పరిమితం చేశారని.. అప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా ఏం జరుగుతుందో చూడలేదన్నారు. తెలంగాణ వచ్చాక ఏం జరిగింది... ఏం జరగలేదన్నది జనం బాట కార్యక్రమం ద్వారా తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. తాము చేయగలిగేవి చేస్తామని... మిగిలిన సమస్యలపై ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామన్నారు. మంచిని మంచి, చెడును చెడు అనే అంటామని చెప్పు కొచ్చారు. రాష్ట్రంలో ప్రతిపక్షం పట్టించుకోవటం లేదని... పాలక పక్షం అసలే పట్టించుకుంట లేదని.. అందుకే జాగృతి జనం గళమై పనిచేస్తోందని కవిత పేర్కొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు కొత్త కష్టాలు

**హైదరాబాద్:** తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న విషయం తెలిసిందే. అయితే ఇళ్ల పథకంలో లబ్ధిదారులను ప్రస్తుతం కొత్త కష్టం వేధిస్తోంది. ఇండ్ల నిర్మా ణానికి కీలకమైన ఇసుక కొరతతో లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారు. సూర్యాపేట జిల్లాలో చూసినట్లయితే. ప్రభుత్వం ప్రకటించిన ఉచిత ఇసుక పథకం అమలు కావడం లేదు. లబ్ధిదారులకు సరైన సమాచారం అందించడంలో అధికారులు విఫలమవుతున్నారని తెలుస్తోంది. ఈ పరిస్థితి కారణంగా ఇళ్ల నిర్మాణ వేగం మందగించడంతో పాటు, లబ్ధిదారులపై అదనపు ఆర్థిక భారం పడుతోంది.సూర్యాపేట జిల్లాలో ఇప్పటివరకు 8,112 మందికి ఇందిరమ్మ ప్రొసీడింగ్‌లు అందించగా.. వారిలో 6,892 మంది ఇంటి నిర్మాణాన్ని ఒకేసారి ప్రారంభించారు. ఇంత పెద్ద మొత్తంలో నిర్మాణాలు మొదలవ్వడంతో ఇసుకకు డిమాండ్ భారీగా పెరిగింది. ఈ అవకాశాన్ని ఆసరాగా చేసుకుని, కొందరు వ్యాపారులు లబ్ధిదారుల నుంచి అధిక ధరలు వసూలు చేస్తున్నారు. ఇసుక కొరత , రవాణా దూరాన్ని బట్టి ట్రాక్టర్ ఇసుక ధర రూ. 6,500 నుంచి రూ. 8 వేల వరకు పలుకుతోంది. కొన్ని అత్యవసర సందర్భాల్లో ఈ ధర ఏకంగా రూ. 10 వేలు వరకు కూడా చేరిన



దాఖలాలు ఉన్నాయి. సూర్యాపేటకు చెందిన ఒక లబ్ధిదారుడు ఇంటి నిర్మాణం కోసం ఇప్పటివరకు ఐదు ట్రిప్పుల ఇసుకను రూ. 8,000 చొప్పున కొనుగోలు చేసి, మొత్తం రూ. 40 వేలు కేవలం ఇసుకకే ఖర్చు చేసినట్లు తెలిపారు.ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక కొరతను తీర్చడానికి ప్రతి మండలానికి ఒక ఇసుక రీచ్‌ను ఏర్పాటు చేస్తామని అధికారులు గతంలో ప్రకటించినప్పటికీ ఆ దిశగా అడుగులు ముందుకు పడలేదు. ప్రస్తుతం జాజిరెడ్డిగూడెం, అర్వపల్లి, నాగారం, టేకుమట్ల ప్రాంతాల నుంచి మాత్రమే ఇసుక సరఫరా అవుతోంది. ఈ ప్రాంతాల నుంచి సరఫరా అవుతున్న ఇసుక ధర తక్కువగా ఉన్నప్పటికీ అది ఇళ్ల గోడల నిర్మాణానికి ఉపయోగపడటం లేదని, కేవలం పునాదులకు మాత్రమే పనికి వస్తుందని లబ్ధిదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వ అంచనాల ప్రకారం.. నిర్ణీత స్థలంలో ఒక్కో ఇంటి నిర్మాణానికి సుమారు 35 మెట్రిక్ టన్నుల ఇసుక అవసరం. దీని కోసం పునాది, పిల్లర్లు, స్లాబు, గోడల నిర్మాణ దశల్లో మొత్తం ఎనిమిది ట్రాక్టర్ల ఇసుకను సరఫరా చేయాలని అధికారులు నిర్ణయించారు. ఉచిత ఇసుక పథకం కింద లబ్ధిదారులు 'మన ఇసుక - మన వాహనం' యాప్‌లో ఆన్‌లైన్‌లో బుక్ చేయడం లేదా గృహ నిర్మాణ శాఖ ఏఈలకు ఇండెంట్ ద్వారా నిర్ణీత సమయంలో ఇసుక సరఫరా అవుతుందని అధికారులు చెబుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో ఆన్‌లైన్ బుకింగ్స్, సరఫరా వ్యవస్థ సరిగా పనిచేయడం లేదని లబ్ధిదారులు వాపోతున్నారు. రీచ్‌ల వద్ద సొసైటీలకు నిర్ణీత రుసుముతో పాటు కిలోమీటరుకు రూ. 5 చొప్పున రవాణా ఖర్చును లబ్ధిదారులే భరించాల్సి ఉన్నప్పటికీ ఈ ప్రక్రియలో పారదర్శకత లేకపోవడం వల్లనే ఇసుక అక్రమ రవాణా, అధిక ధరలు కొనసాగుతున్నాయని విమర్శలు వినిపిస్తున్నాయి.

# చదువును అమ్మాయితో పోల్చిన ప్రొఫెసర్ కాశీం రేవంత్ రెడ్డి ప్రేమలో పడ్డారంటూ


**హైదరాబాద్:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం (డిసెంబర్ 10) ఉస్మానియా విశ్వవిద్యాలయాన్ని సందర్శించారు. ఈ సంద ర్భంగా ఓయూకు రూ.1000 కోట్ల నిధులను విడుదల చేశారు. ఈ నిధులను విద్యార్థులకు అంకితం చేస్తున్నట్లు చెప్పారు. అంతేకాండా యూనివర్సిటీ అభివృద్ధి కోసం రూ.45 లక్షల చెక్కు అందజేశారు. ఆ తర్వాత ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ భవనం దగ్గర 'సర్వం సిద్ధం' పేరుతో సభ నిర్వహించారు. ఈ సభలో సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ నేతలు, విద్యార్థి నాయకులతో పాటు ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ చింతకింది కాశీం కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రసంగించిన కాశీం.. సీఎం రేవంత్ రెడ్డిని ప్రశంసించారు. ఈ క్రమంలో వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు.'విద్యను రేవంత్ ప్రేమించారు.తన ప్రసంగ ంలో సీఎం రేవంత్ గురించి ప్రస్తావి



ంచిన ప్రొఫెసర్ కాశీం.. 1965లో అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ తర్వాత ఆర్ట్స్ కాలేజీ మెట్లు క్కిన మొదటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి 25 ఏళ్ల క్రితం గీతమ్మను ప్రేమించి పెళ్లి చేసుకున్నారని అన్నారు. కానీ ఇటీవల మరో అమ్మాయిని ప్రేమిస్తున్నాడని చెప్పారు. విద్య అనే పేరు కలిగిన అమ్మాయిని రేవంత్ రెడ్డి ప్రేమిస్తున్నారని అన్నారు. అందుకే ఆయన ప్రతి ప్రసంగంలో విద్య గురించి మాట్లాడుతున్నారని చెప్పారు. విద్యపై ప్రేమను రేవంత్ రెడ్డి.. తన గొంతులో ప్రాణం ఉన్నంత వరకు కొనసాగించాలని తాను కోరుకుంటున్నట్లు చెప్పారు.ప్రొఫెసర్ కాశీంపై విమర్శలు. ప్రొఫెసర్ కాశీం చేసిన వ్యాఖ్యలపై కొందరు వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నారు. చదువును సరస్వతి తల్లిగా కొలుస్తారని.. అలాంటిది విద్యను ఒక అమ్మాయి అనడం.. ఆమెతో సీఎం రేవంత్ రెడ్డి ప్రేమలో పడ్డాడు అనడం ప్రొఫెసర్ కాశీం భావ దారిద్ర్యాని నిదర్శనమని ఘాటుగా విమర్శిస్తున్నారు. ఎవరినైతే తెలంగాణ ప్రజలు బుద్ధిజీవులు అనుకున్నారో.. వారే వారి స్వప్రయోజనాల కోసం ఒక తెలంగాణ ఇలా పొగుడుతున్నారన్నారని మండిపడ్డారు.

# ఆ 14 గ్రామాల్లో ఇద్దరు సర్పంచ్‌లు రెండు ఓట్లు తొలి విడతలో ఎన్నికలు

**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా:** ఆ 14 గ్రామాల్లో ఇద్దరేసి సర్పంచ్‌లు ఉంటారు. రెండు రాష్ట్రాల ప్రభుత్వాలు పరిపాలించే ఈ గ్రామాల్లో.. ప్రజలకు రెండు ఓటర్ ఐడీలు, రెండు రేషన్ కార్డులు ఉంటాయి. విద్యాబోధన రెండు భాషల్లో సాగుతుంది. విచిత్రమేంటంటే.. ఇద్దరు ముఖ్యమంత్రులు, ఎంపీలు ఎమ్మెల్యేలు వీరికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఇదీ తెలంగాణ, మహారాష్ట్ర సరిహద్దుల్లో ఉన్న 14 గ్రామాల పరిస్థితి. కుమురం భీం జిల్లాలో పరిధిలో ఈ గ్రామాలు ఉన్నాయి. ఇవి మా గ్రామాలంటే.. మావంటూ రెండు రాష్ట్రాలు వాదిస్తున్నాయి. తెలంగాణలో పంచాయతీ ఎన్నికల వేళ ఈ గ్రామాల అంశం మరోసారి తెరపైకి వచ్చింది. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ షెడ్యూల్ ప్రకారం.. మొదటి విడతలో డిసెంబర్ 11న ఈ గ్రామాల్లో ఎన్నికలు జరగనున్నాయి.మొదటి విడతలో భాగంగా ఈ గ్రామాల వారు మరో సర్పంచ్‌ను ఎన్నుకోనున్నారు. కాగా, ఈ ఏడాది జులైలో మహారాష్ట్ర రెవెన్యూ మంత్రి బావన్‌కులే ఈ వివాదాన్ని మళ్లీ తెరపైకి తెచ్చారు. ఈ గ్రామాలను మహారాష్ట్రలో విలీనం చేసే ప్రక్రియను ప్రారంభించామని ఆయన ప్రకటించారు. ఈ ప్రకటన తెలంగాణ నేతల ఆగ్రహానికి కారణం అయింది.ఇదీ 14 గ్రామాల వివాదం..ఉమ్మడి ఆదిలాబాద్




జిల్లాలోని కెరమెరి మండలంలోని ముకద్దంగూడ, కోట, అంతాపూర్, పరందోలి, గౌరీ, బోలాపటార్, లెండిగూడ, ఏసాపూర్, ఇంద్రానగర్, పద్మావతి, పాల్స గూడ, నారాయణగూడ, మహారాజ్ గూడ, శంకర్‌లోధి అనే 14 గ్రామాలు ఉన్నాయి. ఇవి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో భాగంగా ఉండేవి. అయితే భౌగోళికంగా, సాంస్కృతికంగా ఆ ప్రాంతం తమకు అనుకూలంగా ఉందని మహారాష్ట్ర ప్రభుత్వం భావించింది. అనంతరం 1987లో ఈ 14 గ్రామాలను చంద్రపూర్ జిల్లాలోని జివితి తాలూకాలో కలిపేసింది. మహారాష్ట్ర చర్యతో ఈ గ్రామాల వివాదం ప్రారంభమైంది. దీంతో ఈ వివాదం పరిష్కారానికి సీకే నాయుడు కమిషన్ ఏర్పాటు చేశారు. రిపోర్ట్ ఇవ్వడంతో.. మహారాష్ట్ర సుప్రీం కోర్టును ఆశ్రయించింది.ఈ వివాదం సుప్రీం కోర్టులో ఉండటంతో.. 14 గ్రామాల్లో రెండు రాష్ట్ర ప్రభుత్వాల పాలన కొనసాగుతోంది. అయితే ఈ గ్రామాలకు చెందిన పూర్తి రెవెన్యూ రికార్డు తమ వద్దే ఉన్నాయని మహారాష్ట్ర చెబుతోంది. అంతేకాకుండా 1956లో భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడినప్పుడు.. ఈ గ్రామాలు మహారాష్ట్రలో భాగంగా ఉన్నాయని వాదిస్తోంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఈ గ్రామాలను పొరపాటున విలీనం చేసుకుందని చెబుతోంది. ఈ వాదనలతో తెలంగాణ ప్రభుత్వం విభేదిస్తోంది. ఈ వివాదం పరిష్కారానికి సీకే నాయుడు నివేదిక ఇచ్చారని.. దాని ప్రకారం ఈ గ్రామాలు తెలంగాణకే చెందుతాయని తేల్చిచెబుతోంది. ఈ వివాదంపై సుప్రీం ఏ తీర్పు ఇస్తుందో వేచి చూడాలి.

## సర్పంచ్ ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతో బీఆర్ఎస్ కార్యకర్తను కొట్టిచంపిన కాంగ్రెస్ నాయకులు



**సూర్యాపేట జిల్లా :** సూర్యాపేట జిల్లాలో కాంగ్రెస్ నాయకులు రెచ్చిపోయారు. సర్పంచ్ ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతో నూతనకల్ మండలం లింగంపల్లిలో బీఆర్ఎస్ కార్యకర్తలపై కర్రలు, రాళ్లతో 70 మంది కాంగ్రెస్ కార్యకర్తలు విచక్షణారహితంగా దాడి చేశారు. ఈ ఘటనలో ఉప్పుల మల్లయ్య అక్కడికక్కడే దుర్మరణం చెందారు. మరో 15 మంది తీవ్రంగా గాయపడ్డారుబీఆర్ఎస్ కార్యకర్తలపై జరిగిన ఈ దాడితో లింగంపల్లిలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. దీంతో గ్రామంలో భారీగా పోలీసులు మోహరించారు. ఈ దాడిపై బీఆర్ఎస్ కార్యకర్తలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ నాయకులు దాడి చేస్తుంటే పోలీసులు చోద్యం చూస్తున్నారనికి.. గ్రామంలో గొడవలు జరుగుతున్నాయని ముందుగానే చెప్పినా పోలీసులు పెడచెవిన పెట్టారని ఆరోపించారు. ఎన్నికల సంఘం అధికారులు, పోలీసుల నిర్లక్ష్యం వల్లే బీఆర్ఎస్ కార్యకర్త ప్రాణాలు కోల్పోయాడని, ఉన్నతాధికారులు స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## అందుకే ఎయిర్‌పోర్ట్‌కు బెదిరింపు కాల్స్: డీసీపీ రాజేశ్

**హైదరాబాద్, డిసెంబరు10 :** శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు ఇటీవల వరసగా రెండుసార్లు బెదిరింపు కాల్స్ వచ్చిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో శంషాబాద్ డీసీపీ రాజేశ్ (బుధవారం) ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో ప్రత్యేకంగా మాట్లాడి ఇందుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. ఎయిర్ పోర్టుకు ఈ సంవత్సరం సుమారు 20కు పైగా ఫేక్ బెదిరింపు కాల్స్, మెసేజెస్ వచ్చాయని వివరించారు. ఫేక్ కాల్స్, మెయిల్స్‌పై దర్యాప్తు స్పీడప్ చేశామని పేర్కొన్నారు. సైబర్




క్రైమ్, సైబర్ సెక్యూరిటీ బ్యూరోలతో ఫేక్ కాల్స్, మెయిల్స్‌పై కో ఆర్డినేట్ చేసుకుంటున్నామని తెలిపారు.ఫేక్ కాల్స్ చేసిన వారిలో కొందరిని ఇప్పటికే అరెస్ట్ చేసి.. రిమాండ్ చేశామని వెల్లడించారు. పట్టుబడ్డ వారు వ్యక్తిగత కారణాలతోనే కాల్స్ చేశామని చెబుతున్నారని అన్నారు. ఫియర్, టీజింగ్ యాక్టివిటీతో కొందరు బెదిరింపు కాల్స్ , మెయిల్స్ చేస్తున్నారని తెలిపారు.. ఇప్పటివరకు వచ్చిన కాల్స్ అన్ని దేశంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చాయని వివరించారు..ఫేక్ కాల్స్, మెయిల్స్‌తో బెదిరింపులకు దిగిన వారిలో ఉగ్రవాద మూలాలు ఉన్నవారు లేరని స్పష్టం చేశారు శంషాబాద్ డీసీపీ రాజేశ్.బాంబు బెదిరింపులు వచ్చినప్పుడు ప్రయాణికులు ప్యానిక్ అవ్వాల్సిన అవసరం లేదని చెప్పుకొచ్చారు. ప్రజలకు అండగా పోలీసులు, భద్రతా బలగాలు ఉన్నాయని ధైర్యం చెప్పారు. శంషాబాద్ ఎయిర్ పోర్ట్‌లో ప్రయాణికుల భద్రత కోసం పోలీస్ ఔట్‌పోస్ట్ ఏర్పాటు చేశామని తెలిపారు. ఫేక్ కాల్స్, మెయిల్స్‌పై దర్యాప్తు కోసం సైబర్ క్రైమ్ నుంచి స్పెషల్ టెక్నికల్ టీంను డిప్లయ్ చేశామని శంషాబాద్ డీసీపీ రాజేశ్ పేర్కొన్నారు.

## తొలి దశ పల్లె పోరుకు సర్వం సిద్ధం ఓటరుకు కీలక సూచన: ఎస్ఈసీ



**హైదరాబాద్, డిసెంబర్ 10:** తెలంగాణలో తొలి దశ గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ గురువారం జరగనున్నాయని.. ఈ నేపథ్యంలో అందరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని ఓటర్లకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ (ఎస్ఈసీ) రాణి కుముదిని సూచించారు. గురువారం హైదరాబాద్‌లో ఎస్ఈసీ రాణి కుముదిని విలేకర్లతో మాట్లాడుతూ.. తొలి దశ పల్లె పోరుకు సర్వం సిద్ధం చేసినట్లు తెలిపారు. గురువారం ఉదయం 7.00 గంటల నుంచి ఈ పోలింగ్ ప్రారంభమవుతుందన్నారు. ఈ తొలి దశలో 56,19,430 మంది ఓటర్లు.. తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారని చెప్పారు. అబ్జర్వర్లు, మైక్రో అబ్జర్వర్లతో ఈ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్ వద్ద సీసీ కెమెరా ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఈ ఎన్నికల విధుల్లో లక్ష మందికి పైగా సిబ్బంది పాల్గొనున్నారని వివరించారు.

## నగరంలో మరో దారుణ హత్య వెంబడించి కత్తులతో నరికిన దుండుగులు

**హైదరాబాద్ :** హైదరాబాద్ నగరంలో మరో దారుణ హత్య జరిగింది. రెండు రోజుల క్రితం మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా జవహర్ నగర్ పరిధిలోని ఫాస్టర్ బిలభాంగ్స్ స్కూల్ ముందు వెంకటరత్నం అనే రియల్ ఎస్టేట్ వ్యాపారిని కత్తులతో దారుణంగా హతమార్చిన ఘటనను మరువకముందే కామాటిపుర పోలీస్‌స్టేషన్ పరిధిలో మరో హత్య జరిగింది.దేవిబాగ్ వద్ద అరవింద్ ఘోస్లే (30) అనే వ్యక్తిని వెంబడించి కత్తులతో నరికి



చంపారు. ఓ మహిళతో వివాహేతర సంబంధం కారణంగానే ఈ హత్య జరిగినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఘోస్లే కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. కాగా రెండు రోజుల క్రితం వారాసిగూడ పరిధిలోని బౌద్ధనగర్‌లో కూడా ఓ యువకుడు ఇంటర్ చదువుతున్న తన మేనమరదలును నరికిచంపాడు.

# రెండో విడత ల్యాండ్ పూలింగ్ రైతుల అంగీకారం



**అమరావతి, డిసెంబర్ 10:** రాజధాని అమరావతిలోని తుళ్ళూరు మండలంలో మంత్రి నారాయణ (బుధవారం) పర్యటించారు. వడ్డమాను గ్రామంలో రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి, ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తుళ్లూరు మండలం వడ్డమాను గ్రామంలో రెండో విడత ల్యాండ్ పోలింగ్‌కు రైతులు అంగీకారం తెలిపారు. అయితే కౌలు ప్యాకేజీ పెంచాలని మంత్రికి రైతులు వినతి చేశారు. గ్రామానికి చెందిన ముగ్గురు రైతులు తమ పాసుపుస్తకాలను మంత్రి నారాయణకు అందజేశారు.అనంతరం మంత్రి మాట్లాడుతూ.. ఏడు గ్రామాల్లో 16.666 వేల పైచిలుకు భూమి అవసరమన్నారు. 2014 -19 లో రాజధాని రైతుల సలహాలతో పాలసీ నిర్ణయించామని.. అదే విధంగా రైతులతో చర్చించి వారి నిర్ణయాల ప్రకారం ముందుకు వెళ్తామని చెప్పారు. ప్రభుత్వం మారటం వలన గత ప్రభుత్వం కేసుల వల్ల జాప్యం జరిగిందన్నారు. తమ పరిధిలో చేయగలిగిన సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.రోడ్లు, డ్రైన్లు సరి చేయమని రైతులు కోరారని.. అది పూర్తి చేస్తామని చెప్పారు. 29 గ్రామాలను అభివృద్ధి చేయడానికి రూ.900 కోట్లు అవసరమని తెలిపారు. ఆరు నెలల్లో తొమ్మిది గ్రామాలను అభివృద్ధి చేయడానికి ఆదేశాలు ఇచ్చామన్నారు. వడ్డమాను గ్రామాన్ని కూడా అభివృద్ధి చేయడానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. రైతులు ఏ విధంగా అడిగితే అలా అభివృద్ధి చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

# జగన్ హయాంలో ఏపీ బ్రాండ్ దెబ్బతీశారు



**అమరావతి, డిసెంబరు10 :** జగన్ ప్రభుత్వ హయాంలో ఏపీ బ్రాండ్ దెబ్బతీశారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు షాకింగ్ కామెంట్స్ చేశారు. ఏపీ బ్రాండ్ దెబ్బతినడంతో అభివృద్ధి పనులు జరగలేదని చెప్పుకొచ్చారు. వైసీపీ హయాంలో నిధుల మళ్లింపు కోసం ఇష్టారీతిగా నిబంధనలు మార్చరని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ హయాంలో కేంద్ర ప్రజయోజిత పథకాలు వాడుకోకుండా పైసలను డైవర్ట్ చేయడంతో కేంద్రం రూల్స్ మార్చిందని తెలిపారు. (బుధవారం) ఏపీ సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన మంత్రులు, కార్యదర్శులు, హెచ్ఓడీలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు సీఎం చంద్రబాబు.వైసీపీ విధానాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందుల పాలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. సంక్షేమ, అభివృద్ధి పథకాలకు కేంద్ర ప్రభుత్వం విడుదల చేసే నిధులను వాడుకోవడానికి తమ ప్రభుత్వం నూతన నిబంధనలు తెచ్చిందని పేర్కొన్నారు. కొందరు నెగటివ్‌కు అలవాటు పడ్డారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులను సమర్ధంగా వినియోగించుకోవాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ రికార్డులు ఇకపై కొరియర్‌లో పంపిస్తామని ప్రకటించారు. ప్రతి కంపెనీకి క్రెడిట్ రేటింగ్ ఉంటుందని.. అలాంటి వారికి అప్పులు తక్కువ వడ్డీకి ఇస్తారని వివరించారు. ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నామని.. సూపర్ సిక్స్‌ను సూపర్ హిట్ చేశామని పేర్కొన్నారు సీఎం చంద్రబాబు.డేటాను ఇంటిగ్రేట్ చేశాం' కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ డేటాను ఇంటిగ్రేట్ చేశాం. పబ్లిక్ పర్ఫెక్షన్‌ను ఒకప్పుడు ఇంటెలిజెన్స్ నుంచి తీసుకునేవాళ్లం. నాకు అలవాటుగా ప్రతిరోజు ఇంటెలిజెన్స్ వారిని కలుస్తా. హైదరాబాద్‌లో ఉండగా డీజీ, ఇంటెలిజెన్స్ చీఫ్, తర్వాత సీఎస్ వచ్చేవారు. చారిత్రక డేటా మన వద్ద ఉందని.. ప్రతిరోజు వారీ డేటా అప్‌డేట్ చేస్తున్నాం. అవేర్ ద్వారా రియల్ టైం డేటా వస్తోంది. లాస్ట్ మైల్‌కు రియల్ టైంలో చేర్చగలుగుతాం. మనం టెక్నాలజీలో చాలా స్ట్రాంగ్‌గా ఉన్నాం. గ్రీన్ ఎనర్జీని అన్ని దేశాలు ప్రోత్సహిస్తున్నాయి. మైక్రో సాఫ్ట్ దేశంలో రూ.1. 55వేల కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధం అవుతోంది. ఇప్పుడు చేయాల్సింది హార్డ్ వర్క్ కాదు స్మార్ట్ వర్క్. ఇండస్ట్రియల్ పార్కులు ఎక్కువగా ఉన్న రాష్ట్రం మనదే. ఎనర్జీ లిఫ్టింగ్‌కు రూ.10వేల కోట్లు ఖర్చుచేస్తున్నాం' అని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు.కరెంట్ ఛార్జీలు పెంచం.'రాయలసీమలో ఇప్పుడు భూగర్భ జలాలు పైకి వచ్చాయి. సౌరశక్తి వినియోగించుకుంటే విద్యుత్ డిమాండ్ తగ్గుతుంది. ఈ ఏడాది కరెంట్ ఛార్జీలు పెంచం. విద్యుత్‌పై పక్క రాష్ట్రాలతో బార్టర్ విధానం అనుసరించాం. రాష్ట్రాన్ని విశాఖపట్నం, అమరావతి, తిరుపతి జోన్లుగా మారుస్తున్నాం. విశాఖపట్నం సమ్మిట్‌తో రూ. 13 లక్షల 26 వేలకోట్లు పెట్టుబడులు వచ్చాయి. ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నాం.. సూపర్ సిక్స్‌ను సూపర్ హిట్ చేశాం. అధికారులు ప్రజలకు జవాబుదారీతనంగా ఉండాలి. నాలెడ్జ్ ఎకానమీ దిశగా ఏపీ అడుగులేస్తోంది. అందుకే పెద్ద ఎత్తున కంపెనీలు రాష్ట్రానికి వస్తున్నాయి. విశాఖలో ఒక గిగా వాట్ డేటా సెంటర్ ఏర్పాటు కాబోతుంది. సుపరిపాలన కోసం అవసరమైతే బిజినెస్ రూల్స్ మార్చుకోవచ్చు' అని సీఎం చంద్రబాబు తెలిపారు. టెక్నాలజీని స్మార్ట్‌గా ఉపయోగించాలి.' ఆరు నెలలు ఏం చేయాలో ప్రణాళిక తయారు చేసుకోవాలి. రూ.50 వేల కోట్లు పెన్షన్ల రూపంలో పేదలకు ఇచ్చాం. దేవాదాయశాఖ, రెవెన్యూ శాఖ అనుకున్నంతగా పికప్ కాలేదు. అందరికీ జనవరి 15 డెడ్ లైన్. టెక్నాలజీని స్మార్ట్‌గా ఉపయోగించుకొని పని చేయాలి. పండ:కాలు, కార్యక్రమాలపై ఎప్పటికప్పుడు సమీక్ష చేసుకోవాలి. అనం తపురం వేరుశనగ రైతులకు తొలిసారి ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చాం. అనంతపురం జిల్లా కరువు తీర్చేందుకు ఇజ్రాయెల్ సాంకేతికత పరిశీలించాం. సీమలో పశువులకు కూడా గడ్డి దొరకని పరిస్థితి కూడా గతంలో ఉండేది. రాయలసీమలో ప్రస్తుతం 944 టీఎంసీలు ఉన్నాయి' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# తిరుమల పరకామణి చోరీ కేసులో హైకోర్టు కీలక ఆదేశాలు




**అమరావతి, డిసెంబర్ 10:** తిరుమల పరకామణి చోరీ కేసులో ఏపీ హైకోర్టు ( కీలక ఆదేశాలు జారీ చేసింది. చోరీ కేసులో ఎఫ్ఐఆర్ నమోదు చేసి చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకొనేందుకు సీఐడీ, ఏసీబీ డీజీలకు హైకోర్టు వెసులుబాటు కల్పించింది. చోరీ కేసు లోక్ అదాలత్ వద్ద రాజీ వ్యవహారంతో పాటు నిందితుడు రవికుమార్ ఆస్తులపై దర్యాప్తు కొనసాగించాలని సీఐడీ, ఏసీబీ డీజీలకు న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. కేసును సమర్థవంతంగా దర్యాప్తు చేసేందుకు సేకరించిన సమాచారాన్ని పరస్పరం పంచుకోవాలని సీఐడీ, ఏసీబీ డీజీలకు సూచించింది.టీటీడీ అప్పటి ఏవీఎస్వో వై. సతీష్ కుమార్ పోస్టుమార్టం సర్టిఫికేట్‌ను సీల్డ్ కవర్లో రిజిస్ట్రార్ జ్యుడీషియల్‌కు అందజేయాలని సీఐడీని ఆదేశించింది. కేసు దర్యాప్తులో భాగంగా సేకరించిన సమాచారాన్ని అవసరమైన మేరకు ఇన్‌కమ్‌ట్యాక్స్ డిపార్ట్‌మెంట్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌తో పంచుకోవాలని స్పష్టీకరించింది. సీఐడీ, ఏసీబీ డీజీలు దాఖలు చేసిన నివేదికలను పరిశీలించిన అనంతరం హైకోర్టు ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. తదుపరి విచారణను హైకోర్టు ధర్మాసనం ఈనెల 16కు వాయిదా వేసింది.

# గ్రామాల అభివృద్ధికి ఉద్యోగులే కీలకం: పవన్



**అమరావతి, డిసెంబర్ 10:** పల్లె దేశానికి వెన్నెముక కాబట్టే పంచాయతీరాజ్ శాఖను కోరుకున్నట్లు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు సిబ్బందితో మాటా మంతీ కార్యక్రమంలో పవన్ మాట్లాడుతూ.. కొన్ని సందర్భాల్లో నిర్ణయం తీసుకుంటే తప్పు.. తీసుకోకుంటే ఒప్పు అయిన పరిస్థితులు ఎదురయ్యాయని చెప్పుకొచ్చారు. అయినా కూడా తన పని తాను చూసుకుంటూ ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. డిప్యూటీ సీఎంగా తన సొంత తెలివి తేటలు ఏమీ కూడా వాడలేదన్నారు. బలమైన అధికారులు తనతో ఉన్నారని.. రిఫామ్స్ తీసుకువచ్చి పనిచేశారని అన్నారు. వారికి ఎదుగుదల ఎంతో ముఖ్యం.వెంకటకృష్ణ, శశిభూషణ్, కృష్ణతేజ వంటి వారు తనతో ఉన్నారు కాబట్టి మంచి ఫలితాలు సాధిస్తున్నామని వెల్లడించారు. గతంలో చాలా అంశాల్లో పారదర్శకత లేదని తన దృష్టికి తీసుకు వచ్చారని.. సమీక్షల సమయాల్లో చిన్న చిన్న మార్పులు తీసుకువచ్చి పని చేయడం ద్వారా మంచి ఫలితాలు సాధించామని తెలిపారు. తన తండ్రి ఒక ప్రభుత్వ ఉద్యోగి అని.. తనకు ఉద్యోగులంటే ఎనలేని గౌరవం ఉందని పేర్కొన్నారు. ఇంట్లో, ఆఫీసుల్లో ఉద్యోగులకు ఉండే సాధక బాధకాలపై తనకు అవగాహన ఉందని చెప్పుకొచ్చారు. ఉద్యోగులకు ఏమి చేయాలని ఆలోచన చేస్తే.. రిఫామ్స్ తేవాలని అధికారులు చెప్పారని అన్నారు. కష్టపడి పని చేసే వారికి ఎదుగుదల ఎంతో ముఖ్యమని భావించి అమలు చేశామని డిప్యూటీ సీఎం అన్నారు.ఉద్యోగుల ఇబ్బందులు పట్టించుకోలేదు.గత ప్రభుత్వంలో రోడ్లు, మౌలిక వసతులను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. వారు ఉద్యోగుల ఇబ్బందులను కూడా కనీసం పట్టించుకోలేదన్నారు. తాము ఉద్యోగుల ఇబ్బందులు, గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రణాళికలు అమలు చేశామని తెలిపారు. పంచాయతీరాజ్ శాఖలో దాదాపు రెండు లక్షల మంది అవుట్ సోర్సింగ్‌లో ఉన్నారని.. వీరికి పదోన్నతులు ఎలా చేయాలనే అంశంపై మాట్లాడితే వెంకటకృష్ణ వెనెముకలాగా పనిచేశారని తెలిపారు. నేటికీ మన దగ్గర వ్యవస్థలు బలంగా ఉన్నాయంటే వెంకట కృష్ణ, శశిభూషణ్ లాంటి అధికారులు ఉండటమే కారణమని చెప్పారు. ఉద్యోగుల బాగోగులు కోరుకుంటా.ఇదంతా ఒక్కరు చేసింది కాదని.. అందరూ సమిష్టిగా అధికారుల సమూహం పని చేయడం ద్వారానే ఈ ఫలితాలు వచ్చాయన్నారు. తాను ఎక్కడా జోక్యం చేసుకోలేదని.. క్లీన్ గవర్నెన్స్ కావాలని మాత్రమే అధికారులకు చెప్పానని తెలిపారు. తన తండ్రి తాలూకా అనుభవం తనకు పని చేసింది కాబట్టే.. సీనియారిటీ, క్యాపబులిటీ చూడాలని మాత్రమే చెప్పానన్నారు. బదిలీలు, పదోన్నతులపై అనేక మంది మంత్రులు, ఎమ్మెల్యేలు కూడా సిఫార్సు లెటర్లు ఇచ్చారని.. అయితే వారు సిఫార్సు చేసిన అధికారికి అర్హత ఉంటేనే చేయాలని స్పష్టంగా చెప్పామన్నారు. ఉమ్మడి ఏపీలో కూడా ఈ విధానం అమలు కాలేదని.. ఈ కూటమి ప్రభుత్వంలోనే సాధ్యం అయ్యిందని పవన్ చెప్పారు. ఉద్యోగి కొడుకుగా... ఉద్యోగుల బాగోగులు కోరుకునే వ్యక్తినని తెలిపారు. నేడు పూర్తి పార్శదర్శకంగా పదోన్నతులు చేశామన్నారు. ఇదే స్ఫూర్తితో గ్రామాలలో మంచి సేవలు అందించాలని కోరుతున్నామన్నారు. ప్రతి ఒక్కరూ కూడా సంపదను పెంచిన తర్వాత హక్కుల గురించి, జీతాల పెంపు గురించి మాట్లాడాలని ఉద్యోగులకు తెలిపారు. ఆర్థిక వ్యవస్థ గాడిన పడకుండా.. అన్నీ ఒకేసారి చేయలేం అనేది గుర్తించాలని పవన్ అన్నారు.

# పట్టువస్త్రాలు కాదు పాలిస్టర్.. తిరుమలలో మరో భారీ స్కామ్



**తిరుపతి, డిసెంబర్ 10:** తిరుమల తిరుపతి దేవస్థానంలో ఇటీవల వెలుగుచూసిన పట్టు దుపట్టా కుంభకోణంపై.. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పందించారు. మల్బరీ పట్టు వస్త్రాలకు బదులుగా పాలిస్టర్ వస్త్రాలు సరఫరా అయ్యాయనే విషయమై ఇప్పటికే.. ఏసీబీ అధికారులు దర్యాప్తు ప్రారంభించినట్టు వెల్లడించారు.'టీటీడీలో మరో స్కామ్.. రూ.54 కోట్ల నకిలీ పట్టు దుపట్టా మోసం బయటపడింది. ఈ విషయమై ఏసీబీ దర్యాప్తు చేపట్టింది. త్వరలోనే మరిన్ని వివరాలు తెలుస్తాయి. ఏదైనా దేవస్థానంలోకి వెళితే.. మీకు కొంత దుష్ప్రవర్తన కనిపిస్తుంది. పరకామణి విషయంలో చాలా మంది చట్ట విరుద్ధంగా వ్యవహరించారు. టీటీడీలో ఎప్పటినుంచో కొంతమంది ఇష్టం వచ్చినట్లుగా చేశారు. ఇప్పుడు వెలుగులోకి రావడానికి ఏకైక కారణం.. మనకు బలమైన టీటీడీ బోర్డు, ప్రభుత్వం ఉండటమే. నేడు మనందరికీ ముఖ్యమంత్రి నుంచి మార్గదర్శకత్వం ఉంది. సరైన ప్రణాళికులతో ముందుకు సాగుతున్నాం. గతంలో మేము పుకార్లను మాత్రమే విన్నాం. ఇప్పుడు అక్కడ ఏం జరిగింది?ఏం చేశారో? నిజం తెలుస్తుంది. భారతదేశంలోని ఇతర మతాలతో పోలిస్తే.. ప్రభుత్వ చర్యలు, బహిరంగ ప్రకటనలకు సంబంధించి హిందువులను అవమానంగా చూస్తున్నారు.గతంలో చెప్పినట్లుగా హిందువులనులక్ష్యంగా చేసుకుని నిలదీస్తున్నారు' అని పవన్ చెప్పారు.

# 18 నెలల తర్వాత గుడివాడలో కొడాలి నాని ప్రత్యక్షం




**కృష్ణా జిల్లా, డిసెంబర్ 10:** సుదీర్ఘ విరామం తర్వాత క్రియాశీల గుడివాడ రాజకీయాల్లో మాజీ మంత్రి కొడాలి నాని ప్రత్యక్షమయ్యారు. మెడికల్ కళాశాల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ వైసీపీ కోటి సంతకాల ప్రజా ఉద్యమంలో ఆయన పాల్గొన్నారు. సార్వత్రిక ఎన్నికల తర్వాత పార్టీ కార్యక్రమంలో తొలిసారి పాల్గొన్నారు కొడాలి. ఎన్నికల్లో ఓటమి, అనారోగ్య సమస్యలతో దాదాపు 18 నెలలుగా ప్రత్యక్ష రాజకీయాలకు మాజీ మంత్రి దూరంగా ఉన్న విషయం తెలిసిందే. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకిస్తూ వైసీపీ చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న కొడాలి నాని.. గవర్నర్‌కు అందించే వినతిపత్రంలో సంతకం చేశారు. ఆపై వినతి పత్రాలను జిల్లా కమిటీకి అందించే పార్టీ శ్రేణుల ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమానికి విచ్చేసిన పార్టీ శ్రేణులతో కొడాలి నాని ఉత్సాహంగా మాట్లాడారు.రాష్ట్రంలోని పేద విద్యార్థులకు వైద్య విద్య అందాలనే మంచి సంకల్పంతో మాజీ సీఎం జగన్‌మోన్ రెడ్డి రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాలలో ఏర్పాటుకు పునుకున్నారని కొడాలి నాని అన్నారు. వైసీపీ పాలనలో ఐదు కళాశాలలు పూర్తి చేయగా... మరో ఐదు కళాశాలల నిర్మాణం తుది దశకు చేరుకున్నాయని తెలిపారు. పేద ప్రజలు, విద్యార్థులకు ఉపయోగపడే ప్రభుత్వ మెడికల్ కళాశాలలు, హాస్పిటల్స్ ప్రైవేటీకరణ దుర్మార్గపు చర్య అని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వ కుట్రను అడ్డుకునేందుకు మాజీ సీఎం జగన్ ప్రజలతో కలిసి పోరాటాన్ని మొదలుపెట్టారన్నారు. తాము తలపెట్టిన ఉద్యమానికి ప్రజల నుంచి చక్కటి స్పందన వచ్చిందని చెప్పారు. ప్రజల విజ్ఞప్తులను దృష్టిలో ఉంచుకొని సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజాభిష్టానికి అనుకూలంగా వ్యవహరించాలని కేంద్రాన్ని కోరనున్నట్లు తెలిపారు. ఉద్యమంలో తాము సేకరించిన వినతి పత్రాలను వైసీపీ అధినేత జగన్ నాయకత్వంలో గవర్నర్‌కు అందజేయనున్నట్లు మాజీ మంత్రి కొడాలి నాని పేర్కొన్నారు.

# తిరుపతి సంస్కృత వర్సిటీలో విద్యార్థినిపై లైంగిక దాడి ఇద్దరు అసిస్టెంట్ ప్రొఫెసర్ల అరెస్టు



**తిరుపతి :** జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో విద్యార్థినిపై లైంగిక దాడి కేసులో ఇద్దరు అసిస్టెంట్ ప్రొఫెసర్లను అరెస్టు చేశారు. లైంగిక దాడికి పాల్పడ్డ డాక్టర్ లక్ష్మణ్ కుమార్‌తో పాటు అతనికి సహకరించిన ఎ.శేఖర్ రెడ్డిని అదుపులోకి తీసుకున్నారు.వివరాల్లోకి వెళ్తే.. తిరుపతి జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో ఒడిశాకు చెందిన ఓ యువతి (27) బీఈడీ ఫస్టియర్ చదువుతోంది. ఆమెపై వర్సిటీ డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ లక్ష్మణ్ కుమార్ కన్నేశాడు. విద్యార్థినిని ప్రలోభపెట్టి తన కార్యాలయంలోనే లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఆ సమయంలో మరో ప్రొఫెసర్ డాక్టర్ ఏ.శేఖర్ రెడ్డి ఫొటోలు, వీడియోలు తీశాడు. వాటిని సోషల్ మీడియాలో పెడతానని విద్యార్థినిని బెదిరించి లైంగికంగా వేధించాడు. ఈ ఇద్దరు ప్రొఫెసర్ల వేధింపులు తట్టుకోలేని విద్యార్థిని వర్సిటీ అధికారులకు ఫిర్యాదు చేసి.. తన స్వగ్రామానికి వెళ్లిపోయింది.ఈ ఘటనను సీరియస్‌గా తీసుకున్న వర్సిటీ అధికారులు అంతర్గత విచారణ కమిటీని నియమించి డాక్టర్ లక్ష్మణ్‌కుమార్‌ను సస్పెండ్ చేశారు. అనంతరం దీనిపై వర్సిటీ ఇంచార్జి రిజిస్ట్రార్ రజినీకాంత్ శుక్లా తిరుపతి పడమర పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు ప్రత్యేక బృందాలతో దర్యాప్తు జరిపారు. సీఐ మురళీమోహన్ ఆధ్వర్యంలోని ఓ బృందం బాధితురాలి స్వగ్రామానికి వెళ్లి ఆమె వాంగ్మూలాన్ని రికార్డు చేసింది. బాధితురాలి నుంచి ఫిర్యాదును తీసుకుని ఇద్దరు అసిస్టెంట్ ప్రొఫెసర్లను అరెస్టు చేశారు.

# ఏపీలో గోల్డెన్ ట్రయాంగిల్ బలహీనతనే బలంగా మార్చుతూ సర్కారు అదిరిపోయే ప్లాన్




**రాయలసీమ:** ఒకప్పుడు రతనాల సీమ. కానీ ఆ తర్వాత కరువు కాటకాల కారణంగా ఈ ప్రాంత ప్రజలు ఉపాధి కోసం ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లాల్సిన దుస్థితి తలెత్తింది. ఎకరాల కొద్దీ భూములు ఉన్నప్పటికీ, సాగునీటి వసతి లేకపోవడం, ఇతర ఉపాధి అవకాశాలేవీ లేకపోవడంతో ఈ ప్రాంత వాసులు బతుకుదెరువు నిమిత్తం ఇతర ప్రాంతాలకు వలస వెళ్లేవారు. విస్తీర?ం పరంగా చూస్తే రాయలసీమ ప్రాంతం శ్రీలంకతో సమానంగా ఉంటుంది. కానీ ఇక్కడ ఉపాధి అవకాశాలు లభించక యువత పొరుగు రాష్ట్రాల్లోని మహా నగరాలవైపు చూసేది. ఈ ప్రాంతం వేగంగా అభివ ృద్ధి చెందకపోవడానికి నీటి వసతి మాత్రమే కాకుండా.. మూడువైపులా ఉన్న మహానగరాలు కూడా కారణం అయ్యాయి. కానీ అవే మూడు మహా నగరాలను ఉపయోగించుకుని.. రాయలసీమను మరోసారి రతనాల సీమగా, రాష్ట్ర పారిశ్రామికీకరణ వ్యూహంలో కీలకమైన గోల్డెన్ ట్రయాంగిల్‌లా మార్చేందుకు ఏపీ ప్రభుత్వం క ృషి చేస్తోంది.తమిళనాడు రాజధాని చెన్నైకి సమీపంలో శ్రీసిటీని అభివ ృద్ధి చేసిన ఏపీ.. కరా?టక రాజధాని బెంగళూరు సమీపంలోని అనంతపురం జిల్లాలో కియా ప్లాంట్‌ను ఏర్పాటు చేసి.. కరువు జిల్లాలో పారిశ్రామిక పురోగతికి బాటలు వేసింది. ఇప్పుడు తెలంగాణ రాజధాని హైదరాబాద్ సమీపంలోనూ ఇలాంటి పారిశ్రామిక అభివ ృద్ధికి ప్రణాళికలు రచిస్తోంది. ఆ దిశగా చర్యలు మొదలుపెట్టింది.చెన్నై సమీపంలో శ్రీసిటీశ్రీసిటీ.. తిరుపతి జిల్లాలో ఏర్పాటైన ప్రత్యేక ఆర్థిక మండలి. ఆంధ్రప్రదేశ్, తమిళనాడు సరిహద్దులకు చేరువగా.. చెన్నైకు దగ్గర్లో ఉండటంతో.. ప్రపంచవ్యాప్తంగా అనేక కంపెనీలు శ్రీసిటీలో తమ యూనిట్లను నెలకొల్పాయి. ఎలక్ట్రానిక్స్, ఫార్మా, ఇంజనీరింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుతో దేశంలోనే అత్యుత్తమ పారిశ్రామిక టౌన్ షిప్‌గా శ్రీసిటీ పేరు తెచ్చుకుంది. చెన్నై మహానగరానికి కేవలం 55 కిలోమీటర్ల దూరంలో ఉండటం శ్రీసిటీకి కలిసి వచ్చే అంశం. ఇందులో ఇప్పటికే 30కి పైగా దేశాలకు చెందిన 220 కంపెనీలు తమ ప్లాంట్‌లను ఏర్పాటు చేశాయి. మరిన్ని సంస్థలు ముందుకు వస్తున్నాయి. దీంతో శ్రీసిటీ అభివ ృద్ధిపై ఏపీ ప్రత్యేక ఫోకస్ పెట్టింది. నిరంతర విద్యుత్, నీటి సరఫరాతోపాటుగా, వేగవంతమైన ఇంటర్నెట్ సేవలు, రోడ్లు ఏర్పాటు చేసింది. త్వరలోనే ఎయిర్ స్ట్రిప్ కూడా ఏర్పాటుచేసే ప్రయత్నాలు జరుగుతున్నాయి. మొత్తంగా ఏపీ ఎలక్ట్రానిక్స్ హబ్‌గా శ్రీసిటీని తీర్చిదిద్దేందుకు ఆంధ్రప్రదేశ్ వ్యూహాత్మకంగా ముందుకు సాగుతోంది.

# నకిలీ బంగారంతో మోసం బ్యాంకు సిబ్బంది అలర్ట్

**శ్రీ సత్యసాయి జిల్లా, డిసెంబర్ 10:** అత్యవసరంగా డబ్బులు కావాల్సి వచ్చినప్పుడు ఇంట్లోని బంగారాన్ని బ్యాంకుల్లో పెట్టి డబ్బులు తీసుకుంటాము. బ్యాంకులు కూడా మన దగ్గర ఉన్న బంగారానికి ఎంత వస్తుందో చూసి అంత మేరకు నగదును ఇస్తుంటారు. ఇదే కొందరు వ్యక్తులు తమకు అనుకూలంగా మార్చుకునేందుకు ప్రయత్నించి బొక్కబోర్లాపడ్డారు. నకిలీ బంగారంతో బ్యాంకులనే మోసం చేయాలని చూశారు. అయితే బ్యాంకు సిబ్బంది అప్రమత్తతతో నకిలీ బంగారం ముఠా గట్టు రట్టైంది. బ్యాంకులనే బురిడీ కొట్టించేందుకు యత్నించిన ముఠా.. చివరకు జైలు ఊచలు లెక్కపెట్టాల్సి వస్తోంది. ఈ ఘటన సత్యసాయి జిల్లాలో చోటు చేసుకుంది.ఇదీ జరిగింది..జిల్లాలోని ఓబులదేవరచెరువు, గోరంట్ల స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో నకిలీ బంగారం పెట్టి గోల్డ్ లోన్ తీసుకునే ప్రయత్నం చేసి అడ్డంగా దొరికిపోయింది నకిలీ బంగారం ముఠా. సదరు ముఠా సభ్యులు ఇదే బ్యాంకులో నకిలీ బంగారం పెట్టి ఓ సారి లోన్లు తీసుకున్నారు. అయితే మరోసారి అదే బ్యాంకులో గోల్డ్ లోన్ తీసుకోవడానికి రావడంతో వెంటనే బ్యాంకు సిబ్బంది అప్రమత్తమయ్యారు. నకిలీ బంగారంతో మోసం చేయాలని చూసిన ముఠాను బ్యాంక్ సిబ్బంది పట్టుకుని పోలీసులకు అప్పగించింది. నకిలీ బంగారం ముఠా సభ్యులు వచ్చిన వెంటనే గేట్లకు తాళం వేసిన బ్యాంకు సిబ్బంది.. పోలీసులకు సమాచారం ఇచ్చారు.వెంటనే అక్కడకు చేరుకున్న పోలీసులు నకిలీ బంగారం ముఠాను అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నకిలీ బంగారం ముఠా గుట్టు రట్టవడంతో శ్రీ సత్యసాయి జిల్లాలోని బ్యాంకర్లను పోలీసులు అప్రమత్తం చేశారు. బంగారం పెట్టి లోన్లు తీసుకోనే వారి విషయంలో జాగ్రత్తగా ఉండాలని సూచనలు చేశారు.

చర్చ
తెలుగు దిన పత్రిక
గురువారం,
డిసెంబర్ 11, 2025



# జర్మనీ పర్యటనకు రాహుల్ లీడర్ ఆఫ్ పార్టీయింగ్ అంటూ బీజేపీ విమర్శ, ప్రియాంక కౌంటర్



**న్యూఢిల్లీ:** పార్లమెంటు శీతాకాల సమావేశాలు ఓవైపు జరుగుతుండగా కాంగ్రెస్ సీనియర్ నేత, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ పర్యటనకు వెళ్తున్నారు. దీనిపై బీజేపీ విమర్శలు గుప్పించింది. ఆయనను 'లీడర్ ఆఫ్ పర్యటన్' అంటూ అభివర్ణించింది. విధులను నిర్లక్ష్యం చేసి తరచు విదేశీ పర్యటనలకు వెళ్తుంటారని ఆరోపించింది. దీనికి కాంగ్రెస్ దీటుగా సమాధానమిచ్చింది. ప్రధానమంత్రి విదేశీ పర్యటనల మాటేమిటంటూ ప్రశ్నించింది. ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్‌లో పాల్గొనేందుకు రాహుల్ గాంధీ డిసెంబర్ 15 నుంచి 20 వరకూ బెర్లిన్‌లో పర్యటించనున్నారు. మరోవైపు ప్రస్తుత పార్లమెంటు సమావేశాలు డిసెంబర్ 19తో ముగియనున్నాయి. రాహుల్ విదేశీ పర్యటనపై బీజేపీ ప్రతినిధి షెహజాద్ పూనావాలా మాట్లాడుతూ, ఎల్‌ఓపీ అంటే 'లీడర్ ఆఫ్ పర్యటన్' , 'లీడర్ ఆఫ్ పార్టీయింగ్' అని రాహుల్ గాంధీ మరోసారి రుజువు చేశారని అన్నారు. రాహుల్ సీరియస్ పొలిటీషియన్ కాదని అన్నారు. ఇటీవల బీహార్ ఎన్నికల్లో ఆయన జంగిల్ సఫారీని సందర్శించారని, ఆయన ప్రాధాన్యతలేమిటో దీనినిబట్టే చెప్పవచ్చని అన్నారు. జర్మనీకి ఎందుకు వెళ్తున్నారో తనకు తెలియదని, ఇండియాపై విషం జిమ్మేందుకు కావచ్చని అన్నారు. అది భారత్ బద్నామీ బ్రిగేడ్ అని, భారత్ బద్నామీ టూర్ అని విమర్శించారు. వెకేషన్ కోసం, భారత్‌ను అప్రతిష్ఠపాలు చేసేందుకు మరోసారి ఆయన విదేశాలకు వెళ్తున్నారని ఎద్దేవా చేశారు. కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి మాట్లాడుతూ, పార్లమెంటు సమావేశాలు జరుగుతున్నప్పుడు రాహుల్ విదేశాల్లో గడుపుతుంటారని, ఆ తర్వాత తనకు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వడం లేదని చెబుతుంటారని అన్నారు. ఆయనను పార్ట్ టైమ్, ఏమాత్రం చిత్తశుద్ధిలేని పొలి టీషియన్‌గా అభివర్ణించారు. ప్రియాంక రియాక్షన్రాహుల్ గాంధీ పర్యటనపై బీజేపీ చేస్తున్న విమర్శలను ఆయన సోదరి, కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీ వాద్రా ) తిప్పికొట్టారు. ప్రధానమంత్రి సగం పనిరోజులు విదేశాల్లోనే గడుపుతుంటారని గుర్తుచేశారు. అలాంటప్పుడు రాహుల్ గాంధీ పర్యటనలనే ఎందుకు ప్రశ్నిస్తున్నారని నిలదీశారు. లోక్‌సభలో కాంగ్రెస్ డిప్యూటీ నేత గౌరవ్ గొగోయ్ సైతం బీజేపీ విమర్శలను తోసిపుచ్చారు. ఎన్నికల అవకతవకలపై రాహుల్ గాంధీ అడిగిన ప్రశ్నలకు బీజేపీ వద్ద కానీ , ప్రధాని వద్ద కానీ జవాబులు లేవన్నారు. అందుకే రాహుల్‌పై బురద చల్లుతున్నారని విమర్శించారు.

# ఇండిగో సంక్షోభంపై హైకోర్టు తీవ్ర ఆగ్రహం




ఇండిగో ఎయిర్‌లైన్ సంక్షోభం ఢిల్లీ హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. కేంద్రం, డీజీసీఏ తీరును తప్పుపట్టింది. విమానాల రద్దు, జాప్యాన్ని తీవ్రమైన సంక్షోభంగా పేర్కొన్న కోర్టు.. ఈ పరిస్థితి ఎందుకు వచ్చిందని కేంద్రాన్ని ప్రశ్నించింది. ఇండిగో విమానాల రద్దుతో ప్రభావితమైన ప్రయాణికులకు తక్షణ పరిహారం అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. వేలాది విమానాల రద్దుతో ప్రభావితమైన ప్రయాణికులకు ఉపశమనం, రీఫండ్స్ కోరుతూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని ఢిల్లీ హైకోర్టు బుధవారం విచారించింది. విమానాల రద్దుతో ప్రయాణికులకు అసౌకర్యం కలిగించడమే కాకుండా ఆర్థిక వ్యవస్థకు కూడా హాని కలిగించాయని కోర్టు పేర్కొంది. టికెట్ల ధరలను ఎలా పెంచుతారు. ఇండిగో విమానాలు రద్దయితే.. దీన్ని అవకాశంగా తీసుకొని టికెట్ల ధరలను అడ్డగోలుగా ఇతర ఎయిర్‌లైన్స్ కంపెనీలు ఎలా పెంచుతాయని నిలదీసింది. ఈ పరిస్థితుల్లో ఇతర విమానయాన సంస్థలు ధరల పెంపును ఎలా సమర్థించుకుంటాయని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దేవేంద్ర కుమార్ ఉపాధ్యాయ్, జస్టిస్ తుషార్ ధర్మాసనం ప్రశ్నించింది. ఎఫ్‌డీటీఎల్ నిబంధనల అమలులో జాప్యం, సరైన పర్యవేక్షణ లేకపోవడం వల్ల దేశవ్యాప్తంగా రెండువేలకుపైగా విమానాలు రద్దుకావడంతో 40వేలకు మందికిపైగా ప్రయాణికులు చిక్కుకుపోయారని ధర్మాసనం పేర్కొంది. ప్రయాణికుల భద్రతలో రాజీపడకూడ దని.. పైలట్ అలసట ప్రమాదాన్ని పెంచుతుందని, నియంత్రణ సంస్థలు ముందస్తు చర్యలు తీసుకొని ఉండాల్సిందని కోర్టు ఈ సందర్భంగా వ్యాఖ్యానించింది. అసౌకర్యానికి పరిహారం చెల్లించాల్సిందే. ఇండిగో విమానాల రద్దు తర్వాత ఇతర ఎయిర్‌లైన్ కంపెనీలు చార్జీలను 40వేలకుపైగా పెంచడంపై కోర్టు అసంతృప్తిని వ్యక్తం చేసింది. ఇది అవకాశవాదం కాదా? అంటూ బెంచ్ నిలదీసింది. గతంలో నాలుగు, ఐదువేలకు లభించే విమాన టికెట్ల ధరలు ఇప్పుడు పెరిగాయని.. ఈ ఛార్జీలు 39వేల వరకు ఎలా పెరుగుతాయని కోర్టు ప్రశ్నించింది. ప్రస్తుత డీజీసీఏ మార్గదర్శకాలు, భారత ఎయిర్‌లైన్స్ చట్టం ప్రకారం ప్రభావి తమైన ప్రయాణికులందరికీ పూర్తి పరిహారం చెల్లించాలని కోర్టు ఆదేశించింది. విమానాల రద్దుకు సంబంధించి మాత్రమే కాకుం డా ప్రయాణికులకు కలిగిన అసౌకర్యానికి పరిహారం చెల్లించా ల్సిందేనని స్పష్టం చేసింది. ప్రయాణీకుల హక్కుల ముఖ్యమని ధర్మాసనం తేల్చి చెప్పింది. డీజీసీఏ తరఫు న్యాయవాదులు ఈ విషయంలో ఇండిగోకు నోటీసులు జారీ చేశారని.. చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మళ్లీ జనవరి 22న విచారణఇండిగో సంస్థ తప్పుకు క్షమాపణలు చెప్పిందని.. పరిస్థితిని సరిదిద్దుతామని హామీ ఇచ్చిందని కేంద్రం పేర్కొంది. ఈ కేసు తుదిపరి విచారణ జనవరి 22న జరుగుతుందని తెలిపింది. ప్రస్తుతం ఇండిగో గురించి ఏమీ చెప్పలేమని.. పరిహారం విషయంలో ఆదేశాలు పాటించాలని చెప్పింది. కమిటీ దర్యాప్తు జనవరి 22 నాటికి పూర్తయితే.. నివేదికను సీల్డ్ కవర్‌లో కోర్టుకు సమర్పించాలని కోర్టు ఆదేశించింది. ఇండిగో అంశంపై దాదాపు గంట పాటు విచారణ సాగింది. ఇండిగో తరఫున సందీప్ సేథి విచారణకు హాజరయ్యారు. ఫ్లయిట్ రోస్టర్ కారణ ంగా పరిస్థితి తలెత్తలేదని.. చాలా కారణాలున్నాయని తెలిపారు. పరిహారం అందించేందుకు చర్యలు తీసుకోవాలని కోర్టు చెప్పింది. అయితే, తమకు వ్యతిరేకంగా తీర్పు ఉండకూడదని చెప్పగా.. ఇండిగో తప్ప మిగతా కంపెనీలన్నీ ఆదేశాలు పాటించాయని కోర్టు గుర్తు చేసింది.

# ప్రధాని మోదీ సగం పనిదినాలు విదేశాల్లోనే గడుపుతున్నారు:



**న్యూఢిల్లీ:** లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ డిసెంబర్ 15వ తేదీ నుంచి జర్మనీలో పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో బీజేపీ నేతలు విమర్శలు చేస్తున్నారు. రాహుల్ గాంధీ లీడర్ ఆఫ్ పర్యటన్ అయినట్లు బీజేపీ ఆరోపించింది. ఆ వ్యాఖ్యలకు ఇవాళ రాహుల్ గాంధీ సోదరి ప్రియాంకా గాంధీ కౌంటర్ ఇచ్చారు. ప్రతిపక్ష నేత గురించి ఎందుకు అడుగుతున్నారని, ప్రధాని మోదీ తన సగం పనిదినాలను దేశం బయటే గుడుపుతున్నట్లు ప్రియాంకా ఆరోపించారు. డిసెంబర్ 15వ తేదీ నుంచి 20వ తేదీ వరకు రాహుల్ గాంధీ జర్మనీలో భారతీయులతో భేటీకానున్నారు. జర్మనీ మంత్రుల్ని కూడా ఆయన కలవనున్నారు. రాహుల్ ఈజ్ ఎల్‌వోపీ అంటే లీడర్ ఆఫ్ పర్యటన్ అని బీజేపీ పేర్కొన్నది. విదేశీ నాయకుడు తన నచ్చిన అంశాన్ని చేస్తున్నారని, విదేశీ టూరుకు వెళ్తున్నారని, శీతాకాల పార్లమెంట్ సమావేశాలు డిసెంబర్ 19వ తేదీ వరకు ఉన్నాయని, కానీ రాహుల్ గాంధీ మాత్రం డిసెంబర్ 15 నుంచి 20 వరకు జర్మనీకి వెళ్తున్నట్లు బీజేపీ ప్రతినిధి షెహజాద్ పూనావాలా తన ఎక్స్ అకౌంట్‌లో పేర్కొన్నారు. బీహార్ ఎన్నికల సమయంలోనూ రాహుల్ విదేశాల్లో ఉన్నారని, జంగిల్ సఫారీ చేసినట్లు ఆరోపించారు. రాహుల్ గాంధీపై వస్తున్న విమర్శల గురించి అడిగిన సమయంలో ప్రియాంకా గాంధీ స్పందించారు. దేశం బయటే తన సగం దినాలను ప్రధాని మోదీ గడిపేస్తున్నారని, మరి ప్రతిపక్ష నేతపై ఎందుకు ప్రశ్నలు వేస్తున్నారని ప్రియాంకా అన్నారు. జర్మనీ టూరులో రాహుల్ గాంధీతో ఇండియన్ ఓవర్‌సీస్ కాంగ్రెస్ చైర్‌పర్సన్‌కూడా వెళ్తున్నారని బల్విందర్ సింగ్ తెలిపారు.

# శశిథరూర్‌కు వీరసావర్కర్ అవార్డు తీసుకోవడం లేదన్న ఎంపీ




**న్యూఢిల్లీ:** బీజేపీకి దగ్గరవుతున్నారంటూ సొంత పార్టీ నేతల నుంచే ఇటీవల వరుస విమర్శలు ఎదుర్కొంటున్న కాంగ్రెస్ తిరువనంతపురం ఎంపీ శశిథరూర్ ను వీరసావర్కర్ పేరుతో ఏర్పాటు చేసిన అవార్డుకు నామినేట్ చేశారు. అయితే ఈ అవార్డును అందుకునేందుకు శశిథరూర్ నిరాకరించారు. అవార్డు ఏర్పాటు ఉద్దేశం, అవార్డు ఇస్తున్న ఆర్గనేజేషన్ గురించి సరైన క్లారిఫికేషన్ లేనందున ఈ గౌరవాన్ని తోసిపుచ్చుతున్నట్లు చెప్పారు. 'నేను వెళ్లడం లేదు' అని ఆన్‌లైన్ పోస్టులో ఆయన తెలిపారు. హై రేంజ్ రూరల్ డవలప్‌మెంట్ సొసైటీ (హెచ్‌ఆర్‌డీఎస్) అనే సంస్థ 'ది వీర్ సర్కర్ ఇంటర్నేషనల్ ఇంపాక్ట్ అవార్డ్ -2025'ను నెలకొల్పింది. తొలి అవార్డు గ్రహీతగా శశిథరూర్ పేరును ప్రకటించింది. న్యూఢిల్లీలోని ఎన్‌డీఎంసీ కన్వెన్షన్ హాలులో ఈ అవార్డును కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్?నాథ్ సింగ్ బుధవారంనాడు ప్రారంభించనున్నారు. జాతీయ అభివృద్ధి, సామాజిక సంస్కరణలు, మనవతా సేవకు పాటుపడిన వ్యక్తులు, సంస్థలను ఈ అవార్డుతో గౌరవించనున్నారు. మీడియా వార్తలతోనే తెలిసింది. ఈ అవార్డు గురించి శశిథరూర్‌ను మీడియా ప్రశ్నించగా, తాను మంగళవారంనాడు కేరళలో ఉన్నప్పుడు మీడియా వార్తల ద్వారానే ఈ విషయం తెలిసిందని చెప్పారు. ఈ అవార్డు గురించి తనకు తెలియదని, అవార్డును కూడా తీసుకోవడం లేదని చెప్పారు. నిర్వాహకులు తన పేరును ప్రకటించినప్పుడు ముందుగా తనను సంప్రదించకపోవడాన్ని ఆయన తప్పుపట్టారు. అవార్డు తీసుకునేందుకు అంగీకరించేదీ లేనిదీ తెలుసుకోకుండా నిర్వహకులు తన పేరు ప్రకటించడం బాధ్యతారాహిత్యమని అన్నారు. ఢిల్లీలోని పలు మీడియా సంస్థలు ఈరోజు కూడా తనను ఇదే ప్రశ్న వేశాయని, వీరసావర్కర్ పేరుతో ఏర్పాటు చేసే అవార్డును తీసుకోరాదని పార్టీ సహచరులు కూడా గట్టిగా నమ్ముతుంటారని చెప్పారు.

# ఏడేళ్ల బాలికపై అత్యాచారయత్నం



**గుజరాత్ :** ఢిల్లీ నిర్భయ కేసును పోలిన దారుణ అత్యాచార ఘటన గుజరాత్‌లో జరిగింది. రాజ్‌కోట్ జిల్లాలోని కూలీ కుటుంబానికి చెందిన ఏడేళ్ల బాలికపై ఓ కామాంధుడు అత్యాచారం చేయడానికి ప్రయత్నించాడు. అంతేకాకుండా ఆమె ప్రైవేట్ భాగంలోకి రాడ్‌ను చొప్పించాడు. ప్రస్తుతం బాలికకు రాజ్‌కోట్‌లోని జనానా ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు. పోలీసులు ప్రధాన నిందితుడిని గుర్తించి అరెస్టు చేశారు. పోలీసుల వివరాల ప్రకారం, దహోద్ పంథక్‌కు చెందిన ఒక కూలీ కుటుంబం అత్కోట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒక గ్రామానికి సమీపంలోని పొలంలో వ్యవసాయ కూలీలుగా పనిచేస్తోంది. డిసెంబర్ 4న ఆ కుటుంబం పొలంలో పనిచేస్తుండగా, వారి ఆరేళ్ల కుమార్తె అక్కడ ఆడుకుంటోంది. ఆ సమయంలో గుర్తు తెలియని వ్యక్తి బాలికను ఎత్తుకుని వెళ్లిపోయాడు. నిర్మానుష్య ప్రదేశానికి తీసుకెళ్లి అత్యాచారం చేసేందుకు ప్రయత్నించాడు. బాలిక నోటిని మూసి నిందితుడు బాలిక నోటిని చేతితో మూసివేసి అఘాయిత్యం చేయడానికి ప్రయత్నించాడు. ఆ తర్వాత, బాలిక కేకలు వేయడంతో ఆమె ప్రైవేట్ భాగంలోకి రాడ్ లాంటి పదునైన ఆయుధాన్ని చొప్పించాడు. దీని కారణంగా బాలికకు తీవ్ర రక్తస్రావం అయింది. దీంతో నిందితుడు బాలికను అక్కడే వదిలి పారిపోయాడు. అక్కడి కాసేపటికే బాలిక కనిపించకపోవడాన్ని కుటుంబసభ్యులు గుర్తించారు. దీంతో వెతకగా ఓ చోట బాలిక కనిపించింది. అప్పుడు ఆమెకు తీవ్రంగా రక్తస్రావం అవుతుంది. బాలిక పరిస్థితి విషమంగా ఉండటం చూసి, కుటుంబ సభ్యులు వెంటనే ఆమెను రాజ్‌కోట్‌లోని జనానా ఆస్పత్రికి తీసుకెళ్లారు. ప్రస్తుతం బాలిక చికిత్స పొందుతోంది. ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేశారు. వెంటనే విచారణ ప్రారంభించారు. నిందితుడిని 30 ఏళ్ల రాంసింగ్ టెర్సింగ్?గా గుర్తించారు. ఘటన జరిగిన పొలం పక్కన ఉన్న పొలంలో నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు 10 బృందాలను ఏర్పాటు చేసి నిందితుడిని వెతికారని రాజ్‌కోట్ రూరల్ ఎస్పీ విజయ్‌సింగ్ గుర్జార్ తెలిపారు. దాదాపు 100 మంది అనుమానితులను విచారించామని చెప్పారు. 10 మందిని బాలిక ముందు హాజరుపరిచినట్లు వెల్లడించారు. బాలిక ప్రధాన నిందితుడు 30 ఏళ్ల టెర్సింగ్‌ను గుర్తించగా, వెంటనే అరెస్ట్ చేసినట్లు తెలిపారు. నిందితుడు మధ్యప్రదేశ్‌లోని అలీరాజ్‌పూర్ నివాసిగా తెలిపారు. అతడు అత్కోట్‌లో పనిచేస్తున్నాడు. నిందితుడికి వివాహమై ఒక కుమార్తె, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఇటీవల, మహారాష్ట్రలోని పుణెలో దారుణ ఘటన వెలుగు చూసింది. అపార్ట్‌మెంట్ ఫ్లాట్?లోకి డెలివరీ ఏజెంటు పేరు చెప్పి వచ్చిన యువకుడు, ఓ ఐటీ ఉద్యోగురాలిపై అత్యాచారానికి పాల్పడ్డాడు. అంతేకాదు బాధితురాలి ఫోన్?లో సెల్ఫీ తీసుకుని మళ్లీ వస్తానంటూ మెసేజ్ యాడ్ చేసి మరీ వెళ్లాడు. తాను బాధితురాలు ఫోటోలు తీశానని, పోలీసులకు చెబితే వైరల్ చేస్తానని కూడా బెదిరించాడు. అ కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టి అతడిని అరెస్ట్ చేశారు. ఆ పూర్తి వార్త కోసం ఇక్కడ క్లిక్ చేయండి.

# కొనసాగుతున్న విమానాల రద్దు.





దేశంలో అతిపెద్ద విమానసంస్థ అయిన ఇండిగో ప్రస్తుతం తొలిసారిగా క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటున్నది. చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా సేవలు ప్రభావితమయ్యాయి. పెద్ద ఎత్తున విమానాలు రద్దుకావడం, రీషెడ్యూల్ కావడంతో ప్రయాణికులు సైతం తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఇప్పటికే విమానయాన మంత్రిత్వశాఖ విమానాల్లో కోతలు విధిస్తూ నిర?యం తీసుకుంది. తాజాగా డీజీసీఏ సమన్లు జారీ చేసింది. గురువారం మధ్యాహ్నం 3 గంటల్లోగా సేవల అంతరాయంపై సమగ్ర డేటా, అప్‌డేట్స్‌ను అందించాలని ఇండిగో సీఈవోను ఆదేశించింది. ఇండిగో సంక్షోభం బుధవారం సైతం కొనసాగింది. దేశవ్యాప్తంగా పలు నగరాల్లోనూ విమానాలను రద్దయ్యాయి. బెంగళూరులో 61 విమానాలు రద్దయ్యాయి. అయితే, మంగళవారం ఇండిగో సీఈవో పీటర్ ఎల్బర్స్ విమానాయన సేవలు ప్రస్తుతం సాధారణంగా ఉన్నాయని.. గతంలోనే విమానాలను రాకపోకలు సాగిస్తాయని ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే తాజాగా డీజీసీఏ ఆదేశాలు జారీ చేసింది. సంబంధిత అన్ని విభఎీూగాల సీనియర్ అధికారులతో సమావేశానికి హాజరుకావాలని సీఈవోను ఆదేశించినట్లు డీజీసీఏ వెల్లడించింది. విమానాల సేవలు పునః ప్రారంభం, పైలట్స్, సిబ్బంది రిక్రూట్‌మెంట్ ప్లాన్, రద్దయిన విమానాల సంఖ్య, ఇప్పటి వరకు చెల్లించిన రీఫండ్‌కు సంబంధించిన సమాచారాన్ని సమర్పించాలని ఎయిర్‌లైన్స్‌ను ఆదేశించింది. ఇండిగో రోజుకు దాదాపు 2,300 విమానాలను నడుపుతున్నది. ఏవియేషన్ మార్కెట్‌లో ఇండిగోకు 60శాతం కంటే ఎక్కువ వాటా ఉన్నది. సంక్షోభం కారణంగా మార్కెట్ క్యాప్ సుమారు రూ.21వేల కోట్లు పతనమైంది. ఓ వైపు పరిస్థితి మెరుగుపడిందని ఎయిర్‌లైన్స్ చెబుతున్నా.. దేశవ్యాప్తంగా ఇంకా విమానాల రద్దు కొనసాగుతూనే ఉన్నది.

# నేనే నిజమైన ప్రతిపక్షనేతను అడ్జస్ట్‌మెంట్ రాజకీయ నేతను కాను.



**బెంగళూరు:** 'నేనే నిజమైన ప్రతిపక్ష నేతనని' అడ్జస్ట్?మెంట్ రాజకీయ నేతను కానని విజయపుర ఎమ్మెల్యే బసనగౌడ పాటిల్ యత్నాళ్‌మండిపడ్డారు. మంగళవారం బెళగావి శాసనసభ సమావేశాలలో ప్రశ్నోత్తరాల వేళ రాష్ట్రంలో సాగునీటి పథకాలకు సంబంధించి భూస్వాధీన ప్రక్రియపై ఆయన ప్రసంగించారు. క ృషా? ఎగువ ప్రాజెక్టు నిర్మాణాలు జరిగి ఆరు దశాబ్దాలు పూర్తయినా సమస్య పరిష్కారం కావడం లేదన్నారు. ప్రధానంగా క ృషా? నదికి అనుబంధంగా మాజీ ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రి పాలనలో ప్రారంభమైందని ఇప్పటికి ఆరు దశాబ్దాలు ముగిసినా ఇంకా మూడోవిడత పనులు చేపట్టలేదన్నారు. ప్రాజెక్టు పూర్తయితే ఉత్తరకరా?టకకు శాశ్వతంగా సాగు, తాగునీరు సాధ్యం కానుందన్నారు. ముంపు పరిహారం, పునరావాసం, కాలువల నిర్మాణాలు చేపట్టాల్సి ఉంటుందన్నారు. వీటికి రూ.70వేల కోట్ల మేర పరిహారం ఖర్చు కానుండగా ఆల్మట్టి ప్రాజెక్టు ఎత్తు పెంచేందుకు మరో రూ.50వేల కోట్లు అవసరమన్నారు. ఇలా క ృషా? ఎగువ ప్రాజెక్టుకు కనీసంగా రూ.1.20లక్షల కోట్లు అవసరం కానుందన్నారు. ఎన్నేళ్ళకు గ్రాంట్లు మంజూరు సాధ్యం కానుందన్నారు. 2023లోనే పరిహారానికి సంబంధించి కోర్టు అవార్డుకు అనుబంధంగా ఇవ్వాలన్నారు. పరిహారం విషయంలో కోర్టు సూచించిన మేరకు ఇవ్వాలని పట్టుబట్టారు.

# ఎస్పీ వార్నింగ్ అక్కడ 41 మందిని బలిగొన్నారు ఇక్కడా అవే వేషాలా



**పుదుచ్చేరి:** "అక్కడ 41 మందిని పొట్టనబెట్టుకున్నారు. ఇక్కడా అవే వేషాలా?.. అనుమతి మేరకు నడుచుకోండి. సభకు భద్రత కల్పించడమెలాగో నాకు తెలుసు. మీలాంటి వారి సలహాలు నాకు అక్కర్లేదు. జాగ్రత్తగా మసలుకోండి" అంటూ టీవీకే నేత బుస్సీ ఆనంద్‌ను పుదుచ్చేరి ఎస్పీ ఈషా సింగ్() హెచ్చరించారు. ఎవరి మెప్పు కోసమో ఇష్టానుసారంగా జనాలను తరలిస్తానంటే కుదరదని తేల్చి చెప్పారు. ప్రస్తుతం ఈ వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. అనేకమంది ఆమె ధైర్యాన్ని మెచ్చుకుంటూ ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. పుదుచ్చేరిలో టీవీకే బహిరంగ సభ కోసం నిబంధనలతో అనుమతిచ్చిన విషయం తెలిసిందే. ఈ సభకు 5 వేల మందికి మాత్రమే అనుమతి ఇచ్చారు. ఆ మేరకు ఆహ్వానితులకు పాస్‌లు కూడా పంపిణీ చేశారు. పాస్‌లున్నవారిని మాత్రమే అనుమతించాలని పోలీసులకు సూచనలు వెళ్లాయి. అయితే సభా ప్రాంగణం వద్దకు వచ్చిన బుస్సీ ఆనంద్.. పాసుల్లేని వారిని కూడా లోనికి పంపించాలని పోలీసులపై ఒత్తిడి చేశారు. గమనించిన ఎస్పీ ఈషా సింగ్ అతడిని గట్టిగా మందలించారు.

# కుప్పకూలిన నాలుగంతస్తుల భవనాలు.19 మంది మృతి

**నార్త్ ఆఫ్రికా:** దేశమైన మొరాకో లో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. అత్యంత జనసాంద్రత కలిగిన నగరాల్లో ఒకటైన ఫెజ్ లో నాలుగు అంతస్తులు ఉన్న రెండు నివాస భవనాలు కుప్పకూలిపోయాయి . ఈ ఘటనలో 20 మంది వరకూ ప్రాణాలు కోల్పోయారు.
స్థానిక మీడియా నివేదికల ప్రకారం.. అల్-ముస్తాక్బాల్ పరిసరాల్లో పక్క పక్కనే ఉన్న రెండు నాలుగు అంతస్తుల భవనాలు ఒక్కసారిగా కుప్పకూలాయి. ఈ భవనాల్లో ఎనిమిది కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. ఈ ప్రమాదంలో ఇప్పటి వరకూ 19 మంది ప్రాణాలు కోల్పోగా.. 16 మంది గాయపడ్డారు. ప్రమాద సమాచారం అందుకున్న స్థానిక అధికారులు హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. శిథిలాల కింద చిక్కుకున్న వారిని రక్షించి చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ భవనాలు చాలా కాలంగా నిర్లక్ష్యానికి గురయ్యాయని అధికారులు తెలిపారు.

# మీకు కూడా గోర్లు కొరికే అలవాటు ఉందా

**చాలామందికి ఉండే బాడ్ హ్యాబిట్స్ లో గోర్లు కొడకడం కూడా ఒకటి. కొంతమంది ఒత్తిడిగా ఫీల్ అయినప్పుడు మరికొందరు అనవసరంగా గోర్లు కొరుకుతూ ఉంటారు. నిజానికి గోర్లు కొరకడం అన్నది నిజంగా ఒక చెడ్డ అలవాటు అని చెప్పవచ్చు. ఇలా గోర్లు కొరకడం అన్నది ఆరోగ్యపరంగానే కాకుండా ఆధ్యాత్మికంగా కూడా మంచిది కాదు. కొందరు టైం పాస్ కోసం కూడా గోర్లు కొరుకుతూ ఉంటారు. అది చెడ్డ అలవాటు అని తెలిసి కూడా చాలామంది మానుకోరు. ఒకవేళ మీకు కూడా గోర్లు కొరకే అలవాటు ఉంటే వెంటనే మానుకోండి. మరి గోర్లు కొరకడం వల్ల ఎటువంటి సమస్యలు వస్తాయో ఇప్పుడు మనం తెలుసుకుందాం..**



గోరు కొరకడం వల్ల దంతాలు పగిలిపోవచ్చు. పళ్ల మీద ఉండే రూట్ తొలగిపోతుంది. దంతాల నష్టానికి కూడా దారి తీస్తుంది. దంతాలు దెబ్బతినడమే కాకుండా గోళ్లలో ఉండే బ్యాక్టీరియా నోటిలోకి చేరిపోతుంది. అవి శుభ్రంగా కనిపించనప్పటికీ కంటికి కనిపించని కోలి, సాల్మొనెల్లా వంటి ప్రమాదకరమైన బ్యాక్టీరియా ఉంటుంది. ఇవి రోగాల్ని వ్యాప్తి చేస్తాయి. గోళ్ళు కొరికినప్పుడు ఈ బ్యాక్టీరియా వేళ్ళ నుంచి నోట్లోకి వెళ్ళి పేగులకు వ్యాపిస్తుంది. ఇది తీవ్రమైన జీర్ణాశయాంతర ఇన్ఫెక్షన్లకు దారి తీస్తుంది. గోరు కొరికేవారికి బ్రక్సిజమ అభివృద్ధి చెందే అవకాశం ఉంటుంది. అంటే నిద్రలో పళ్ళు కొరికే అలవాటు వస్తుంది. దీని వల్ల తలనొప్పి, ముఖం నొప్పి, చిగుళ్ళు వాపు, దంతాలు సున్నితత్వం, దంతాలు విరిగిపోవడం కూడా జరుగుతుంది. ఇవే కాదు నిద్రలో పళ్ళు కొరికే సమస్య వల్ల నిద్రకి ఆటంకం ఏర్పడుతుంది. దీని వల్ల ఇతర అనారోగ్య సమస్యలు ఎదురవుతాయి. అదే పనిగా గోళ్ళు కొరుక్కునే వ్యక్తులు

పరోచినియా బారిన పడతారు. ఇది చేతి వేళ్ళపై ఇన్ఫెక్షన్, ఎరుపు, వాపు, చీముకు కారణమవుతుంది. శస్త్ర చికిత్స ద్వారా గోరు తీసేయాల్సిన పరిస్థితి వస్తుంది. పిల్లలు, యుక్త వయసు వాళ్ళు గోరు కొరకడానికి ఎక్కువగా అవకాశం ఉంటుంది. కొందరు గోర్లు పెరగకుండా ఉండడం కోసం అలా కొరుకుతూ ఉంటాము అని చెబుతూ ఉంటారు. అయితే అలా ఆలోచించేవారు గోర్లను కొరకడానికి బదులుగా నెయిల్ కట్టర్ సహాయంతో గోర్లను కత్తిరించుకోవడం మంచిది.

## కాఫీ/టీ తాగిన వెంటనే నీళ్లు తాగుతున్నారా?

**కాఫీ, టీలు శరీరానికి శక్తినిచ్చి, మనస్సును రిలాక్స్‌గా ఉంచడంలో సహాయపడతాయి. ఇలాంటి కాఫీ, టీలు తాగుతూ చాలా మంది తప్పు చేస్తుంటారు. అంటే కాఫీ లేదా టీ తాగిన తర్వాత నీళ్లు తాగడం. ఈ రకమైన అలవాటు మీ ఆరోగ్యానికి హాని కలిగిస్తుందని మీకు తెలుసా? కాఫీ, టీలు తాగిన వెంటనే నీళ్లు తాగితే ఎలాంటి సమస్యలు ఎదురవుతాయో కింద చూద్దాం.**





1. కడుపు సమస్యలు.. టీ లేదా కాఫీ తాగిన తర్వాత చల్లని నీరు తాగడం వల్ల పొట్టలో రకరకాల సమస్యలు వస్తాయి. అలాగే కాఫీ, టీలు తాగిన వెంటనే నీళ్లు తాగితే కడుపునొప్పి, అసిడిటీ, మలబద్ధకం, జీర్ణ సమస్యలు వస్తాయి.
2. దంతాలకు హానికరం.. పళ్లపై మరకలు పడకుండా ఉండేందుకు కాఫీ, టీ తాగిన తర్వాత నీళ్లు తాగుతామని చాలా మంది కారణం చెబుతుంటారు. కానీ నిజానికి వేడివేడి కాఫీ, టీ, చల్లటి నీళ్లు తాగడం వల్ల పళ్లలో రకరకాల సమస్యలు వస్తాయి. ఎందుకంటే చల్లని పానీయం తర్వాత వేడి పానీయం తాగడం వల్ల నోటిలోని నరాలకు మరియు దంతాల పై పొరకు సమస్యలు వస్తాయి.
3. ముక్కు నుండి రక్తం,,, కొంతమందికి కాఫీ లేదా టీ తాగిన తర్వాత ముక్కు నుండి రక్తం కారుతుంది. ముక్కు నుండి రక్తం రావడానికి చాలా కారణాలు ఉన్నాయి. ఇలా ముక్కు నుంచి రక్తం కారుతున్నట్లయితే వెంటనే కాఫీ, టీలు తాగి నీళ్లు తాగే అలవాటు మానేయండి.
4. జలుబు మరియు దగ్గు... మంచి వేడి కాఫీ లేదా టీ తాగిన వెంటనే చల్లని నీరు తాగడం వల్ల జలుబు, దగ్గు వంటి సమస్యలు వస్తాయి. అదనంగా, ఈ అలవాటు గొంతులో అడ్డంకిని కలిగిస్తుంది మరియు బొంగురుపోయే సమస్యను కూడా కలిగిస్తుంది. కాబట్టి కాఫీ, టీ తాగిన తర్వాత నీళ్లు తాగకండి.

నిరాకరణ: పైన ఇవ్వబడిన సమాచారం ఇంటర్నెట్‌లో అందుబాటులో ఉన్న ఊహలు మరియు సమాచారంపై ఆధారపడి ఉంటుంది మరియు విశ్వసనీయతకు హామీ లేదు. తెలుగు బోల్డ్ స్కై కథనానికి సంబంధించిన సమాచారాన్ని ధృవీకరించలేదు. మరియు మా ఏకైక ఉద్దేశం సమాచారాన్ని అందించడమే. దానిని ఇలా తీసుకోవాలి సమాచారం మాత్రమే. ఏదైనా సమాచారం లేదా ఊహను సాధన చేయడానికి లేదా అమలు చేయడానికి ముందు. , దయచేసి సంబంధిత నిపుణులను సంప్రదించండి.

## కీళ్ల నొప్పులు తగ్గాలంటే పరగడుపున నెయ్యితో అలా చేయాల్సిందే?

నెయ్యి వల్ల ఎన్నో రకాల ప్రయోజనాలు ఉన్నాయి అన్న విషయం అందరికీ తెలిసిందే. చాలామంది అనేక రకాల వంటకాల తయారీలో, అలాగే అనేక స్వీట్లు తయారీలో కూడా నెయ్యిని ఉపయోగిస్తూ ఉంటారు. వేడి వేడి అన్నం ముద్ద పప్పు, ఆవకాయలో కొంచెం నెయ్యి వేసుకుని తింటే ఆ టేస్ట్ వేరు అని చెప్పవచ్చు. అలాగే నెయ్యి తరచుగా మన డైట్‌లో చేర్చుకుంటే ఆరోగ్యానికి మేలు జరుగుతుంది. వైద్యులు కూడా మన డైట్ లో నెయ్యిని చేర్చుకోమని చెబుతూ ఉంటారు. నెయ్యి యాంటీ ఆక్సిడెంట్లు, ఆరోగ్యకరమైన కొవ్వులు, విటమిన్లు, ఖనిజాలతో నిండి ఉంటుంది. ఆయుర్వేదం ప్రకారం నెయ్యి రోగనిరోధక శక్తిని పెంచుతుంది. శరీర కొవ్వుని తగ్గిస్తుంది. ఎముకలు, కీళ్లని బలపరుస్తుంది. రక్తాన్నిశుద్ధి చేస్తుంది. శరీర కణజాలాలు ఆరోగ్యంగా ఉండేలా చూస్తుంది. కీళ్ల నొప్పులు ఉన్నవారికి కూడా నెయ్యి ఎంతో బాగా ఉపయోగపడుతుంది అంటున్నారు వైద్యులు. అదేలాగో ఇప్పుడు మనం తెలుసుకుందాం.. ఉదయాన్నే ఖాళీ కడుపుతో నెయ్యిని కొద్ది మొత్తంలో తీసుకోవడం వల్ల అనేక ప్రయోజనాలను పొందవచ్చు. బరువు తగ్గేందుకు కూడా నెయ్యి సహాయపడుతుంది. ఇది మాత్రమే కాదు అనేక ప్రయోజనాలు అందిస్తుంది. నెయ్యిలో బ్యూట్రిక్ యాసిడ్ ఉంటుంది. విరేచనాలు వంటి జీర్ణ వ్యవస్థకి సంబంధించిన వివిధ వ్యాధుల్ని నివారించడంలో చక్కగా పని చేస్తుంది. వర్షాకాలంలో పొట్ట, జీర్ణక్రియకి సమస్యలు ఎక్కువగా తెస్తుంది. ఖాళీ కడుపుతో గోరువెచ్చని నీటితో కలిపి నెయ్యి తీసుకుంటే జీర్ణ సమస్యలు పరిష్కారం అవుతాయి. పేగు గోడల్ని శుభ్రం చేస్తుంది. కడుపు నొప్పి, ఉబ్బరం, మలబద్ధకం సమస్యలని నివారిస్తుంది. ఉదయాన్నే ఒక టీ సూపన నెయ్యి తీసుకుంటే శరీరం నుంచి టాక్సిన్స్, కొవ్వుని బయటకి పంపిస్తుంది. బరువు నియంత్రణకు సహాయపడే గుణాలు, అమైనో ఆమ్లాలు నెయ్యిలో ఉన్నాయి. ఇవి మిమ్మల్ని ఎక్కువ సేపు నిండుగా ఉండేలా చేస్తాయి. శరీరమంతా రక్త ప్రసరణ వేగవంతంగా జరిగేలా చేస్తుంది. గోరువెచ్చని నీరు, ఒక టీ స్పూన్ నెయ్యి కళ్ళకి మేలు చేస్తుంది. కంప్యూటర్లు, ఫోన్లు, టెలివిజన్ అధికంగా చూడటం వల్ల కలిగే ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడుతుంది. ఇందులో ఒమేగా 3 కొవ్వు ఆమ్లాలు పుష్కలంగా ఉన్నాయి. ఇవి దృష్టి సంబంధిత సమస్యలు నయం చేయడంలో సహాయపడతాయి. అదేవిధంగా ఆర్థరైటిస్ సమస్య ఉన్న వాళ్ళు వర్షాకాలంలో ఎక్కువగా ఇబ్బందులు పడతారు. అటువంటి వాళ్ళు ఖాళీ కడుపుతో నెయ్యి తీసుకోవడం వల్ల కీళ్ల నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. కాల్షియం లోపం ఉన్న స్త్రీలు ప్రతి రోజూ ఉదయం అల్పాహారానికి ముందు నెయ్యి తీసుకుంటే ఆ లోపం నుంచి బయట పడవచ్చు.



### శరీరంలో యూరిక్ యాసిడ్ సమస్య ఎక్కువగా ఉంటే

# వెంటనే ఇవి ట్రై చేయండి..!

**యూరిక్ యాసిడ్ శరీరంలో విషపూరితమైన పదార్థం. శరీరంలో ఇది పెరిగినప్పుడు కీళ్లలో నొప్పి, వాపు, కీళ్లనొప్పులు మొదలైన సమస్యలు మొదలవుతాయి. అంతే కాదు యూరిక్ యాసిడ్ పెరిగినప్పుడు కాలేయం సరిగా పనిచేయదు. మనం తినేవి కూడా శరీరంలో యూరిక్ యాసిడ్‌ని పెంచుతాయి. తగ్గిస్తాయి. అందువల్ల మీరు మీ ఆహారంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. యూరిక్ యాసిడ్ స్థాయిని సాధారణంగా ఉంచే వాటిని తినండి. కాబట్టి యూరిక్ యాసిడ్ పరిమాణం పెరిగినప్పుడు ఏమి తినాలి..? ఏమి నివారించాలో ఇప్పుడు తెలుసుకుందాం.**



**అరటిపండు...** శరీరంలో యూరిక్ యాసిడ్ పెరిగినప్పుడు కొందరు కీళ్ల నొప్పులతో బాధపడవచ్చు. ఇటువంటి పరిస్థితిలో మీరు మీ ఆహారంలో అరటిపండుని చేర్చవచ్చు. ఈ పసుపు పండ్లలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది శరీరంలో యూరిక్ యాసిడ్ మొత్తాన్ని తగ్గిస్తుంది. అరటిపండ్లు తినడం వల్ల మీ జీర్ణక్రియ కూడా ఆరోగ్యంగా ఉంటుంది.

**ఆపిల్...** ఆపిల్ ఫైబర్ గొప్ప మూలం. ఇది యూరిక్ యాసిడ్ తగ్గించడంలో సహాయపడుతుంది. అంతే కాకుండా యాపిల్‌లో ఉండే మాలిక్ యాసిడ్ యూరిక్ యాసిడ్ స్థాయిని తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. శరీరంలో పెరిగిన యూరిక్ యాసిడ్ ను సహజసిద్ధంగా తగ్గించుకోవాలంటే ఖచ్చితంగా మీ ఆహారంలో యాపిల్ ను చేర్చుకోండి.

**కాఫీ...**అధిక యూరిక్ యాసిడ్ స్థాయిలను సాధారణీకరించడానికి మీరు కాఫీ తాగవచ్చు. ఇది యూరిక్ యాసిడ్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. మీరు అధిక యూరిక్ యాసిడ్‌తో బాధపడుతున్నట్లయితే, మీ ఆహారంలో పరిమిత పరిమాణంలో కాఫీని చేర్చండి.

**నిమ్మరసం**... యూరిక్ యాసిడ్ స్థాయిలను తగ్గించడంలో నిమ్మరసం బాగా ప్రాచుర్యం పొందింది. యూరిక్ యాసిడ్ పెరగడం వల్ల మీరు కీళ్ల నొప్పులతో బాధపడుతుంటే నిమ్మరసం మీకు ఆరోగ్యకరమైన ఎంపిక.

**యూరిక్ యాసిడ్ పెరిగినప్పుడు వీటిని తినకండి...** యూరిక్ యాసిడ్ పరిమాణం ఎక్కువగా ఉంటే రెడ్ మీట్, ఆర్గాన్ మీట్, సీ-ఫుడ్స్ మొదలైన వాటిని తినడం మానుకోండి. పప్పులో ప్రోటీన్లు పుష్కలంగా ఉంటాయి. ఇది మీ శరీరాన్ని అనేక వ్యాధుల నుండి రక్షిస్తుంది. శరీరంలో యూరిక్ యాసిడ్ పెరిగితే పప్పులు తినకుండా ఉండాలి. యూరిక్ యాసిడ్ స్థాయి పెరిగినప్పుడు తీపి పదార్థాలు తినకుండా ఉండాలి. శరీరంలో యూరిక్ యాసిడ్ పెరిగిపోతే అధిక రక్తపోటు, కీళ్ల నొప్పులు, కూర్చోవడంలో ఇబ్బంది, శరీరంలో వాపు వంటి సమస్యలు ఉంటాయి. అలాగే, కొన్నిసార్లు కిడ్నీ సమస్యలు, గుండెపోటు వంటి ప్రమాదకరమైన వ్యాధులు తలెత్తుతాయి. యూరిక్ యాసిడ్ సమస్యతో బాధపడుతున్నట్లయితే వీలైనంత త్వరగా వైద్యుడిని సంప్రదించాలి.

## బాడీ స్ప్రే ఎక్కువగా వాడుతున్నారా...

# అయితే ప్రమాదమే





ఈ మధ్యకాలంలో చిన్న పెద్ద అని తేడా లేకుండా ప్రతి ఒక్కరు కూడా బాడీ స్ప్రే ఉపయోగిస్తున్నారు. ముఖ్యంగా చెమట వాసన రాకుండా ఉండడానికి ఉదయం లేచినప్పటి నుంచి ఎక్కువగా బాడీ స్ప్రేలను ఉపయోగిస్తూ ఉంటారు..మార్కెట్లోకి వచ్చిన కొత్త బ్రాండ్లను సైతం ఉపయోగిస్తూ ఉంటారు.. సువాసన మాట అలా ఉంచితే దీనివల్ల అనారోగ్య సమస్యలు కూడా వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ఆరోగ్య నిపుణులు సైతం హెచ్చరిస్తున్నారు. వీటి గురించి పూర్తి వివరాలు ఇప్పుడు మనం తెలుసుకుందాం. డెయోడ్రెంట్స్ ఎక్కువగా అండర్ ఆర్మాలలో కొట్టుకోవడం ఎక్కువగా జరుగుతోందట ఆడవారిలో ఇది వృక్షోజాలకి చాలా దగ్గర ప్రాంతము కాబట్టి ఆ స్ప్రే బ్రెస్ట్ టిష్యుల పైన తీవ్రమైన ప్రభావం చూపుతోందట ఈ రకంగా బ్రెస్ట్ క్యాన్సర్ వచ్చే అవకాశం కూడా ఎక్కువ శాతం ఉందని నిపుణులు తెలుపుతున్నారు. ముఖ్యంగా ఫర్ఫ్యూమ్‌ని తయారు చేసేటప్పుడు రకరకాల కెమికల్స్ ని ఇందులో ఉపయోగిస్తూ ఉంటారు.వీటిని తయారీలో ట్రైక్లోసన్ అని పెస్టిసైడ్ కూడా ఉపయోగిం చడం జరుగుతుందట. అందువల్ల దీనిని ఎక్కువగా



ఉపయోగిస్తే చర్మానికి చాలా మంచిది కాదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. స్ప్రేలో పలు రకాల పదార్థాలు ఉంటాయి ఇవి చిన్న పిల్లలు వాడితే త్వరగా రజస్వల అయ్యే అవకాశం కూడా ఉంటుందట.. గర్భిణీ స్త్రీలు పెర్ఫ్యూమ్ బాటిల్ పైన ఎక్కువ మక్కువ చూపకూడదు.. దీనివల్ల లోపల బిడ్డకు కూడా ప్రమాదం ఏర్పడే అవకాశం ఉంటుంది. స్ప్రే లో ఎక్కువగా ఎథనాలు అనే పదార్థం ఉంటుంది. ఇది చర్మాన్ని పొడిగా మారేలా చేస్తుందట. మార్కెట్లో దొరుకుతున్న ఫర్ఫ్యూమ్లలో ఎక్కువగా అల్యూమినియం వంటి వాటిని ఉపయోగిస్తున్నారట ఈ కారణం చేత మతిమరుపు వచ్చే అవకాశం కూడా ఎక్కువగా ఉంటుందని కొన్ని అధ్యయనాలలో నిపుణులు తెలియజేసినట్లు సమాచారం. ఎక్కువగా స్ప్రే వాడడం వల్ల తలనొప్పి కూడా వస్తుందట.

చర్య
తెలుగు దిన పత్రిక
గురువారం, డిసెంబర్ 11, 2025




# సంజూ నాకు పెద్దన్నలాంటోడు



టీ20 ప్రపంచ కప్ 2026కి సంబంధించి ఇప్పటికే సన్నాహక మ్యాచులు ప్రారంభమయ్యాయి. సౌతాఫ్రికాతో జరిగిన తొలి టీ20లో టీమిండియా 101 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. అయితే జట్టులో వికెట్ కీపర్ స్థానం కోసం సంజూ శాంసన్, జితేశ్ శర్మ మధ్య తీవ్రమైన పోటీ నడుస్తుంది. ఈ క్రమంలో తొలి టీ20లో సెలక్టర్లు జితేశ్ వైపే మొగ్గు చూపడంతో.. సంజూ తుది జట్టులో స్థానం పొందలేకపోయాడు. ఈ మ్యాచులో జితేశ్ శర్మ అద్భుతమైన కీపింగ్ చేశాడు. ఏకంగా నాలుగు క్యాచులు అందుకుని జట్టులో విజయంలో కీలక పాత్ర పోషించాడు. అటు బ్యాట్‌తోనూ 10 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. ఈ మ్యాచ్ అనంతరం జితేశ్ శర్మ.. తనకు, సంజూ శాంసన్‌కు మధ్య ఉన్న అనుబ ంధాన్ని గురించి మాట్లాడాడు. 'అతడు జట్టులో ఉన్నందుకు ఆనందంగా ఉంది. నిజం చెప్పాలంటే సంజూ నాకు పెద్దన్న లాంటోడు. మా మధ్య పోటీ ఉన్న మాట వాస్తవం.. కానీ అప్పుడే మనలో దాగున్న ప్రతిభ బయ టకు వస్తుంది. ఇది జట్టుకు కూడా ఎంతో మంచిది. సంజూ అద్భుతమైన ఆటగాడు. మేమిద్దరం టీమిండియా తరపున ఆడుతున్నాం. మేం సోదరుల్లాంటివారం. చాలా సాయం చేశాడు' అని జితేశ్ శర్మ అన్నాడు.

# మెస్సీ ర్యాంప్ వాక్





సువారెజ్, జాన్ అబ్రహాం కూడా.తారాతోరణం కనువిందు

3 రోజుల్లో.. హైదరాబాద్‌కుమూడు రోజుల పర్యటనలో దేశం నలుదిక్కులను మెస్సీ చుట్టేయను న్నాడు. కోల్‌కతాలో తన భారీ విగ్రహాన్ని ఆవిష్కరించనుం డగా. భాగ్యనగరంలో ఫుట్‌బాల్ మ్యాచ్‌తో ఫ్యాన్స్‌ను ఉర్రూతలూగించనున్నాడు. తర్వాతి రోజు ముంబై ఫ్యాషన్ షోలో ర్యాంప్ వాక్..చివరగా ఢిల్లీలో మోదీని కలిసిన అనంతరం గ్రాండ్‌గా భారత్‌కు బై..బై!కోల్‌కతా: భారత పర్యటనలో భాగంగా అర్జెంటీనా ఫుట్‌బాల్ స్టార్ లియోనెల్ మెస్సీ ఓ ఫ్యాషన్ షోలో పాల్గొననున్నాడు. స్వచ్ఛంద సంస్థ కోసం విరాళాల సేకరణలో భాగంగా ఆదివారం ముంబైలో ఈ ర్యాంప్ వాక్‌ను ఏర్పాటు చేసినట్టు ప్రమోటర్ దత్తా మంగళవారమిక్కడ తెలిపాడు. ముంబై లెగ్‌ను వాంఖడే స్టేడియంలో 14వ తేదీ సాయంత్రం 5 నుంచి షెడ్యూల్ చేశారు. 45 నిమిషాలపాటు సాగే ఫ్యాషన్ షోలో ఉరుగ్వే మాజీ స్ట్రయికర్ లూయిస్ సువారెజ్, అర్జెంటీనా మిడ్‌ఫీల్డర్ రోడ్రిగో డి పాల్‌తో కలసి మెస్సీ ర్యాంప్ వాక్ చేయనున్నట్టు దత్తా చెప్పాడు. ప్రముఖ క్రికెటర్లు, మోడల్స్‌తోపాటు బాలీవుడ్ నటులు టైగర్, జాకీ ష్రాఫ్, జాన్ అబ్రహాం కూడా ఈ కార్యక్రమానికి హాజరుకానున్నారు. అంతేకాకుండా స్పానిష్ మ్యూజిక్ షోలో కూడా సువారెజ్ భాగం కానున్నాడు. 2022 వరల్డ్‌కప్‌నకు సంబంధించిన మెస్సీ జ్ఞాపికలను వేలానికి ఉంచే చాన్సుంది.70 అడుగుల విగ్రహావిష్కరణ..వాస్తవంగా మెస్సీ మూడు రోజుల పర్యటన కోల్‌కతా నుంచి ఆరంభం కానుంది. శుక్రవారం అర్ధరాత్రి అతడు ఇక్కడకు చేరుకోనున్నాడు. శ్రీభూమిలో ఏర్పాటు చేసిన 70 అడుగుల తన విగ్రహాన్ని మెస్సీ ఆవిష్కరించాల్సి ఉంది. కానీ, భద్రతాపరమైన కారణాల రీత్యా హోటల్ నుంచే వర్చువల్‌గా మెగా విగ్రహాన్ని మెస్సీ ఆవిష్కరించనున్నాడు. ఫైబర్ గ్లాస్‌తో నిర్మిస్తున్న ఈ విగ్రహం కోసం దాదాపు రెండు నెలలుగా కార్మికులు శ్రమిస్తున్నారు. శనివారం ఉదయం 9.30 నుంచి 10.30 వరకు అతిథుల మీట్ అండ్ గ్రీట్ జరగనుండగా.. అర్జెంటీనా-భారత్ ఫుడ్‌ఫెస్టివల్ ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. తర్వాత మెస్సీ సాల్ట్ లేక్ స్టేడియం చేరుకోనున్నాడు. ఇక్కడ భారీ చిత్రాన్ని కూడా మెస్సీకి బహూకరించే అవకాశం ఉందని దత్తా చెప్పాడు. ఆ తర్వాత 2 గంటలకు హైదరాబాద్ పయనమవుతాడని తెలిపాడు. సౌత్ టూర్‌లో భాగంగా రాత్రి 7 గంటలకు ఉప్పల్‌లో జరిగే 'గోట్'కప్'లో మెస్సీ పాల్గొననున్నాడు. 7-7 సెలెబ్రిటీ మ్యాచ్‌లో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డితో కలసి మెస్సీ ఆడనున్నాడు. మెస్సీ రాకను పురస్కరించుకొని సంగీ త విభావరిని కూడా ఏర్పాటు చేశారు.ఆఖర్లో మోదీని కలసి.టూర్ ముగింపులో భాగంగా సోమవారం ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోదీని మెస్సీ కలుసుకోనున్నాడు. కూడా లియోనెల్ సన్మానించనున్నాడు. 9 మంది సభ్యుల సెలెబ్రిటీ మ్యాచ్‌లో కూడా పాల్గొనే చాన్సుంది.

# 140కోట్ల మనసులను గెలిచిన హార్ధిక్




కటక్‌లోని బారాబతి స్టేడియంలో జరిగిన దక్షిణాఫ్రికాతో మొదటి టీ20 మ్యాచ్‌లో భారత్ 101 పరుగుల భారీ తేడాతో ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో ఆల్‌రౌండర్ ప్రదర్శనతో మెరిసిన హార్ధిక్ పాండ్యాను ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్?గా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన పాండ్యా, తాను ఎల్లప్పుడూ తన కంటే దేశానికే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తానని, అవకాశం వచ్చినప్పుడు తన అత్యుత్తమ ప్రదర్శన ఇచ్చానని తెలిపారు.సెప్టెంబర్‌లో శ్రీలంకతో జరిగిన ఆసియా కప్ 2025 మ్యాచ్‌లో గాయపడిన తర్వాత హార్దిక్ పాండ్యా కొంతకాలం క్రికెట్‌కు దూరంగా ఉన్నాడు. ఆ గాయం నుంచి కోలుకున్నాక, సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో అద్భుతంగా రాణించాడు. ఆ తర్వాత సౌతాఫ్రికాకు వ్యతిరేకంగా టీ20 సిరీస్‌కు ఎంపికైన పాండ్యా, తన ఫిట్‌నెస్‌ను మైదానంలో నిరూపించుకున్నాడు. ఈ మ్యాచ్‌లో అతను 28 బంతులు ఎదుర్కొని, 6 ఫోర్లు, 4 సిక్సర్ల సహాయంతో 59 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. ఆ తర్వాత బౌలింగ్‌లో రెండు ఓవర్లు వేసి కేవలం 16 పరుగులు మాత్రమే ఇచ్చి ఒక వికెట్ కూడా పడగొట్టాడు.ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు గెలిచిన తర్వాత హార్దిక్ పాండ్యా మాట్లాడుతూ.. "నేను నా షాట్లను నమ్మాలి. ఇక్కడ మీరు కొంచెం ధైర్యం చూపించాలి. ఇది కేవలం బలం ఉపయోగించాల్సిన మ్యాచ్ కాదు, టైమింగ్‌పై దృష్టి పెట్టాల్సిన మ్యాచ్. నేను నా బ్యాటింగ్ పట్ల చాలా సంతృప్తిగా ఉన్నాను. గత 6-7 నెలలు ఫిట్‌నెస్ పరంగా నాకు చాలా అద్భుతంగా ఉంది. గత 50 రోజుల్లో నాకు ఇష్టమైన వారికి దూరంగా ఉండి, ఎన్సీఏలో సమయం గడిపి, ప్రతి అంశంపై పని చేయడం, ఆ కృషికి మైదానంలో ఫలితం దొరికినప్పుడు చాలా సంతృప్తినిస్తుంది" అని చెప్పాడు.పాండ్యా తన మాటలను కొనసాగిస్తూ.. "మీకు ఫలితాలు వచ్చినప్పుడు చాలా బాగుంటుంది. హార్దిక్ పాండ్యా ఏం కోరుకుంటున్నాడు అనే దానితో సంబంధం లేదు, భారత్ ఏం కోరుకుంటుంది అనేదే ముఖ్యం. నాకు అవకాశం వచ్చినప్పుడల్లా, నా అత్యుత్తమ ప్రదర్శన ఇవ్వడానికి ప్రయత్నిస్తాను. కొన్ని రోజులు బాగా ఆడతాను, కొన్ని రోజులు ఆడలేకపోవచ్చు, కానీ నా మైండ్‌సెట్ ఎల్లప్పుడూ నాకు సహాయపడుతుంది. నా మొత్తం కెరీర్‌లో నేను ఆడిన ఏ జట్టుకైనా, దేశానికి మొదటి స్థానం ఇవ్వడానికి ప్రయత్నించాను" అని భావోద్వేగంతో వ్యాఖ్యానించారు. ఈ మ్యాచ్‌లో టాస్ ఓడిపోయి మొదట బ్యాటింగ్ చేసిన టీమిండియా 6 వికెట్లు కోల్పోయి 175 పరుగులు చేసింది. దీనికి సమాధానంగా సౌతాఫ్రికా జట్టు 12.3 ఓవర్లలో కేవలం 74 పరుగులకే ఆలౌట్ అయింది.

# తక్కువ వడ్డీకి బ్యాంక్ నుంచి రూ.60 లక్షల హోమ్ లోన్





ప్రస్తుత కాలంలో ఇల్లు కొనాలని ఎవరు చూస్తున్నా.. హోమ్ లోన్ గురించి తప్పక ఆలోచిస్తారు. దేశంలోని చాలా మంది ప్రజలు తమ కలల ఇంటిని పొందడానికి గృహ రుణాలపై ఆధారపడతారు. అన్ని ఇతర రుణాలతో పోలిస్తే హోమ్ లోన్లు లాంగ్ డ్యూరేషన్‌తో ఉంటాయి. అందువల్ల వడ్డీ రేటు అత్యల్పంగా ఉంటుంది. దేశంలో అతిపెద్ద ప్రైవేట్ బ్యాంకు అయిన బ్యాంక్ ప్రస్తుతం 7.90 శాతం వడ్డీ రేటుతో ప్రారంభమయ్యే గృహ రుణాలను అందిస్తోంది.ఈ సంవత్సరం ఆర్‌బిఐ రెపో రేటును బాగానే తగ్గించింది, దీని కారణంగా మార్కెట్లో గృహ రుణాలు సహా ఇతర రుణాల వడ్డీ రేట్లు కూడా తగ్గాయి. ఆర్‌బిఐ నిర్ణయం తర్వాత హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ గృహ రుణాల వడ్డీ రేట్లను తగ్గించడం ద్వారా వినియోగదారులకు ప్రయోజనం కలిగించింది. రూ.60 లక్షల గృహ రుణం పొందడానికి అవసరమైన జీతం గురించి మాట్లాడుకుంటే, మీరు 30 సంవత్సరాల కాలానికి రూ.60 లక్షల గృహ రుణం తీసుకోవాలనుకుంటే, మీ నెలవారీ జీతం 7.90 శాతం వడ్డీ రేటుతో కనీసం రూ.88,000 ఉండాలి. మీ పేరు మీద ఇప్పటికే ఏదైనా ఇతర రుణం ఉంటే, అది రుణ పరిమితి, అర్హతపై ఎఫెక్ట్ చూపిస్తుంది.60 లక్షల రుణంపై ఈఎంఐ ఎంత ఉంటుందనే దాని గురించి మనం మాట్లాడుకుంటే, %ఎణఖీజ% బ్యాంక్ 7.90 శాతం వడ్డీ రేటు, 30 సంవత్సరాల కాలపరిమితితో రూ.60 లక్షల గృహ రుణంపై ప్రతి నెలా దాదాపు రూ.44,000 ఈఎంఐ చెల్లించాల్సి ఉంటుంది. రుణ ఆమోదం, వడ్డీ రేట్లను నిర్ణయించడంలో క్రెడిట్ స్కోరు చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. మీ క్రెడిట్ స్కోరు పేలవంగా ఉంటే, బ్యాంకు మీ రుణ దరఖాస్తును తిరస్కరించవచ్చు. మీకు మంచి క్రెడిట్ స్కోరు ఉంటే, మీరు బ్యాంకుతో తక్కువ వడ్డీ రేటు కోసం కూడా చర్చలు జరపవచ్చు.

# ఆ కరెన్సీ ఇకపై చెల్లదా దేశ ప్రజలకు హెచ్చరిక జారీ చేస్తూ ఆర్‌బిఐఎలాంటి క్లారిటీ ఇచ్చిందంటే




2016 నుంచి కరెన్సీ ముద్రణ, ఉపసంహరణ, రద్దు వంటి వాటి గురించి ఎప్పుడూ చర్చ ఉండనే ఉంటుంది. అయితే తాజాగా నాణేల ముద్రణ నిలుపుదల గురించి తీవ్ర చర్చ అయితే జరుగుతోంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మరోసారి ప్రజలకు హెచ్చరిక జారీ చేసింది. ఆర్‌బిఐ అధికారిక వాట్సాప్ నంబర్‌కు పంపిన కొత్త సందేశంలో నాణేల గురించి వ్యాపించే ఎలాంటి తప్పుడు సమాచారం లేదా పుకార్లను ప్రజలు నమ్మవద్దని కేంద్ర బ్యాంకు స్పష్టంగా పేర్కొంది.గత కొన్ని సంవత్సరాలుగా దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో వివిధ పుకార్లు వ్యాపించాయి. ప్రత్యేకంగా రూపొందించిన రెండు రూపాయల నాణెం ఇప్పుడు చెలామణిలో లేదని కొందరు వాదిస్తున్నారు, మరికొందరు చిన్న ఒక రూపాయి నాణెం నకిలీదని వాదిస్తున్నారు, మరికొందరు 50 పైసల నాణెం నిలిపివేయబడిందని నమ్ముతారు. ఈ అపోహలన్నింటినీ %=దీ×% పూర్తిగా తోసిపుచ్చింది. వివిధ విలువల నాణేల డిజైన్లు భిన్నంగా ఉంటాయని, అన్ని డిజైన్లు చెల్లుబాటు అవుతాయని కేంద్ర బ్యాంకు తెలిపింది. డిజైన్‌లో మార్పు చేసినంత మాత్రాన నాణెం చెల్లదు. 50 పైసలు, 1 రూపాయి, 2 రూపాయలు, 5 రూపాయలు, 10 రూపాయలు, 20 రూపాయల విలువల నాణేలన్నీ ప్రస్తుతం చట్టబద్ధమైనవని, లావాదేవీలలో ఆమోదించ బడాలని రిజర్వ్ బ్యాంక్ తెలిపింది.నాణేలు చాలా కాలం పాటు చెలామణిలో ఉన్నందున, పాత డిజైన్లు కూడా పూర్తిగా చెల్లుబాటు అవుతాయని ఆర్‌బిఐ స్పష్టం చేసింది. సోషల్ మీడియాలో లేదా స్థానిక స్థాయిలో ధృవీకరణ లేకుండా వ్యాప్తి చెందుతున్న ఏవైనా వాదనలను నమ్మవద్దని బ్యాంక్ ప్రజలను కోరింది. నిజమైన, నకిలీ కరెన్సీ, కొత్త నియమాలు, పద్ధతుల గురించి ప్రజలకు కచ్చితమైన సమాచారం లభించేలా సెంట్రల్ బ్యాంక్ కాలాను గుణంగా వాస్తవ తనిఖీ, అవగాహన సందేశాలను విడుదల చేస్తుంది. ఈ కొత్త సందేశంతో అన్ని నాణేలు చెల్లుబాటు అయ్యేవని, ఎటువంటి పుకార్ల తప్పుదారి పట్టించవద్దని %=దీ×% మరోసారి ప్రజలకు హామీ ఇచ్చింది.

# ఆయుష్మాన్ కార్డును ఏడాదిలో ఎన్ని సార్లు ఉపయోగించుకోవచ్చు




ఆయుష్మాన్ భారత్ యోజన, గా పిలువబడే ఈ పథకం, సామాన్యులకు రూ.5 లక్షల వరకు ఉచిత ఆరోగ్య బీమాను అందిస్తుంది. కుటుంబానికి వర్తించే ఈ పరిమితితో, ఆసుపత్రిలో చేరాల్సిన తీవ్రమైన వ్యాధులకు ఎన్నిసార్లయినా చికిత్స పొందవచ్చు. అయితే %ప్రాణ%, చిన్న వ్యాధులకు ఇది వర్తించదు.ఆయుష్మాన్ కార్డును ఏడాదిలో ఎన్ని సార్లు ఉపయోగించుకోవచ్చు? పూర్తి వివరాలు ఇవే..భారత్‌లోని సామాన్యులకు ఆరోగ్య సంరక్షణ అందుబాటులోకి తీసుకురావడానికి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంది. ఆయుష్మాన్ భారత్ యోజన వీటిలో అత్యంత ముఖ్యమైనది. ఇది ప్రపంచంలోనే అతిపెద్ద ఆరోగ్య బీమా పథకాలలో ఒకటిగా ఉంది. ఆయుష్మాన్ కార్డ్ పొందడం వల్ల ఏడాది పొడవునా ఉచిత చికిత్స లభిస్తుంది. అయితే ఈ పథకంలో ఎన్ని సార్లు వైద్యం చేయించుకోవచ్చు? నియమాలు ఏం చెబుతున్నాయి? అనేది ఇప్పుడు తెలుసుకుందాం.ప్రభుత్వం ప్రారంభించిన ప్రధాన్ మంత్రి జన్ ఆరోగ్య యోజన ) ప్రాథమిక లక్ష్యం ఆర్థికంగా బలహీన వర్గాలకు భద్రతా వలయాన్ని అందించడం. చికిత్స ఫ్రీక్వెన్సీకి సంబంధించి, సమాధానం కొంచెం క్లిష్టంగా ఉంటుంది. అర్థం చేసుకోవడం ముఖ్యం. సాంకేతికంగా మీరు సంవత్సరానికి ఎన్నిసార్లు అయినా ఆసుపత్రిని సందర్శించవచ్చు. దీనికి ఎటువంటి నిర్ణీత పరిమితి లేదు. మీరు అపరిమిత సంఖ్యలో ఆసుపత్రిలో చేరవచ్చు, కానీ ఈ ప్రయోజనం వార్షిక పరిమితి రూ.5 లక్షల వరకు మాత్రమే వర్తిస్తుంది.ఈ పథకం 'ఫ్యామిలీ ఫ్లోటర్' ప్రాతిపదికన పనిచేస్తుంది. అంటే రూ.5 లక్షల కవర్ ఒక్కొక్కరికి కాదు, మొత్తం కుటుంబానికి ఉంటుంది. ఉదాహరణకు మీ కుటుంబంలో ఆరుగురు సభ్యులు ఉంటే ఈ రూ.5 లక్షల మొత్తాన్ని ఒక అనారోగ్య సభ్యుని చికిత్స కోసం ఖర్చు చేయవచ్చు లేదా అవసరమైతే సభ్యులందరికీ విభజించవచ్చు. తెలుసుకుందాం.ప్రభుత్వం ప్రారంభించిన ప్రధాన్ మంత్రి జన్ ఆరోగ్య మీ కార్డు వాలెట్ బ్యాలెన్స్ (రూ.5 లక్షల పరిమితి) అయిపోయిన తర్వాత, మిగిలిన ఖర్చులను మీరే భరించాలి. కాబట్టి చికిత్స పొందుతున్నప్పుడు బ్యాలెన్స్‌ను గుర్తుంచుకోవడం మంచిదిచిన్న చిన్న వ్యాధులకు కాకుండా ఆసుపత్రిలో చేరాల్సిన తీవ్రమైన పరిస్థితులకు ఈ కార్డు ఉపయోగిస్తే మంచిది. ఔట్ పేషెంట్ సంప్రదింపులు, ఎక్స్-రేలు, రక్త పరీక్షలు లేదా చిన్న మందులకు ఈ కార్డ్ ఉపయోగపడదు. గుండె కవాట మార్పిడి, ప్రోస్టేట్ క్యాన్సర్, మూత్రపిండ మార్పిడి, కరోనరీ యాంజియోప్లాస్టీ లేదా న్యూరో సర్జరీ వంటి తీవ్రమైన కేసు అయితే, ఈ కార్డు ఒక వరం లాంటిది. అటువంటి పరిస్థితులలో రోగి జేబులో నుండి భారీ ఆసుపత్రి బిల్లు చెల్లించాల్సిన అవసరం లేదు. మొత్తం ప్రక్రియ నగదు రహితంగా ఉంటుంది.

# 'ఆదర్శ కుటుంబం హౌస్ నెంబర్ 47'






విక్టరీ వెంకటేశ్, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్‌లో రాబోతున్న సినిమాపై నెలకొన్న ఉత్కంఠకు తెరపడింది. అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ ప్రతిష్ఠాత్మక చిత్రానికి సంబంధించిన టైటిల్, ఫస్ట్ లుక్‌ను చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. ఈ సినిమాకు 'ఆదర్శ కుటుంబం హౌస్ నెంబర్ 47' అనే క్లాస్ టైటిల్‌ను ఖరారు చేసింది. అంతేకాకుండా ఈరోజు నుంచే రెగ్యులర్ షూటింగ్ కూడా ప్రారంభమైనట్లు తెలిపింది.
ఈ సందర్భంగా విడుదల చేసిన ఫస్ట్ లుక్‌లో వెంకటేశ్ ఒక పర్ఫెక్ట్ ఫ్యామిలీ మ్యాన్‌గా ఆహ్లాదకరంగా కనిపిస్తున్నారు. ఈ లుక్ సినిమాపై అంచనాలను మరింత పెంచింది. ప్రముఖ నిర్మాణ సంస్థ హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై ఎస్. రాధాకృష్ణ (చినబాబు) ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.గతంలో వెంకటేశ్ హీరోగా నటించగా, త్రివిక్రమ్ కథ, మాటలు సమకూర్చిన 'నువ్వు నాకు నచ్చావ్', 'మల్లీశ్వరి' చిత్రాలు కుటుంబ ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుని, క్లాసిక్‌లుగా నిలిచాయి. చాలా సంవత్సరాల తర్వాత మళ్లీ ఈ కాంబో రిపీట్ అవుతుండటంతో సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రంలో వెంకటేశ్‌కు జోడీగా శ్రీనిధి శెట్టిని ఎంపిక చేసినట్లు సమాచారం. అన్ని కార్యక్రమాలను పూర్తి చేసి, వచ్చే ఏడాది వేసవి కానుకగా ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.




## రమ్యకృష్ణ, ఐశ్వర్య రాజేశ్ లీడ్ రోల్స్ లో

# 'పాకశాల పంతం'

ప్రముఖ నటీమణులు రమ్యకృష్ణ, ఐశ్వర్య రాజేశ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఒక ఆసక్తికరమైన చిత్రం ప్రారంభమైంది. వీరిద్దరి కలయికలో 'పాకశాల పంతం' అనే నూతన చిత్రం మంగళవారం లాంఛనంగా ప్రారంభోత్సవం జరుపుకుంది. ఈ చిత్రాన్ని ప్రముఖ ఓటీటీ వేదిక ఈటీవీ విన్ కోసం ప్రత్యేకంగా రూపొందిస్తున్నారు. కరణ్ తుమ్మకొమ్మ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తుండగా, ప్రవీణ్ కొల్లా నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.
ఈ సినిమాలో రమ్యకృష్ణ, ఐశ్వర్య రాజేశ్ తో పాటు సంజయ్ స్వరూప్, మహత్ రాఘవేంద్ర, ఎస్.ఎస్. కాంచి, సమీరా భరద్వాజ్, రాజేశ్ రాచకొండ, మాయ నెల్లూరి వంటి నటులు ఇతర ముఖ్య పాత్రలలో కనిపించనున్నారు. చిత్ర యూనిట్ విడుదల చేసిన టైటిల్ పోస్టర్ ద్వారా ఇది వంటల పోటీ నేపథ్యంలో సాగే కథ అని తెలుస్తోంది.
'పాకశాల పంతం' అనే టైటిల్‌తో పాటు పోస్టర్‌లో వంటగది నేపథ్యం ఉండటంతో, రెండు ప్రధాన పాత్రల మధ్య జరిగే భావోద్వేగపూరితమైన లేదా హాస్యభరితమైన పోటీ చుట్టూ కథ తిరుగుతుందని అంచనా వేస్తున్నారు. మంగళవారం పూజా కార్యక్రమాలతో ప్రారంభమైన ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ త్వరలోనే ప్రారంభం కానుంది.

# ఓటీటీలో 'ఘటన' ..

## అవసరాలు మార్చే అవతారాలు!




'ఈటీవీ విన్'లో ప్రతివారం 'కథాసుధ' శీర్షిక క్రింద లఘుచిత్రాలను అందిస్తూ వస్తున్నారు. అరగంటలోపు నిడివి కలిగిన ఈ లఘుచిత్రాలు (మైక్రో డ్రామా) ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. సింపుల్ గా అనిపించే కథాకథనాలతో రూపొందుతున్న ఈ లఘు చిత్రాలు, ఎమోషనల్ గా కనెక్ట్ అవుతున్నాయి. అలా ఈ నెల 7వ తేదీన అందుబాటులోకి వచ్చిన కంటెంట్ గా 'ఘటన' కనిపిస్తుంది. రావణ్ రెడ్డి .. గడ్డం శ్రీనివాస్ .. చాందినీరావు నటించగా, కొత్తపల్లి సురేశ్ దర్శక నిర్మాతగా వ్యవహరించాడు. నాణానికి బొమ్మ – బొరుసు మాదిరిగా, మంచి – చెడు ప్రతి మానిషిలోనూ ఉంటాయి. మనం ఎదుటి వ్యక్తులతో ప్రవర్తించే తీరును బట్టి, ఎదుటివారు మనతో మసలుకునే విధానం ఉంటుంది. ఎవరినీ కూడా పూర్తి మంచివాడు .. పూర్తిగా చెడ్డవాడు అని చెప్పలేము. పరిస్థితులు .. సందరాలు వ్యక్తులను .. వారి స్వభావాలను ప్రభావితం చేస్తూ ఉంటాయనే అంశాన్ని ఆధారంగా చేసుకుని రూపొందించిన లఘుచిత్రం ఇది. మనకి ఏం తెలుసు? ఎంత తెలుసు? అనే దానికంటే కూడా, మనకి తెలిసిన విషయాన్ని అవతలివారికి అర్థమయ్యేలా చెప్పగలిగినప్పుడే దాని అసలైన ప్రయోజనం నెరవేరుతుంది. అలా చాలా సింపుల్ కంటెంట్ తీసుకుని అంతే సింపుల్ గా అర్థమయ్యేలా దర్శకుడు ఈ కథను ఆవిష్కరించాడు. మూడే మూడు పాత్రలతో చేసిన ఈ ప్రయత్నం ఆలోచింపజేసేలా ఉంటుంది.

# నాగార్జునపై యాంటీ ఏజింగ్ పరిశోధనలు చేయాలి: విజయ్ సేతుపతి



తమిళ నటుడు విజయ్ సేతుపతి, టాలీవుడ్ కింగ్ నాగార్జునపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. చిన్నప్పటి నుంచి చూస్తున్నా నాగార్జున వయసులో ఏమాత్రం మార్పు రాలేదని, ఆయనకు అసలు వయసు ఎందుకు పెరగడం లేదో తనకు అర్థం కావట్లేదని చమత్కరించారు. జియో హాట్‌స్టార్ నిర్వహించిన 'సౌత్ అన్‌బాండ్' కార్యక్రమంలో ఈ సరదా సంభాషణ చోటుచేసుకుంది.ఈ కార్యక్రమంలో నాగార్జున, మోహన్‌లాల్‌తో కలిసి విజయ్ సేతుపతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగార్జునను ఉద్దేశించి మాట్లాడుతూ, "నా చిన్నప్పుడు ఆయన ఎలా ఉన్నారో, ఇప్పటికీ అలానే ఉన్నారు. యాంటీ ఏజింగ్‌పై పరిశోధనలు చేసేవాళ్లు ఆయన్ని కొన్ని రోజులు తీసుకెళ్లి పరీక్షలు చేయాలి. ఆయన జుట్టు, ఎనర్జీ ఏమాత్రం తగ్గలేదు. నాకు మనవళ్లు పుట్టి, వాళ్లు పెద్దవాళ్లయినా సరే నాగార్జున ఇలానే యంగ్‌గా ఉంటారు" అని సరదాగా వ్యాఖ్యానించారు.ఇదే వేదికపై తాను వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్న బిగ్‌బాస్ కార్యక్రమం గురించి కూడా విజయ్ సేతుపతి మాట్లాడారు. ఇలాంటి షోలకు యాంకర్‌గా ఉండటం చాలా తేలికని అభిప్రాయపడ్డారు. దీనివల్ల ప్రజల ప్రవర్తనను దగ్గర నుంచి గమనించే అవకాశం దొరికిందని తెలిపారు. ప్రస్తుతం విజయ్ సేతుపతి తమిళ బిగ్‌బాస్ సీజన్ 8కి వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్న సంగతి తెలిసిందే.

# ఫంకీ పాప..

## నెక్స్ట్ ఏం చేస్తుందో..?



డ్రాగన్ సినిమాతో యూత్ ఆడియన్స్ లో సూపర్ క్రేజ్ తెచ్చుకుంది కయదు లోహర్. అమ్మడు తెలుగులో శ్రీ విష్ణుతో అల్లూరి సినిమా చేసింది. ఆ టైంలో అసలు మన ఆడియన్స్ ఆమెను గుర్తించలేదు కానీ ప్రదీప్ రంగనాథన్ డ్రాగన్ హిట్ అవ్వడంతో కయదుకి తెలుగులో సూపర్ పాపులారిటీ వచ్చింది. వెంటనే అమ్మడికి విశ్వక్ సేన్ ఫంకీ సినిమాలో ఛాన్స్ ఇచ్చారు. అనుదీప్ కెవి డైరెక్షన్ లో తెరకెక్కుతున్న ఫంకీ సినిమాలో కయదు లోహర్ గ్లామర్ తో పాటు యాక్టింగ్ లో కూడా ఇంప్రెస్ చేస్తుందని అంటున్నారు. కయదు లోహర్ ఆడియన్స్ ని ఇంప్రెస్.. ఫంకీ టీజర్ తోనే ఆడియన్స్ ని ఇంప్రెస్ చేయగా సినిమా తప్పకుండా అంచనాలను అందుకునేలా ఉంటుందని చెబుతున్నారు. ఐతే కయదు లోహర్ ఫంకీ తర్వాత నెక్స్ట్ టాలీవుడ్ మూవీ ఏదన్నది ఇంకా క్లారిటీ రాలేదు. అసలైతే రవితేజతో ఒక సినిమా చేస్తుందన్న టాక్ వచ్చింది. కానీ అందులో నిజం లేదని తేలింది. రవితేజ భర్త మహాశయులకు విజ్ఞప్తిలో కయదు నటిస్తుందని అన్నారు కానీ ఆ మూవీలో కయదు లోహర్ ప్లేస్ కాలేదు. ఫంకీ పాప ఆ సినిమా రిలీజ్ తర్వాత నెక్స్ట్ ఆఫర్ ఎంచుకోవాలని చూస్తుందో ఏమో కానీ విశ్వక్ సినిమా ఒక్కటి మాత్రమే తెలుగులో చేస్తుంది కయదు లోహర్. ఐతే ఆడియన్స్ లో ఆమెకున్న హాట్ ఇమేజ్ కి తెలుగులో ఎలా లేదన్నా ఒక ఐదారు సినిమాలు వెంట వెంటనే పడేలా ఉన్నాయి.

# ఆత్మహత్యకు సిద్ధపడిన సినీ నటి

## పావలా శ్యామల.. కాపాడిన పోలీసులు



తెలుగు చిత్ర పరిశ్రమలో సుమారు 300 సినిమాల్లో సహాయ నటిగా గుర్తింపు పొందిన పావలా శ్యామల దయనీయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. తీవ్ర అనారోగ్యం, ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యకు సిద్ధపడిన ఆమెను, ఆమె కుమార్తెను పోలీసులు కాపాడి ఓ స్వచ్ఛంద సంస్థలో చేర్పించారు. కొంతకాలంగా పావలా శ్యామల, ఆమె కుమార్తె తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు. దీనికితోడు సినిమా అవకాశాలు లేకపోవడంతో వారి పరిస్థితి దుర్భరంగా మారింది. ఈ క్రమంలో కొందరు వారిని ఓ హోమ్‌లో చేర్పించగా, అక్కడ వారి ఆరోగ్యం మరింత క్షీణించి మంచానికే పరిమితమయ్యారు. సరైన సేవలు అందించలేమంటూ ఆ హోమ్ నిర్వాహకులు వారిని బయటకు పంపించేశారు.దీంతో దిక్కుతో చని స్థితిలో రోడ్డుపైకి చేరిన శ్యామల ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలో వారిని కార్ఖానా పోలీస్ స్టేషన్ సిబ్బంది గుర్తించారు. వెంటనే ఈ విషయాన్ని తిరుమలగిరి ఏసీపీ రమేశ్ దృష్టికి తీసుకెళ్లారు.

Published by Goli Sammi reddy , Owned by VIJETHA PUBLICATIONS, H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209, Printed at VIJETHA GRAPHICS & OFFSET PRINTERS, H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209 and Published at H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209 Editor: Pittala Ravinder, Associate Editor NAYANI RAJESH, RNI.No.APTEL/1998/02685, email: charcha123@gmail.com